Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 08 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, గురువారం 02-01-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

# రైతన్నలకు కేంద్రం వరాలు.. ఎరువుల ధరలు భారీగా తగ్గింపు

- డీఏపీ బస్తా రూ.1350 కే
- నాలుగు కోట్ల మంది అన్నదాతలకు లబ్ది
- రైతు సాయాన్ని రూ.6 వేల నుంచి పదివేలకు పెంపు
- పంటల బీమాకు కేంద్రం ప్రీమియం





**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ 2025 సంవత్సరంలో తొలిసారి సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. డీఏపీ ఎరువుపై రైతులకు ఇచ్చే సబ్సిడీని మరింత పెంచాలని నిర్ణయించింది. డీఏపీపై అదనపు భారాన్ని కేంద్రమే భరించనుంది. ఇకపై ఒక 50కిలోల డీఏపీ బస్తా రూ.1350కే లభ్యం కానుంది. కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

దేశవ్యాప్తంగా రైతుల కోసం చేపట్టిన.. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేబినెట్ తీర్మానం చేసిందని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రూ. 69,515 కోట్లకు పెంచినట్లు వివరించారు. కేంద్రం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 4కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. అంతేగాక పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6వేల నుంచి రూ.10వేలకు పెంచాలని నిర్ణయించింది. ఇక పంటల బీమా కోసం 50శాతం ప్రీమియంను కేంద్రం చెల్లించేందుకు కేబినేట్ అంగీకరించింది.. ఈశాన్య రాష్ట్రాలకు ఈ ప్రీమియం 90శాతంగా నిర్ణయించారు. అలాగే ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీకి రూ. 800 కోట్ల కేటాయించినట్లు పేర్కొన్నారు. సాంకేతికతను ఉపయోగించి త్వరితగతిన రైతుల పంటలకు పంట బీమా చెల్లింపు విధానానికి ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ తోడ్పడనుందని కేంద్ర మంత్రి అశ్వినీ సోదాహరణగా వివరించారు.

డీఏపీ ఎరువుల సబ్సీడీకి అదనంగా రూ.3,850 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 2014లో ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి గతేడాది వరకు.. అంటే 2024 చివరి వరకు.. ఎరువుల సబ్సీడీ కింద రూ. 11.9 లక్షల కోట్లను కేంద్రం ఖర్చు చేసింది. అదే విధంగా 2024లో ముచ్చటగా మూడోసారి కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రైతుల కోసం రూ. 6 లక్షల కోట్ల విలువైన 23 కీలక నిర్ణయాలను కేంద్రం తీసుకుంది.

అదేవిధంగా 'ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ'కి కేంద్రం రూ.800 కోట్ల నిధిని ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న పలు ముఖ్యమైన ప్రాజెక్టులపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు ఓ ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలని కూడా సమావేశంలో నిర్ణయించిందిని రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు.



## 1995 నాటి ముఖ్యమంత్రిని మీరు మళ్లీ చూస్తారు

**సీఎం చంద్రబాబు**

- మంగళగిరిలో టీడీపీ కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్
- తన మనోభావాలను పంచుకున్న సీఎం చంద్రబాబు
- ఇక ముందు పాత చంద్రబాబును చూస్తారని స్పష్టీకరణ
- 2004లో తనను ఎవరూ ఓడించలేదని వెల్లడి
- చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమైనట్లు వివరణ

**అమరావతి:** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ చిట్‌చాట్‌లో సీఎం చంద్రబాబు కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను గతంలో సీఎంగా ఎలా పరిపాలించానో అందరికీ తెలుసని, మరోసారి 1995 నాటి సీఎంను చూస్తారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. "1995లో సీఎంగా నా పనితీరు చూశారు. ఇక ముందుకు కూడా ఆనాటి సీఎంను చూస్తారు. సోషల్ మీడియాలో ఇదివరకు

మిగతా 2లో



## ప్రజల్లో ఉండండి సంక్షేమ పథకాలపై ప్రచారం చేయండి

- ఎమ్మెల్యేలకు రేవంత్ దిశానిర్దేశం
- మేడ్చల్ ,శామీర్ పేటలకు మెట్రో పొడిగింపు - రేవంత్ నిర్ణయం

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికలు చాలా కీలకమని.. వర్గాలను దూరం పెట్టి కార్యకర్తలకు సమయం ఇవ్వండంటూ మంత్రులు, ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సమన్వయంతో పనిచేసి ఎన్నికల్లో గెలవాలని పిలుపునిచ్చారు. "మీ ప్రోగ్రెస్ రిపోర్టులు నా దగ్గర ఉన్నాయి. నేను మారాను.. మీరూ మారండి" అంటూ సీఎం సూచించారు.కొందరు ఎమ్మెల్యేలు అతి ఉత్సాహం చూపిస్తున్నారు. అతి చేస్తే సహించేది లేదని రేవంత్ స్పష్టం చేశారు. ప్రతి పక్షాలకు ధీటుగా కౌంటర్ ఇవ్వండి. కాంగ్రెస్ సంక్షేమంపై విస్తృత ప్రచారం జరగాలి" అని రేవంత్ చెప్పారు.

**13న ఆస్ట్రేలియా పర్యటనకు సిఎం రేవంత్..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 13వ తేదీన ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రంలో క్రీడావిశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఆస్ట్రేలియా లోని క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఆయన పరిశీలించనున్నారు. సిఎంతో పాటు ప్రభుత్వ సలహాదారుడు జితేందర్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేశ్ రంజన్, స్పోర్ట్ ఎండి సోనీ బాల, స్పోర్ట్ చైర్మన్ శివసేనా

మిగతా 2లో

## ఈ ఏడాది ఉప ఎన్నికలు ఖాయం.. కేటీఆర్



- ఈ కారు రేస్ కేసులో పసలేదు
- తనను అరెస్ట్ చేయాలని రేవంత్ తపన
- ఇప్పటికే అయిదుసార్లు ప్రయత్నించారు
- ఈ కారు కేసు ఆరో ప్రయత్నం
- తెలంగాణ భవన్ లో మీడియాతో కేటీఆర్

2

## తప్పుడు సమాచారం ఇస్తే శిక్షార్హుడినంటూ రైతు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలంట! : రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఆగ్రహం



2

- రైతుబంధు కోసం సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలనడం దారుణమని ఆగ్రహం
- రేవంత్ రెడ్డి రైతుబంధును విజయవంతంగా ఎగ్గొట్టారని విమర్శ
- కేసీఆర్ 11సార్లు రైతుబంధు ఇచ్చారన్న హరీశ్ రావు

### మహారాష్ట్ర సిఎం ఎదుట లొంగిపోయిన

## మావోయిస్టు అగ్రనేత భార్య



మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ సతీమణి తారక్క మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. ప్రస్తుతం మావోయిస్టు జోనల్ కమిటీ సభ్యురాలిగా ఉన్న తారక్క అలియాస్ విమల సీదం సిఎం ఎదుట లొంగిపోయారు. తారక్క భర్త మల్లోజుల వేణుగోపాల్ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారు. మావోయిస్టు అగ్రనేత కిషన్‌జీకి ఆమె సమీప బంధువు. 1983లో మావోయిస్టు దళంలో చేరిన తారక్కపై నాలుగు రాష్ట్రాల్లో 170కి పైగా కేసులున్నాయి. ఆమపై కోటికి పైగా రివార్డు ఉంది. బుధవారం గడ్చిరోలి జిల్లాలో సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమీక్షంలో తారక్క సహా మొత్తం 11 మంది మావోయిస్టులు లొంగిపోయారు.

గడ్చిరోలిలో గతంలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండేదని, అలాంటి ప్రాంతంలో పోలీసులు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశారన్నారు. అలాగే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గడ్చిరోలి ప్రాంతాన్ని చత్తీస్‌గడ్‌కు అనుసంధానం చేస్తూ రహదారిని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే మొబైల్ టవర్లు సైతం నిర్మిస్తున్నారని గుర్తు చేశారు.

ఇక మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఇటీవల నాగపూర్‌లో ముగిశాయి. ఈ సమావేశాల్లో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ గత ఏడాది 33 మంది మావోయిస్టులు

మిగతా 2లో

## అక్కడ బిజెపి డబ్బులు పంచుతోంది.. సపోర్ట్ చేస్తారా?: ఆర్ఎస్ఎస్‌కు కేజ్రీవాల్ లేఖ



ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మారోసారి బీజేపీపై ఫైరయ్యారు. త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓట్లను కొనుగోలు చేసేందుకు బీజేపీ నగదు పంపిణీ చేస్తోందని ఆరోపిస్తూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్‌కు కేజ్రీవాల్ లేఖ రాశారు. ఈ సందర్భంగా బిజెపిపై పలు ప్రశ్నలు సంధించారు."గతంలో బీజేపీ ఏ తప్పు చేసినా ఆర్ఎస్ఎస్ మద్దతిస్తుందా?. బీజేపీ నేతలు బాహాటంగానే డబ్బులు పంచుతున్నారు.. ఓట్లను కొనుగోలు చేసేందుకు ఆర్ఎస్ఎస్ మద్దతు ఇస్తుందా?. దళితులు, పూర్వాంచలీల ఓట్లను పెద్ద ఎత్తున కోత పెడుతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి సరైనదని ఆర్ఎస్ఎస్ భావిస్తుందా?. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆర్ఎస్ఎస్ భావించడం లేదా?" అని కేజ్రీవాల్ ప్రశ్నించారు.

2లో

## జనంపైకి దూసుకెళ్లిన ట్రక్కు.. 10 మంది మృతి

**సత్యమేవ జయతే బార్‌కోడ్**

# ప్రజల్లో ఉండండి సంక్షేమ పథకాలపై ప్రచారం చేయండి

రెడ్డి వెళ్లనున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈనెల 13వ తేదీ రాత్రి ఆస్ట్రేలియా బయలుదేరి వెళతారు. 14, 15, 16, 17 నాలుగు రోజుల పాటు ఆస్ట్రేలియాలో సిఎం బృందం పర్యటించనుంది. అక్కడ క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఈ బృందం పరిశీలించనుంది. తిరిగి ఈనెల 18వ తేదీన సింగపూర్‌కు ముఖ్యమంత్రి బృందం అక్కడ షాపింగ్ మాల్‌ను, క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలించనుంది. అదే విధంగా సింగపూర్‌లో జరుగనున్న పారిశ్రామికవేత్తల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం 19వ తేదీన సింగపూర్ నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్లి అక్కడ 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పర్యటించనుంది. దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకు 5 రోజుల పాటు 'ప్రపంచ ఆర్థిక వేదిక' 55వ వార్షిక సదస్సు జరగుతుంది. సిఎంతో పాటు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఇతర ఉన్నతాధికారులు మూడు రోజులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో ఒప్పందం చేసుకుంది.ప్రస్తుత పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ సదస్సులో 50కి పైగా దేశాల నుంచి ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొంటారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలున్న రంగాలను చాటిచెప్పడం ద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు దావోస్ సమావేశాల్లో 'తెలంగాణ పెవిలియన్' పేరుతో ప్రత్యేక పెట్టుబడుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

నూతన సంవత్సర కానుకగా మేడ్చల్, శామీర్ పేట్‌లకు మెట్రో పొడగించాలని నిర్ణయించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇందుకు సంబంధించి డీపీఆర్‌ను సిద్ధం చేయవలసిందిగా సీఎం ఆదేశించినట్లు హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. కాగా, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్లకు డీపీఆర్ తయారీ విషయంలో చర్చించి ముఖ్యమంత్రి ఈ కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. ఆ వివరాలను మీడియాకు వెల్లడించారు ఎన్వీఎస్ రెడ్డి .

ప్యారడైజ్- మేడ్చల్(23 కిలోమీటర్లు), జేబీఎస్- శామీర్ పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్లకు డీపీఆర్‌ల తయారీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. మెట్రో రైల్ ఫేజ్-2 'బి'లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించవలసిందిగా హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని సీఎం ఆదేశించారని తెలిపారు.

కొత్త కారిడార్ లో ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుండి తాడ్‌బన్డ్, బోయినపల్లి, సుచిత్ర సర్కిల్, కోంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్‌కు దాదాపు 23 కిలోమీటర్ల ఉంటుంది. అదే విధంగా జేబీఎస్ మెట్రో స్టేషన్ నుండి విక్రంపురి, కారానా, తిరుమలగిరి, లోతుకుంట, ఆల్వాల్, బొల్లారం, హకింపేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్ పేట్ కు 22 కిలోమీటర్ల పొడవునా ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని మెట్రో ఎండీ ముఖ్యమంత్రికి వివరించారు. గత మల్కాజ్ గిరి ఎంపీగా ఈ ప్రాంతం ట్రాఫిక్ సమస్యలపై, ఈ కారిడార్‌ల రూట్ మ్యాప్‌లపై తనకు మంచి అవగాహన ఉందని, అయినా రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు కూడా వివరించి ఆయన సూచనలు, సలహాలను కూడా తీసుకోవలసిందిగా మెట్రో ఎండీని ముఖ్యమంత్రి ఆదేశించారు.

డీపీఆర్ తయారీని 3 నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని సీఎం సూచించినట్టు ఎండీ చెప్పారు. మెట్రో ఫేజ్-2 'ఏ' భాగం లాగే 'బి' భాగాన్ని కూడా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్టు మెట్రో ఎండీ తెలిపారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఈ మేరకు వెంటనే డీపీఆర్ , ఇతర అనుబంధ డాక్యుమెంట్ ల తయారీ చేపడుతున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.

# 1995 నాటి ముఖ్యమంత్రిని మీరు మళ్లీ చూస్తారు: సీఎం చంద్రబాబు

లాగా ఇష్టమొచ్చినట్టు అసభ్యకరమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయి. సెకీ ఒప్పందం మాకు లడ్డూలా దొరికిన విషయం వాస్తవమే. అయినప్పటికీ చట్టం ప్రకారమే ముందుకు వెళతాం. రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

2004లో నన్ను ఎవరూ ఓడించలేదు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా. నేను చేసిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోయాం. ఈసారి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ... ప్రజలను నాతోపాటే తీసుకెళతాను. ఆరు నెలలల్లో వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో ఇన్ని వేల కోట్లు పెట్టుబడులు రాలేదు. ఇచ్చిన హామీలైన సీపీఎస్ రద్దు, మద్య నిషేధం అమలు చేస్తామని అబద్ధాలు చెప్పాడు. అధికారంలోకి వచ్చాక... 'నాకు తెలియదు, ఇంత ఖర్చు అవుతుందని అనుకోలేదు' అంటూ మాట మార్చారు. ఎంతమంది ఉన్నా అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదు. మేము మాత్రం ఇచ్చిన సూపర్ 6 హామీలను కచ్చితంగా అమలు చేస్తాం.

**మేం వచ్చాక ప్రజల్లో భరోసా కలిగింది**

జగన్ రెడ్డి ఐదేళ్ల ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ఎంతో భరోసా కలిగింది. జగన్ అరాచక విధానాలతో అన్ని వ్యవస్థలను విధ్వంసం చేశారు. అమరావతి, పోలవరం, ఇతర సాగునీటి ప్రాజెక్టులను సమస్యల వలయంలో నెట్టివెళ్లాడు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు సార్లకుపైగా ఢిల్లీ వెళ్లి కేంద్రం నుంచి నిధులు తేవడంతో పాటు సాంకేతిక పరమైన సమస్యలను పరిష్కరించుకున్నాం. ఉన్మాదంతో సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిని కట్టడి చేస్తున్నాం. సమస్యల సుడిగుండంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించేందుకు ఒక్కో చిక్కుముడిని విప్పుకుంటూ ముందుకు వెళుతున్నాం.

జగన్ రెడ్డి ప్రభుత్వ తప్పిదాలు రాష్ట్ర ప్రజలకు శాపాలుగా మారాయి. వాటిని సరిచేసేందుకు ఈ ఆరు నెలల పాటు కసరత్తు చేశాం. గత ఐదేళ్ల పాలన నేరాలు ఘోరాలకు అడ్రస్‌గా మారింది. కూటమి ప్రభుత్వం రాగానే శాంతి భద్రతలను సక్రమంగా అమలు చేస్తూ నేరాలను తగ్గించేందుకు కృషి చేస్తున్నాం,

**గత పాలనంతా విధ్వంసం...మేము రిపేర్లు చేస్తూ వెళుతున్నాం**

మా ప్రభుత్వానికి కొన్ని ప్రాధాన్యతలు ఉన్నాయి. అందుకు అనుగుణంగానే మేం పాలన సాగిస్తున్నాం. ధ్వంసమైన వ్యవస్థలను రిపేర్ చేసుకుంటూ వేళ్తూ ప్రజల ఆశలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నాం. పోలవరం ప్రాజెక్ట్, అమరావతి నిర్మాణానికి జగన్ అనేక చిక్కుముడులు వేశాడు. వాటిని విడదీస్తూ అభివృద్ధి చేసుకుంటూ వెళ్తున్నాం.

పోలవరం ప్రాజెక్టుకు టెక్నికల్ కమిటీ ఫిజిబిలిటీ రిపోర్ట్ ఇచ్చింది. కేంద్రం నుంచి నిధులు రాబట్టి త్వరలో పోలవరం ప్రాజెక్ట్ పనులు ప్రాంభించి అనుకున్న సమయానికే పూర్తి చేస్తాం. నేను ఎప్పుడూ రాజకీయ కక్షలు తీర్చుకోను... తప్పు చేసిన వారిని మాత్రం వదిలేది ప్రసక్తి లేదు. ఎంతటి వారైనా చట్టం ముందు నిలబడాల్సిందే...”' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు

# మహారాష్ట్ర సిఎం ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత భార్య

ఎన్‌కౌంటర్‌లో మరణించారని చెప్పారు.

ఇక గడ్చిరోలి జిల్లా ఉత్తర భాగం పూర్తిగా మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వివరించారు. అలాగే 55 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయగా 33 మంది లొంగిపోయారని తెలిపారు. మావోయిస్టులపై తమ ప్రభుత్వం పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇక వామపక్ష తీవ్రవాదాన్ని అణిచివేసేందుకు మూడేళ్ల కాలపరిమి విధించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరోవైపు గడ్చిరోలి ప్రాంతానికి చెందిన వందలాది యువత పోలీస్ శాఖలో చేరారన్నారు. వారిలో 33 మంది యువకులు మావోయిస్టులు బాధితులు ఉన్నారని వివరించారు. ఇక మావోయిస్టుల అగ్రనేతలు సైతం లొంగి పోయి జనజీవన స్రవంతిలో కలిశారన్నారు. 2026, మార్చి మాసాంతం నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకొంది. అందుకోసం తనదైన శైలిలో ముందుకు వెళ్తుంది. ఇప్పటికే దేశంలోని చాలా రాష్ట్రాల్లో మావోయిస్టుల ప్రభావం భాగా తగ్గిపోయింది. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే తెలుగు రాష్ట్రాలు, జారండ్, బిహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో వారి ప్రాబల్యం దాదాపుగా తుడిచి పెట్టుకుపోయింది. ఇక ఛత్తీస్‌గఢ్‌లో మాత్రం వారి ప్రాబల్యం కొంత స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో ఆ రాష్ట్రంలో సైతం భద్రత దళాలు, స్థానిక పోలీసుల సహాయంలో కూబింగ్ తీవ్రతరం చేసింది.అందులోభాగంగా పలు ఎన్‌కౌంటర్లు సైతం చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్లలో దాదాపు 27 మంది అగ్రనేతలు మరణించిన విషయం విధితమే. ఇక దేశంలో మావోయిస్టుల నిర్మూలన కోసం కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ కీలక సూచనలు చేస్తున్నారు.

# కుంభ మేళా ఏర్పాట్లు పరిశీలించిన సీఎం..





ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు కౌంట్‌డౌన్ ప్రారంభమయ్యింది. మరో 12 రోజుల్లో కుంభమేళా మొదలవుతుంది. ఈ సారి కుంభ మేళా ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేస్తోంది. భక్తుల సౌకర్యార్థం చేస్తోన్న ఏర్పాట్లను సీఎం యోగి పరిశీలించారు. ప్రయాగ్‌రాజ్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.. త్రివేణి సంగమం దగ్గర ప్రత్యేక పూజలను నిర్వహించారు.%పవిత్ర త్రివేణీ సంగమ క్షేత్రం ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కుంభమేళా ఏర్పాట్లను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ పరిశీలించారు. కుంభమేళా ఘాట్లను యోగి పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రయాగ్‌రాజ్ హనుమాన్ మందిర్‌లో ప్రత్యేక పూజలు చేశారు యోగి.. సంగం నోజ్ ఘాట్ దగ్గర త్రివేణి సంగమం దగ్గర హారతి ఇచ్చారు.ప్రయాగ్‌రాజ్‌లో బయో సీఎన్‌జీ ప్లాంట్‌ను యోగి ప్రారంభించారు. ఏర్పాట్లపై అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గత 25 రోజుల్లో యోగి ప్రయాగ్‌రాజ్‌కు రావడం ఇది ఐదోసారి.. 6 లేన్ల బ్రిడ్జ్‌ను ప్రారంభించారు. కుంభమేళా వేదిక డ్రోన్ దృశ్యాలు అందరిని ఆకట్టుకుంటున్నాయి. . జనవరి 13వ తేదీ నుంచి ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా ప్రారంభమవుతోంది. దేశ విదేశాల నుంచి 40 కోట్ల మంది భక్తులు ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించే అవకాశం ఉంది. ఫిబ్రవరి 26వ తేదీ వరకూ ప్రయాగర్‌రాజ్ కుంభమేళా కొనసాగుతుంది. ఇప్పటికే పలువురు నాగసాధువులు ప్రయాగ్‌రాజ్ చేరుకున్నారుప్రయాగ్‌రాజ్ కుంభమేళాను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కుంభమేళా నిర్వహణ కోసం రూ.7500 కోట్లు కేటాయించింది యూపీ సర్కార్. రైల్వే శాఖ 13 వేల రైళ్లను భక్తుల కోసం నడుపుతోంది. 50 వేల మంది పోలీసులతో భద్రతను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఏఐ టెక్నాలజీతో వార్‌రూమ్ ఏర్పాటు చేసి కుంభమేళా జరుగుతున్న ప్రాంతంపై డేగకన్నుపెట్టారు.సాధువుల కోసం అధికారులు ఇప్పటికే ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. టెంట్‌సిటీని నిర్మించారు. దాదాపు 15 లక్షల మంది సాధువులు కుంభమేళాకు హాజరు కానున్నారని అంచనా. 13 అఖారాలకు చెందిన సాధువులు కుంభమేళాలో పాల్గొంటున్నారు. భక్తులు కుంభ మేళాలో ఆయా ప్రదేశాలకు వెళ్లేందుకు ఆంగ్లం, హిందీ, ప్రాంతీయ భాషల్లో 800 బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. 92 రోడ్లు పునర్నిర్మిస్తున్నారు. 17 ప్రధాన రహదారులను సుందరీకరించారు. అవాంఛనీయ ఘటనలు జరక్కుండా అత్యాధునిక బహుళ విపత్తు నివారణ వాహనాలను మోహరిస్తున్నారు. సౌర విద్యుత్ తో లైటింగ్ వసతులు కల్పిస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించారు. మొత్తంగా ఈ మహా కుంభమేళాను ప్రపంచం దృష్టి ఆకర్షించేలా నిర్వహించేందుకు యోగి సర్కార్ అన్ని ఏర్పాట్లు ఎయిర్‌పోర్ట్ నుంచి నగరం లోని ఇతర ప్రాంతాల్లో 23 చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. దేశవిదేశాల నుంచి వచ్చే భక్తుల కోసం లక్షా 60 వేల టెంట్లను ఏర్పాటు చేశారు. లక్షన్నర తాత్కాలిక టాయ్‌లెట్లను నిర్మించారు. 4 వేల హెక్టార్లలో కుంభమేళాను నిర్వహిస్తున్నారు.మహాకుంభమేళను స్వచ్ఛంగా, ఆరోగ్యంగా, సురక్షిత, డిజిటల్ కార్యక్రమంగా మార్చేందుకు యూపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈసారి మహాకుంభమేళాను గతంలో కంటే అద్భుతంగా నిర్వహిస్తామంటున్నారు అధికారులు. హరిద్వార్, నాసిక్, ఉజ్జయిని తీరాలల్లో కుంభమేళ ఏర్పాట్ల సందడి మొదలైంది. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించినప్పుడు మహా కుంభం ప్రారంభమవుతుంది. మకర సంక్రాంతి పండుగ నుంచే కుంభ స్నానం ప్రారంభమవుతుంది. కుంభమేళ సమయంలో నదీ స్నానం చేస్తే మోక్షం కలుగుగుతుందనేది భక్తులు విశ్వాసం.

# రాష్ట్రం లో డ్రగ్స్ రాకెట్ నిర్వహించే వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన కేసులను నమోదు చేయాలి

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాద్ లోని తన నివాసంలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన అన్యువల్ రిపోర్టును ను శాఖ డైరక్టర్ జనరల్ కమల్ హాసన్ రెడ్డి గారితో కలిసి ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ లో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... రాష్ట్రంలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ను బలోపేతం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిషేధిత, నకిలీ మందుల, ఎమ్మార్పీ వైలెన్స్ పై పాల్పడుతున్న వారిపై, ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా రాష్ట్రానికి సరఫరా చేస్తున్న డ్రగ్స్ రాకెట్ కు పాల్పడుతున్న అక్రమార్కులపై ఎంతో సమర్థవంతంగా, కఠినంగా వ్యవహరించి 2024 వ సంవత్సరంలో 573 కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు.


**(2023 లో కేవలం 56 కేసులు నమోదు అయ్యాయి)**



నకిలీ మందుల తయారీ చేసే, సరఫరా చేసే వారిపై కఠినంగా వ్యవహరించి అక్రమార్కులపై కేసులు నమోదు చేసిన డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు. రాష్ట్రం లో డ్రగ్స్ రాకెట్ నిర్వహించే వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. అనుమతులు లేని మెడికల్ , ఫార్మా కంపెనీల పై చర్యలు చేపట్టాలన్నారు. మందుల కొనుగోలులో ప్రజలు అవగాహన ను పెంచుకోవాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ %గాఅఅఖ్బుశ్రీ =వజూశీ్‌% విడుదల కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ రాందాన్, డిప్యూటీ డైరెక్టర్ లు రాజవర్ధన చారి, పి. సరళ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు గోవింద సింగ్ నాయక్, అనిల్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఒక్కరాత్రిలో 16 సార్లు న్యూ ఇయర్ సెలబ్రేట్ చేసుకున్న సునీత విలియమ్స్.. ఎలాగో తెలుసా?





అంతరిక్షంలో కొత్త ఏడాదిలోకి ఎంట్రీ ఇవ్వాలంటే ఒక్క రాత్రిలో 16 సూర్యోదయాలు, 16 సూర్యాస్తమయాలు వస్తాయట. ఈ విషయం ప్రస్తుతం అంతరిక్షంలో చిక్కుకున్న వ్యోమగామి సునీత విలియమ్స్ స్వయంగా వెల్లడించారు. తాము 16 సార్లు పగలురాత్రి చూసినట్లు తెలిపారు. అంతేకాదు.. ఇందుకు సంబంధించిన ఫొటోలను కూడా షేర్ చేశారు. మీరూ చూసేయండి..

%న్యూఢిల్లీ, జనవరి 1: ప్రపంచ వ్యాప్తంగా కొత్త ఏడాది సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. వివిధ దేశాల్లో పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త ఏడాదికి సరికొత్తగా ఆహ్వానం పలకడం ప్రతిసారీ చూసేదే. అయితే ఇదే అనుభూతి అంతరిక్షంలో ఎలా ఉంటుంది? అనే సందేహం మీకెప్పుడైనా కలిగిందా? ఈ ప్రశ్నకు సమాధానం స్పేస్‌లో చిక్కుకున్న అంతరిక్ష వ్యోమగామి సునీత విలియమ్స్ తమ అనుభవాన్ని తాజాగా పంచుకున్నారు. అంతరిక్షంలో కొత్త ఏడాదిలో ఏకంగా 16 సుర్యోదయాలు, 16 సూర్యాస్తమయాలు చూశారట. ఈ విషయాన్ని తెలుపుతూ అంతరిక్షంలోని ఫొటోలను షేర్ చేశారు. ఈ ఫొటోలను స్పేస్ స్టేషన్ హ్యాండిల్ ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. వీరు ఉన్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కదులుతూ ఉండటమే ఇందుకు కారణం.

కాగా గత ఏడాది జూన్‌లో వ్యోమగామి బారీ విల్మోర్‌తో కలిసి బోయింగ్ స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్‌లో అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లిన సునీత విలియమ్స్ బృందం 9 రోజుల్లో అంటే జూన్ 14న తిరిగి రావల్సి ఉంది. కానీ వీరు వెళ్లిన స్పేస్‌క్రాఫ్ట్‌లో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక ఇబ్బంది తలెత్తడంతో అక్కడే చిక్కుకుపోయారు. ప్రస్తుతం అక్కడే ఉన్న సునీత విలిమ్స్ టీం గత నెల క్రిస్మస్ పండగకు కూడా స్పేస్‌లోనే ఉన్నారు. యుఎస్ స్పేస్ ఏజెన్సీ నాసా షేర్ చేసిన వీడియలో సునీత విలియమ్స్, ఆమె సహెూద్యోగులు శాంటా క్యాప్ ధరించి క్రిస్మస్ సెలబ్రేట్ చేసుకుంటూ కనిపించారు. ఇక కొత్త ఏడాదిలో అడుగుపెట్టిన సందర్భంగా అంతరిక్షంలో సూర్యోదయం, అస్తమయం ఫొటోలను పంపించారు. సునీత విలియమ్స్, బారీమోర్ ఈ ఏడాది మార్చిలో భూమికి తీసుకొచ్చేందుకు నాసా ప్రయత్నిస్తుంది. నిజానికి ఫిబ్రవరి 2025లో తిరిగి రావాల్సి ఉంది. ఇందుకు క్రూ-9 మిషన్ ప్రయోగించింది. విల్మోర్, విలియమ్స్ అనే మరో ఇద్దరు వ్యోమగాములు సెప్టెంబరు చివరలో అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఇందులో మరో రెండు సీట్లు అదనంగా ఉన్నాయి. ఇది సెప్టెంబర్‌లో అంతరిక్ష కేంద్రానికి చేరుకుంది. దీంతొ మొత్తం నలుగురూ ఫిబ్రవరిలో భూమికి తిరిగి వస్తారని నాసా ప్రకటించింది. కానీ క్రూ 9 రిలీవ్ చేసేందుకు వెళ్లిన క్రూ 10 ప్రయోగం కూడా వాయిదా పడింది. దీంతో ఈ ఏడాది మార్చిలో తిరిగి స్వదేశం వచ్చేందుకు నాసా ముమ్మర ప్రయత్నాలు చేస్తుంది. సునీత విలియమ్స్ రోదసి యాత్ర ప్రస్తుతం మూడోది. ఆమె 2006, 2012లో ఆ తర్వాత 2024లో మూడోసారి వెళ్లారు.

## ఈ ఏడాది ఉప ఎన్నికలు ఖాయం.. కేటీఆర్

**హైదరాబాద్ :** పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ త్వరగానే నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నామని అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పార్టీ పిరాయించిన ఎమ్మెల్యే స్థానాలకు ఈ ఏడాది ఉప ఎన్నికలు రావడం పక్కా అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ను ఇవాళ ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్పీకర్ తేల్చుకుంటే పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సంక్రాంతి తర్వాత సుప్రీంకోర్టుకు వెళతామన్నారు.

**ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో పసలేదు..**

హైదరాబాద్ %-% ఫార్ములా ఈ రేసు కేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని పునరుద్ఘాటించారు కేటీఆర్. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని.. కేసులో పసలేదని, అవినీతి లేనప్పుడు కేసు ఎక్కడిదని వ్యాఖ్యానించారు. కేసు వాదోపవాదాల్లో కోర్టులో జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. ఫార్ములా ఈ రేసు కేసు ఓ లొట్టపీసు కేసు అని ఎద్దేవా చేశారు. తనను ఎలాగోలా జైలుకు పంపాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగా ఫార్ములా ఈ రేసు కేసుతో ఆరో విఫల యత్నం చేశారని కేటీఆర్ ఆరోపించారు. కారు రేస్ కేసులో తనను అరెస్ట్ చేస్తే సీఎం రేవంత్ రెడ్డిని కూడా అరెస్టు చేయాలన్నారు.

**7న ఈడీ విచార...** %ఈనెల 7న ఈడీ విచారణకు నేను హాజరయ్యే విషయమై తన న్యాయనిపుణులు నిర్ణయిస్తారన్నారని పేర్కొన్నారు కేటీఆర్. తనకు న్యాయస్థానాలపై నమ్మకం ఉందన్నారు. ఆర్ఆర్ఆర్ కాంట్రాక్టుల్లో రూ.12వేల కోట్ల అవినీతి జరుగబోతుందన్నారు. బడా కాంట్రాక్టర్ల నుంచి కాంగ్రెస్ నాయకులు వేల కోట్లు వసూలు చేసి ఢిల్లీకి పంపుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాగా, కేసీఆర్ ప్రజల్లోకి ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారన్నారు.

## తప్పుడు సమాచారం ఇస్తే శిక్షార్హుడినంటూ రైతు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలంట!: రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఆగ్రహం

**హైదరాబాద్:** తామిచ్చే సమాచారం అంతా సరైనదేనని, తప్పుడు సమాచారం ఇచ్చినా... తప్పుడు లెక్కలు తేలినా మీరు తీసుకోబోయే చర్యలకు శిక్షార్హుడినంటూ రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి అంటున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. రైతు భరోసా విషయంలో ఇలా సెల్ఫ్ డిక్లరేషన్ కోరడం దారుణమన్నారు. ఇలా చేయడం ద్వారా రైతులను నేరస్తులుగా భావించడమే అన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి రైతుబంధును విజయవంతంగా ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు రైతు భరోసాకు కోతలు పెట్టేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని విమర్శించారు. వ్యవసాయ మంత్రి, ఆర్థిక మంత్రి, సీఎం రైతు భరోసాకు కోతలు పెట్టేందుకు కుస్తీ పడుతున్నారన్నారు. ఇదే రేవంత్ రెడ్డి గతంలో రైతుబంధు ఏడాదికి మూడుసార్లు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారని హరీశ్ రావు గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు రైతుబంధు ఇవ్వలేదన్నారు. ప్రతిపక్షంలో ఉంటే ఓ మాట... అధికారంలో ఉంటే మరో మాట అని విమర్శించారు. రుణమాఫీకి షరతులు పెట్టి సగం మంది రైతులకు మాఫీ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డులతో కేసీఆర్ 11 సార్లు రైతుబంధు ఇచ్చారని హరీశ్ రావు తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు షరతులు పెడతారా? అన్నారు. రుణమాఫీ కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని హరీశ్ రావు వాపోయారు. కేసీఆర్ ఉన్నప్పుడు రైతులు ఇంట్లో కాలు బయటపెట్టకుండా నేరుగా వారి ఖాతాల్లో రైతుబంధు పడేదన్నారు. రైతుబంధు రూ.15 వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.

## జనంపైకి దూసుకెళ్లిన ట్రక్కు.. 10 మంది మృతి



**అమెరికా :** నూతన సంవత్సరాది వేళ అమెరికాలో విషాద ఘటన చోటు చేసుకున్నది. ఒక వాహనం జనంపైకి దూసుకుపోయిన ఘటనలో పది మంది దుర్మరణం చెందారు. మరి 30 మంది గాయపడ్డారు. బుధవారం తెల్లవారు జామున సుమారు 3.15 గంటలకు న్యూ ఆర్లియన్స్‌లో బౌర్బన్ స్ట్రీట్, ఇబెర్‌వెల్లి కూడలిలో ఈ ఘటన జరిగింది. రాయిటర్స్ వార్తా సంస్థ కథనం ప్రకారం, వాహనం అమిత వేగంతో జనంపైకి దూసుకుపోయింది, డ్రైవర్ వాహనంలో నుంచి దిగి కాల్పులు ప్రారంభించాడు. అనుమానితునితో పోలీసులు కాల్పుల పోరుదసాగించారని సాక్షులు చెప్పినట్లు 'సిబిఎస్ న్యూస్' తెలియజేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రత్యక్ష సాక్షుల కథనాలు, సోషల్ మీడియా పోస్టులు ఆ ప్రదేశంలో భారీ ఎత్తున రక్షణ, సహాయక చర్యల హడావిడిని వెల్లడించాయి. పోలీస్ కార్లు, అంబులెన్స్‌లు, కరోనర్ కార్యాలయం నుంచి వాహనాలు ఆ కూడలి చుట్టూ చేరినట్లు వీడియో ఫుటేజ్, ఫోటోలు సూచిస్తున్నాయి. కాగా, నష్టం తీవ్రత మదింపునకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

ఎడిటోరియల్

# మహమ్మారి క్షయ!



క్షయ మహమ్మారి వటవృక్షంలా విస్తరిస్తున్నదని, 26 శాతం కేసులు, మరణాలతో ప్రపంచంలోనే అగ్రస్థానంలో భారత్ ఉందన్న విషయం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. 2015-25 మధ్య 50 శాతం కేసులు తగ్గిస్తామంటూ మన దేశం నిర్దేశించుకున్న లక్ష్యాలు 18 శాతానికే పరిమితమై పోయాయి. ప్రపంచ టిబి నివేదిక (గ్లోబల్ ట్యుబర్క్యులోసిస్ రిపోర్ట్) 2024 ప్రకారం 2023లో నమోదైన మొత్తం 82 లక్షల టిబి కొత్త కేసుల్లో 56 శాతం ఐదు దేశాల్లోనే నమోదయ్యాయి. ఇండోనేషియాలో పది శాతం, చైనా, ఫిలిప్పైన్స్‌లో 6.8 శాతం, పాకిస్థాన్‌లో 6.3 శాతం కేసులు నమోదయ్యాయి. 2023లో ప్రపంచవ్యాప్తంగా 12.5 లక్షల మంది మరణిస్తే, వారిలో 3.15 లక్షల మంది భారతీయులే. 12 శాతం కేసులు చిన్నారులు, యువతలోనే నమోదవడం మరింత ఆందోళనకరం. టిబి తిరగబెట్టడం గత ఏడాది మరింతగా పెరిగి, ప్రజారోగ్య సంక్షోభంగా తయారైంది. ఇంత పెద్దఎత్తున క్షయ విస్తరిస్తున్నా%ౌ% 'టిబి ఫ్రీ ఇండియా' అంటూ ప్రకటనలు చేయడం మినహా.. కేంద్రం చిత్తశుద్ధితో అడుగు ముందుకేయడం లేదు. టిబి నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించిన 1960ల నుంచి 2023లో నమోదైన కేసులే అత్యధికం. 27 లక్షల టిబి కేసులు నమోదైతే, 25.1 లక్షల మంది మందులు వాడుతున్నారు. గత ఎనిమిదేళ్లలో మిగతా దేశాల్లో ఎనిమిది శాతం కేసులు తగ్గితే, మన దేశంలో 18 శాతం తగ్గాయంటూ గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం ప్రపంచంలోనే ఎందుకు తొలి స్థానంలో ఉన్నామో సమాధానం చెప్పాలి. 2030 నాటికి టిబిని నిర్మూలించాలని ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు నిర్దేశిస్తుండగా, 2025 నాటికే నిర్మూలిస్తామన్న హామీకి అనుగుణంగా నిధులు కేటాయిస్తున్నామా? అనేది కేంద్ర సర్కారు సమీక్షించుకోవాలి. అత్యాధునిక వ్యాధి నిర్ధారణ పరీక్షలు, నాణ్యత గల ఔషధాలు, పౌష్టికాహారం అందించడం జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో ముఖ్యాంశం. 2019లో 346 మిలియన్ డాలర్లుగా ఉన్న కేంద్రం వ్యయం, 2023 నాటికి 253 మిలియన్ డాలర్లకు కుంచించుకుపోయింది. టిబి విస్తరించడానికి పౌష్టికాహార లోపం, డయాబెటిస్, పొగ తాగడం, మద్యం సేవించడం, హెచ్ఐవి కారణాలుగా ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. మన దేశంలో రోజురోజుకూ పెరిగిపోతున్న పేదరికమే పౌష్టికాహార లోపానికి ప్రధాన కారణం. కోవిడ్ సమయంలో గ్రామీణ ప్రాంతాల ప్రజానీకానికి అండగా ఉన్న ఉపాధి హామీకి సైతం ఏలినవారు నిధులు తెగ్గోస్తున్నారు. 2020 %-% 21లో రూ.1,09,000 కోట్లు ఉపాధి హామీకి నిధులు కేటాయిస్తే, ఈ ఏడాది కేటాయించింది రూ.81 వేల కోట్లే. అందులో 20 వేల కోట్లు బకాయిలకే పోతే, స్థూలంగా ఖర్చు చేసేది రూ.61 వేల కోట్లే. సమతులాహారం తీసుకుంటే క్షయ వ్యాప్తిని అడ్డుకోవడంతోపాటు మరణాలను 60 శాతం వరకూ తగ్గించవచ్చు. 74 శాతం మంది ప్రజలు పౌష్టికాహారానికే నోచుకోని పరిస్థితి ఉంటే ఇదెలా సాధ్యం? ప్రణాళికా సంఘం లెక్కల ప్రకారం ప్రతి ఒక్కరూ కనీసం 2,200 కేలరీల ఆహారం తీసుకోగలగాలి. అత్యధికులు తమ ఆదాయంలో సగానికిపైగా ఆహారానికే ఖర్చు చేస్తున్నా%ౌ%ఈ దుస్థితి నెలకొంది. 85 శాతానికి పైగా టిబి రోగులకు చికిత్సను చేరువ చేశామంటూ ప్రభుత్వాలు చెబుతున్నా, ఖరీదైన మందులు కొనుగోలు చేయలేక అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. 20 శాతంమందికిపైగా రోగులు తమ వార్షికాదాయంలో 20 శాతానికి పైగా మందులు, వైద్యం కోసం ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు టిబి, ఆస్తమా, తలసేమియా సహా వివిధ వ్యాధులకు వినియోగించే యాంటిబయోటిక్స్‌పై 50 శాతం ధరలు పెంచేందుకు కేంద్రం అనుమతించడం పుండు మీద కారం జల్లినట్టయింది. క్షయ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా మందులు సరఫరా చేయాలి. పేదరిక నిర్మూలన, ఆర్థిక అంతరాలను తగ్గించడానికి ప్రాధాన్యతనిస్తేనే వ్యాధి నిరోధక శక్తి పెరిగి, మహమ్మారుల నుంచి ప్రజలను రక్షించగలం. ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.

# అరవై ఆరేళ్ల క్యూబా సోషలిస్టు విప్లవం!




క్యూబా సోషలిస్టు విప్లవం 66వ ఏడాదిలో ప్రవేశించింది. 1953 జులై 26న నియంత బాటిస్టా పాలనకు వ్యతిరేకంగా ప్రారంభమైన తిరుగుబాటు%ౌ%1959 జనవరి ఒకటిన విప్లవోద్యమ నేత ఫైడెల్ కాస్ట్రో అధికారానికి రావటంతో ముగిసింది. ఐదు సంవత్సరాల ఐదు నెలల ఐదవ రోజు 1958 డిసెంబరు 31న బాటిస్టా ప్రభుత్వాన్ని కూల్చివేశారు. 1959 జనవరి ఒకటిన కాస్ట్రో అధికారానికి వచ్చాడు. జులై 26 ఉద్యమం పేరుతో ఉన్న వారు కీలక పాత్ర పోషించారు. తరువాత మార్క్సిజం-లెనినిజాన్ని ఆమోదించి 1965 అక్టోబరులో క్యూబా కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేశారు. అయితే విప్లవంలో కీలక ఘట్టమైన జులై 26వ తేదీని విప్లవ దినంగా పరిగణించారు. విప్లవాన్ని మొగ్గలోనే తుంచి వేసేందుకు వెంటనే అమెరికా ఆర్థిక దిగ్బంధనాన్ని ప్రారంభించి, క్రమంగా తీవ్రతరం కావించింది. నాటి నుంచి నేటి వరకు అక్కడ రిపబ్లికన్ పార్టీ-డెమోక్రటిక్ పార్టీ ఎవరు అధికారంలో ఉన్నా మానవాళి చరిత్రలోనే అత్యంత సుదీర్ఘ దిగ్బంధనం కొనసాగుతూనే ఉంది. అమెరికాకు క్యూబా కూత వేటు దూరంలో ఉంది. రెండు దేశాల సమీప భూభాగాల మధ్య దూరం కేవలం 90 మైళ్లు (145 కిలోమీటర్లు) మాత్రమే. కరీబియన్ సముద్ర మెక్సికో అఖాతం, అట్లాంటిక్ మహా సముద్రం కలిసే ప్రాంతంలో ఉన్న కోటి 12 లక్షల జనాభాతో ప్రధాన భూభాగానికి అనుబంధంగా 4,195 చిన్నా, పెద్ద దీవులు ఉన్న దేశం. అన్ని రకాల దిగ్బంధాలతో అక్కడి జనాన్ని మాడిస్తే వారు తిరుగుబాటు చేసి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూల్చివేసి తమ ఒడిలో కూర్చుంటారని 65 ఏళ్లుగా అమెరికా చూస్తున్నది. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన అగ్ర రాజ్యానికి తలొగ్గకుండా ఆత్మగౌరవంతో పితృదేశమా (కొన్ని దేశాలు పితృసామిక వ్యవస్థను అనుసరించి అలా పిలుచుకుంటాయి. దేశభక్తిలో ఎలాంటి తేడా ఉండదు) లేక మరణమా అన్న ఆశయంతో ముందుకు సాగుతున్నది. గత పాతికేళ్లలో 120 దేశాలకు చెందిన వారు 31,180 మంది వైద్యులుగా తయారు కాగా ప్రస్తుతం 1,800 మంది విద్యార్థులున్నారు. హవానాకు పశ్చిమంగా ఉన్న నౌకా కేంద్రాన్ని కాలేజీగా మార్చారు. మొదటి రెండు సంవత్సరాలు అక్కడ ఆసుపత్రులతో అవసరం లేని బోధన చేస్తారు. నాలుగు సంవత్సరాల పాటు క్యూబాలోని బోధనా ఆసుపత్రులలో శిక్షణ ఇస్తారు. మూడంచెల ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో భాగంగా 69 వైద్య ప్రత్యేక చికిత్స కేంద్రాలు, 149 ఆసుపత్రులు, 451 పాలి క్లినిక్‌లు, 11,315 సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. వీటిలో నాలుగు లక్షల మంది సిబ్బంది పని చేస్తున్నారు.

ప్రతి వెయ్యి మందికి (మొత్తం 80 వేల మంది) ఒక వైద్యుడు లేదా వైద్యురాలు ఉన్నారు. పదమూడు విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. 2,767 వైద్య పరిశోధనా ప్రాజెక్టులు, 82 క్లినికల్ ప్రయోగాలు నడుస్తున్నాయి. 160 దేశాలలో 6 లక్షల మంది క్యూబన్లు వైద్య సేవలు అందిస్తున్నారు. క్యూబా సర్కార్ జనానికి అందిస్తున్న సబ్సిడీ ఆహార పథకాన్ని అదిగో రద్దు చేస్తున్నారు ఇదిగో రద్దు చేస్తున్నారంటూ గత రెండు దశాబ్దాలుగా అమెరికా, దాని ఉప్పు తింటున్న మీడియా కథనాలు రాస్తూనే ఉంది. కొన్ని సందర్భాలలో దుర్వినియోగం జరిగినపుడు పథకాన్ని సవరించటం గురించి మాట్లాడారు తప్ప ఎత్తివేత గురించి కాదు. సోవియట్, ఇతర తూర్పు ఐరోపా సోషలిస్టు రాజ్యాలు కూలిపోయిన తరువాత క్యూబా అనేక తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్న మాట నిజం. అవి ఉనికిలో ఉన్నపుడు కూడా ఉన్నదేదో కలసి తింటాం లేకుంటే కాళ్లు ముడుచుకు పడుకుంటాం తప్ప అమెరికా ముందు చేయి చాచం అని ఫైడెల్ కాస్ట్రో దశాబ్దాల క్రితమే చెప్పారు. దానిలో భాగంగానే ఆహార సబ్సిడీ-పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. దాన్నే రేషన్ బుక్ అని పిలుస్తున్నారు. ప్రతి ఏటా ఒక పుస్తక రూపంలో కూపన్లు ఇస్తే దుకాణాల్లో వాటితో సరకులు తీసుకుంటారు. 1962 నుంచి ఈ పథకం అమల్లో ఉంది. ప్రతి ఒక్కరికీ ప్రతి నెలా బియ్యం, బీన్స్, బంగాళాదుంప, అరటికాయలు, బఠాణీ గింజలు, కాఫీ, వంటనూనె, గుడ్లు, మాంసం, కోడి మాంసం, పిల్లలకు పాలు సరఫరా చేస్తున్నారు. ఈ మధ్య పోషకాహార లేమి వలన క్యూబాలో మరణాల రేటు 2022 నుంచి 2023కు 74.42 శాతానికి పెరిగిందంటూ కొన్ని పత్రికలు పతాక శీర్షికలతో వార్తలను ఇచ్చాయి. అక్కడ సంభవిస్తున్న మరణాలకు కారణాలలో పోషకాహార లేమి ఇరవయ్యవదిగా ఉంది. ఇంతకూ పైన పేర్కొన్న సంవత్సరాలలో మరణించిన వారి సంఖ్య 43 నుంచి 75కు పెరిగింది. కోటి మంది జనాభా, అష్టకష్టాలు పడుతూ, 80 శాతం ఆహారాన్ని దిగుమతి చేసుకుంటున్న అక్కడ మరణాలు అవి. ప్రపంచానికి ఆహారాన్ని అందచేసే స్థితిలో ఉన్నామని మన ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించిన మన దేశంలో 140 కోట్ల జనాభాలో పోషకాహార లేమి కారణంగా ఎందరు మరణిస్తున్నారో తెలుసా! హిండ్‌రైజ్ డాట్ ఓఆర్‌జి సమాచారం ప్రకారం మన దేశంలో రోజుకు ఏడు వేల మంది మరణిస్తున్నారు. ఐదేళ్ల లోపు వయస్సున్న పిల్లల మరణాలలో 69 శాతం పోషకాహార లేమి కారణమని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా సుప్రీం కోర్టుకు 2022లో తెలిపింది. మన దేశంలో ఆహార భద్రతా చట్టం అమల్లో ఉంది. దానిలో భాగంగా 80 కోట్ల మందికి గతంలో సబ్సిడీ బియ్యం లేదా గోధుమలు ఇవ్వగా ఇప్పుడు ఉచితంగా ఇస్తున్నారు. అయినా మన దేశం 2024 ప్రపంచ ఆకలి సూచిక 127 దేశాలలో 105వదిగా ఉంది. పదేళ్ల అచ్చే దిన్‌లో ఆకలి తీవ్రంగా ఉన్న దేశాల సరసన మన దేశాన్ని ఉంచిన ఘనత విశ్వగురువు నరేంద్ర మోడీకి దక్కింది. వరల్డ్ పాపులేషన్ రివ్యూ డాట్ కామ్ సమాచారం ప్రకారం 171 దేశాల జాబితాలో మన దేశంలో పోషకాహార లోపం ఉన్నవారు 2011లో 18.35 కోట్ల మంది ఉంటే, 2023లో 19.46 కోట్ల మందికి పెరిగారు. నిజానికి ఈ సంఖ్య ఇంకా ఎక్కువ. పోషకాహార లేమి నామమాత్రంగా ఉన్నప్పటికీ ఆయా దేశాలలో 2.5 శాతం మంది ఉన్నట్లు లెక్కిస్తారు. అలాంటి దేశాల జాబితాలో చైనా, క్యూబా ఇంకా అనేక దేశాలు ఉన్నాయి. మన దేశంలో పరిస్థితి దారుణంగా ఉన్నప్పటికీ దాన్ని గుర్తించటానికి మోడీ సర్కార్ ససేమిరా అంటున్నది. క్యూబా ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా మారటానికి, ఇతర సమస్యలకు కారణం అమెరికా విధించిన ఆర్థిక దిగ్బంధనమే. ఆంక్షలను తొలగించాలని ప్రతి ఏటా ఐరాసలో తీర్మానం పెట్టటం, అమెరికా, దాని తొత్తు ఇజ్రాయిల్ వ్యతిరేకించటం మిగిలిన దేశాలన్నీ సమర్థించటం తెలిసిందే. అయితే ఐరాస సాధారణ అసెంబ్లీ తీర్మానాలకు పూచికపుల్ల పాటి విలువ కూడా లేదు. వాటిని ధిక్కరించిన దేశాలను చేసేదేమీ లేదు. అమెరికా దిగ్బంధనం వలన ప్రపంచంలో మరో దేశమేదీ క్యూబా మాదిరి నష్టపోవటం లేదు. ఎందుకు ఇలా జరుగుతోంది? ప్రపంచ మంతటా కమ్యూనిజాన్ని అరికడతానంటూ బయలు దేరిన అమెరికన్ పాలకులకు తమ పెరటితోట వంటి క్యూబాలో కమ్యూనిస్టులు అధికారంలో ఉండటం అవమానకరంగా మారింది. గతంలో డోనాల్డ్ ట్రంప్ అమలు జరిపిన కఠిన ఆంక్షలను సడలిస్తానని జో బైడెన్ ప్రకటించినప్పటికీ అలాంటదేమీ జరగలేదు, పదవీ కాలం ముగియనుంది. తిరిగి ట్రంప్ గద్దెనెక్కనున్నాడు. అమెరికా దిగ్బంధనం కారణంగా ప్రతి నెలా క్యూబా 42 కోట్ల డాలర్లు నష్టపోతున్నదని అంచనా, ఎన్నాళ్లీ దుర్మార్గం!

# మిట్టల్ కోసం విశాఖ స్టీల్‌ను బలి చేస్తారా?

టిడిపి కూటమి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను దెబ్బ తీయటానికి ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను తెర మీదకి తీసుకొచ్చిందనేది ముఖ్యమంత్రి ఇటీవలి ఢిల్లీ పర్యటన మరింత స్పష్టం చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కూటమిని గెలిపిస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ని రక్షిస్తామని, వ్యూహాత్మక అమ్మకపు నిర్ణయం ఉపసంహరణ, సెయిల్‌లో విలీనం, సొంత ముడి ఇనుప గనులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని ప్రజలకు వాగ్దానమిచ్చారు. కూటమి గెలిచి ఆరు నెలలైనా ఏ ఒక్క దానిని కూడా నెరవేర్చకుండా చర్చలు, సంప్రదింపుల పేరుతో కాలయాపన చేయడం వెనుక మిట్టల్ స్టీల్‌ప్లాంట్ ప్రయోజనాలు దాగి ఉన్నాయనే నిగూఢం బయట పడుతున్నది. ఇప్పుడు ఈ వాగ్దానాలు నెరవేర్చడం సాధ్యం కాదని, సెయిల్‌లో విలీనానికి లేదా సొంత ముడి ఇనుప గనులు కేటాయింపుకు, ప్రైవేటీకరణ ఉపసంహరణకు కేంద్ర బిజెపి ప్రభుత్వం అంగీకరించడంలేదనే సాకులు చెప్తున్నారు. అందుకే రూ.18 వేల కోట్ల ప్యాకేజీ కోసం ప్రయత్నం చేస్తున్నామనే ప్రచారానికి పూనుకున్నారు. ఈ అస్తుబిస్తు ప్యాకేజీ కూడా అతీగతీ లేదు. కర్ణాటకలో భద్రావతి వద్ద వున్న విశ్వేశ్వరయ్య ఐరన్ అండ్ స్టీల్ ప్లాంట్ ఆధునీకరణకు, విస్తరణకు ఇద్దరే ఎంపీలు కలిగిన జె.డి(ఎస్) కేంద్ర బిజెపి పై వత్తిడి చేసి వారం క్రితం ఏకంగా రూ.15 వేల కోట్ల నిధులు మంజూరు చేయించుకోగలిగింది. అంతేగాక ఈ ప్లాంట్‌ని అమ్మేస్తాం లేదా మూసేస్తామని నిర్ణయించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం చేతే దానిని ఉపసంహరింపచేశారు.

పెండింగ్‌లో ఉన్న ముడి ఇనుప గనులను కూడా కేటాయించుకోగలిగింది. ఇది కేవలం 262 మంది ఉద్యోగులతో ఉన్న అతి చిన్న ప్రభుత్వ స్టీల్ ప్లాంట్. కానీ టిడిపి, జనసేన పార్టీలకు 21 మంది పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తిగా వీరి మీదే ఆధారపడి నడుస్తున్నది. ఇంతటి కీలక స్థానంలో ఉండి కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణను ఉద్దేశపూర్వకంగానే రాష్ట్ర కూటమి ప్రభుత్వం నీరుగారుస్తున్నదని అర్థమవుతున్నది. పైపెచ్చు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విశాఖ స్టీల్ కార్మికులకు వేతనాలు చెల్లించకుండా కేంద్ర బిజెపి వేటాడుతున్నది. అయినా రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపటం లేదు. విభజన చట్టం ప్రకారం కడపలో కేంద్ర ప్రభుత్వం స్టీల్ పరిశ్రమ పెట్టాలి. దీనిని గాలికొదిలేసి ఇప్పుడు మిట్టల్ వల్ల రాష్ట్రానికి ఏదో ఒరుగుతుందని, 20 వేల ఉద్యోగాలు వస్తాయని భజన చేస్తున్నారు. ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదు. పూర్తిగా ఆటోమేషన్‌తో నిర్మిస్తారు. పర్యావరణం విధ్వంసమౌతుంది. అతి తక్కువ మందికి మాత్రమే ఉపాధి కలుగుతుంది. వచ్చే ఉద్యోగాలు 80 శాతం అతి తక్కువ వేతనాలతో, ఏ హక్కులు లేని కాంట్రాక్టు ఉద్యోగాలే. అవి కూడా స్థానికులకు ఇస్తారనే గ్యారంటీ లేదు. ప్రభుత్వ రంగ సంస్థలైన విశాఖ స్టీల్ ప్లాంట్ తన టర్నోవర్‌లో 9.8 శాతం, సెయిల్ 11 శాతం కార్మికుల వేతనాలపై ఖర్చు చేస్తుంటే ఆర్సెలార్ మిట్టల్ మాత్రం టర్నోవర్‌లో కేవలం 1.02 శాతం మాత్రమే వేతనాలపై ఖర్చు చేస్తున్నారు. దీన్నిబట్టి మిట్టల్ ప్లాంట్‌లో ఎలాంటి ఉద్యోగాలొస్తాయో అర్థం చేసుకోవచ్చు. గత ఆరు నెలల్లో విశాఖ స్టీల్ ప్లాంట్‌కి రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో చేయగలిగినవి ఏ ఒక్క సహాయం, సహకారం అందించలేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి కొంతకాలం పాటు రాష్ట్ర జిఎస్‌టి మినహాయింపు ఇవ్వమని చంద్రబాబు నాయుడుని స్వయానా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకత్వం కోరినా అంగీకరించలేదు. కనీసం మారటోరియం ప్రకటించమని అభ్యర్థించినా అందుకూ తిరస్కరించారు. విద్యుత్ యూనిట్ రేటు రూ.8 నుండి తగ్గించమని విజ్ఞప్తి చేసినా అంగీకరించలేదు. కనీసం విద్యుత్ బిల్లుల చెల్లింపు గడువు సడలించమని కోరినా నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. విశాఖ స్టీల్ పట్ల టిడిపి, జనసేన కూటమి ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నది. మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు మాత్రం సాగిలపడి కళ్ళు తిరిగిపోయే రాయితీలు ఇవ్వటానికి సిద్ధమైంది. రాష్ట్ర చరిత్రలో ఏ పరిశ్రమకూ ఇన్ని వేల కోట్ల రూపాయల రాయితీలు ఇచ్చిన దాఖలాలు లేవు. మొదటి దశలో 73 లక్షల టన్నుల సామర్థ్యంతో రూ.70 వేల కోట్ల పెట్టుబడితో స్టీల్‌ప్లాంట్ నిర్మాణంతో పాటు దీనికి అనుబంధంగా 5 బెర్త్‌లతో కూడిన పోర్టును కూడా నిర్మించబోతున్నామని మిట్టల్ యాజమాన్యం ప్రకటించిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాల మీద ఈ పరిశ్రమకి విశాఖ స్టీల్ ప్లాంట్‌కి 35 కిలోమీటర్ల దూరంలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్య పేట సముద్ర తీరం పక్కనే వేల కోట్ల విలువ గలిగిన 2700 ఎకరాల భూమిని కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం ఇస్తున్న భూమిని బ్యాంకుల్లో తనఖా పెట్టి వేల కోట్ల రుణాలు తీసుకోవటానికి అనుమతి ఇస్తున్నది. భూ బదలాయింపుకి మిట్టల్ యాజమాన్యం చెల్లించాల్సిన కోట్లాది రూపాయల రిజిస్ట్రేషన్ చార్జీలు, స్టాంపు డ్యూటీకి కూడా మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించారు. పరిశ్రమ నిర్మాణ దశలోనూ, ప్రారంభమైన తరువాత 15 ఏళ్ల పాటు స్టీల్ ఉత్పత్తులపై రాష్ట్ర ప్రభుత్వానికి జిఎస్‌టి చెల్లించకుండా మినహాయింపు ఇచ్చారు.

దీనివల్ల రాష్ట్రం ఏడాదికి సుమారు రూ.2500 కోట్లు పన్ను ఆదాయం కోల్పోతుంది. పోర్టు ఎగుమతులు, దిగుమతుల మీద రావాల్సిన పన్నులకు కూడా మినహాయింపు ఇచ్చారు. యూనిట్‌ను రూపాయి చొప్పున 15 ఏళ్ల పాటు విద్యుత్ సరఫరా చేయటానికి ప్రభుత్వం అంగీకరించింది. వాస్తవంగా యూనిట్‌కి రూ.8 చెల్లించాలి. దీనివల్ల ఏడాదికి సుమారు రూ.1800 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి వస్తుంది. ఈ భారాన్ని ప్రజల మీద మోపనున్నారు. స్టీల్ ఉత్పత్తికి అవసరమైన నీటిని అతి తక్కువ ధరకు 15 ఏళ్ళు సరఫరా చేయనున్నారు. ఈ నీటిని కూడ ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సరఫరా అవుతున్న ఏలేరు కాలువ నుండి వస్తున్న నీటిని మిట్టల్ పరిశ్రమకి మళ్లించనున్నారు. వీటితో పాటు మిట్టల్ ప్లాంట్‌కి అవసరమైన ప్రధాన జాతీయ రహదారికి, రైల్వే లైన్‌కి అవసరమైన రహదార్లు, రైల్వే లైన్లు తదితర మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వమే సొంత నిధులతో ఏర్పాటు చేయాలి. అందుకు అవసరమైన భూ సేకరణకు అయ్యే చెల్లింపులను కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంటుంది.

స్కిల్ డెవలప్‌మెంట్ పథకం కింద మిట్టల్ స్టీల్ కంపెనీల్లో పనిచేసే ప్రతి ఉద్యోగికి నెలకు రూ.6500 చొప్పున ఐదేళ్ళ పాటు చెల్లించటానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇవిగాక పెట్టుబడి రాయితీ కింద వివిధ రూపాల్లో వేల కోట్లు మిట్టల్‌కు సమర్పించబోతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కి దగ్గరలోనే మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌ను ఎందుకు నిర్మించాలని భావిస్తున్నారు? కేవలం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను దెబ్బ తీసి దక్షిణ భారతదేశంలో స్టీల్ మార్కెట్ మొత్తాన్ని తన వశం చేసుకోవడం కోసమే. ఛత్తీస్‌గఢ్, ఒరిస్సాతో పాటు మొత్తం 8 చోట్ల అత్యంత నాణ్యమైన ముడి ఇనుప గనులను కేంద్ర ప్రభుత్వం మిట్టల్ సంస్థకు కేటాయించింది. ఇప్పుడు ఈ ఖనిజాన్ని బైలదిల్లా నుండి విశాఖకు ఉన్న కె.కె లైన్ ద్వారా నిరాటంకంగా సరఫరా చేసుకోవడానికి అనువైన ప్రాంతం. అలాగే ముడి ఇనుప ఖనిజం సరఫరాకు బైలదిల్లా నుండి ఇప్పటికే విశాఖలో మిట్టల్‌కు ఉన్న స్టీల్ పెల్లెట్ ప్లాంట్‌కు పైప్‌లైన్ కూడా ఉంది. అతి తక్కువ రవాణా వ్యయంతో దిగుమతి చేసుకోవచ్చు. అలాగే చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రిని కలిసి మిట్టల్ ప్లాంట్‌కి ఖనిజాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా సరఫరా చేసుకోవటానికి రైల్వే వేగన్ అనుమతులు ఇవ్వాలని ప్రత్యేకంగా కోరారు. దీనివల్ల విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి ఛత్తీస్‌గఢ్ లోని బైలదిల్లా నుండి సరఫరా కావాల్సిన ముడి ఇనుప ఖనిజానికి తీవ్ర అవరోధం ఏర్పడవచ్చు. సరఫరాకు అవసరమైన రైల్వే వేగన్‌లు సకాలంలో సరఫరా చేయరు. దాంతో కర్ణాటక నుండి ఇనుప ఖనిజాన్ని రప్పించుకోవాల్సి వస్తుంది. ఒక టన్ను ముడి ఇనుముకు అదనంగా సుమారు రూ.1000 వ్యయాన్ని భరించాల్సి వస్తుంది.

పైపెచ్చు ఈ ముడి ఇనుప ఖనిజం తక్కువ నాణ్యత కలిగినది. ఇప్పటికే సొంత ముడి ఇనుప గనులు లేకపోవడం వల్ల విశాఖ స్టీల్‌ప్లాంట్ ఏడాదికి అదనంగా సుమారు రూ.3 వేల కోట్లు ముడి ఇనుప ఖనిజానికి చెల్లించాల్సి వస్తున్నది. ఈ పరిణామాల వల్ల ఉత్పత్తి వ్యయం భారీగా పెరుగుతుంది.

ఉత్పత్తిపై కూడా కోతబడుతుంది. మార్కెట్‌లో స్టీల్‌ని అమ్ముకోలేని పరిస్థితి విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు దాపురిస్తుంది. దీంతో విశాఖ స్టీల్‌ప్లాంట్ భారీ నష్టాలు చవిచూడాల్సి వస్తుంది. చంద్రబాబు, పవన్ కూటమి బృందం కేంద్ర బిజెపి ప్రభుత్వంతో కలిసి దీనిని సాకుగా చూపి ప్లాంట్‌ని మిట్టల్‌కి అమ్మేయటానికో లేదా మూసివేతకో అనివార్యంగా పాల్పడతారనేది అక్షర సత్యం. మిట్టల్ యాజమాన్యం దీనినే కోరుకుంటున్నది. మిట్టల్ సంస్థకి విదేశాల్లో విస్తారంగా బొగ్గు గనులు కూడా ఉన్నాయి. కొత్తగా ప్లాంట్‌కి అనుబంధంగా నిర్మించబోతున్న పోర్టు ద్వారా అతి తక్కువ వ్యయంతో బొగ్గును కూడా విదేశాల నుండి దిగుమతి చేసుకోగలుగుతారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పన్నులు, విద్యుత్, నీటితోపాటు ఇతర అనేక వేల కోట్ల విలువ చేసే రాయితీలు ఉండనే ఉన్నాయి.

వీటన్నిటి వల్ల మిట్టల్ విశాఖ స్టీల్ కంటే తక్కువ ధరకు స్టీల్‌ని మార్కెట్‌లో అమ్ముకోగలడు. దీంతో మొత్తం దక్షిణ భారత స్టీల్ మార్కెట్ మిట్టల్ పరమవుతుంది. ఈ వ్యూహం తోటే మిట్టల్ అనకాపల్లి జిల్లా నక్కపల్లి దగ్గరలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి పూనుకుంటున్నారు. మిట్టల్ కోసం రూ.3 లక్షల కోట్ల విలువ కలిగి, 30 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పిస్తూ, లక్ష మందికి పైగా జీవనాధారంగా, రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా రూ.2500 కోట్లు పన్నులు చెల్లిస్తూ ఉత్తరాంధ్రకు వెన్నుదన్నుగా ఉన్న విశాఖ స్టీల్‌ను నిలువునా ముంచేయటానికి బిజెపితో కలిసి టిడిపి, జనసేన కలిసి కుట్ర పన్నటం తెలుగు ప్రజలకు ద్రోహం చేయడమే. ఈ ద్రోహాన్ని ఇప్పటికైనా వీడాలి. ప్రస్తుత 73 లక్షల టన్నుల నుండి మరో 150 లక్షల టన్నుల సామర్థ్య విస్తరణతో పాటు అదనంగా ఇంకో 50 వేల మందికి ఉపాధి కల్పించగలిగే అవకాశం వున్న మన విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం, సొంత ముడి ఇనుప గనులు లేదా సెయిల్‌లో విలీనం చేయటం, అప్పులపై మారటోరియం, రూ.20 వేల కోట్ల నిధుల సాధన కోసం చిత్తశుద్ధితో కేంద్ర బిజెపితో టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం పోరాడితేనే రాష్ట్రానికి భవిష్యత్తు.

## లాస్ట్ న్యూ ఇయర్‌కు మీరు తీసుకున్న తీర్మానాలు ఎంతవరకు

# ఫాలో అయ్యారు.. ఈ ఏడాది మాత్రం ఈ మిస్టేక్స్ వద్దు!!

**సత్యమేవ జయతే –** స్మోకింగ్‌కు దూరం, మందుకు రామ్‌రామ్, వాకింగ్‌కు జై, డైటింగ్‌కు సై.. పక్షం రోజుల క్రితం పార్టీ చేసుకుంటూ తీసుకున్న తీర్మానాల సంగతేమిటి? ఓ అంచనా ప్రకారం.. ఇరవై ఐదు శాతం మంది జనవరి చివరి వరకు మాత్రమే కొత్త సంవత్సర తీర్మానానికి కట్టుబడి ఉంటారు. తొలివారంలోనే చేతులెత్తేసేవారు నలభై ఎనిమిది శాతం. ఒక్కోనెల గడిచేకొద్దీ.. ఎంతో కొంతమంది అస్త్ర సన్యాసం చేస్తారు. డిసెంబరు–2023 వరకూ అంతే ఉత్సాహంగా, అదే పట్టుదలతో కట్టుబడి ఉండేవారు ఎనిమిది శాతమే. ఆ కొద్దిమందిలో మీరూ ఉండాలనుకుంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి..పెద్ద లక్ష్యాలను చిన్నగా విభజించుకోండి. ఏడాదిలో పది కేజీల బరువు తగ్గాలన్న తీర్మానం మంచిదే. కానీ, దాన్ని పది ముక్కలు చేసుకుని.. నెలకు ఒక కేజీ తగ్గినా చాలని అనుకుంటే.. తేలిక అవుతుంది. ఒక నెల కుదరకపోయినా, ఇంకోనెల సాధిస్తాం. ఏడాది చివరికి ఏడెనిమిది కిలోలు వదిలించుకోవడం ఖాయం. కోటీశ్వరుడు కావాలనే కోరిక కాదనలేనిదే. కానీ, వంద లక్షలు పోగైతేనే కోటి అవుతుంది. కాబట్టి, నెలనెలా ఎంత పొదుపు–మదుపు చేయాలనే విషయంలో స్పష్టత పెంచుకోండి. గాలిమేడలు వద్దు.సిగరెట్ మానేయాలన్న నిర్ణయానికి అభినందనలు. ఆ ప్రయత్నంలో చిన్నచిన్న వైఫల్యాలు ఎదురైనా పట్టించుకోకండి. ఉదాహరణకు కొంతమంది.. స్నేహితుల బలవంతంతోనో, వ్యసనం తాలూకు బలహీనత కారణంగానో.. సిగరెట్ ముట్టిస్తారు. ఎలాగూ మళ్లీ మొదలుపెట్టాం కదా అని.. పాత అలవాటే కొనసాగిస్తారు. ఇది తప్పు. ఆ అనుభవాన్ని పాఠంలా మాత్రమే తీసుకోవాలి. పట్టుదలతో ముందుకెళ్లాలి.మనసు చాలా శక్తిమంతమైంది. ఆ శక్తిని పాజిటివ్ ఎనర్జీగా మార్చుకోండి. మీ సంకల్పబలాన్ని పెంచుకోండి. ఆ ప్రయత్నంలో ధ్యానం ఎంతో ఉపయోగపడుతుంది. రోజూ ఓ పది నిమిషాలు మీ ఆలోచనలను గమనిస్తూ కూర్చోవడమే ధ్యానం. దీనివల్ల మీరు వేరు, మీ ఆలోచనలు వేరు అన్న ఎరుక సాధ్యం అవుతుంది. తీర్మానానికి కట్టుబడి ఉండాలన్న పట్టుదల పెరుగుతుంది.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలనుకోవడం మంచి తీర్మానమే. అంతలోనే, 'నాకు సమయం లేదు', 'పుస్తకం చదివితే కంటికి శ్రమ', 'పుస్తకాల రేట్లు బాగా పెరిగిపోయాయి', 'అయినా చదవదగిన పుస్తకాలు ఎక్కడొస్తున్నాయి?'.. తరహా సాకులతో ఓ మంచి అలవాటును మూలనపడేయకండి. ఏ వాకింగ్‌లోనో ఆడియో బుక్స్ వినండి. ధర ఎక్కువనిపిస్తే సెకండ్స్‌లో ప్రయత్నించండి. కొత్త పుస్తకాలలో సరుకు లేదనిపిస్తే.. క్లాసిక్స్ ఎంచుకోండి. మనసుంటే మార్గం ఉంటుంది.కొన్ని సందర్భాల్లో ఎవరో ఒకరి మద్దతు అవసరం అవుతుంది. నిపుణుల సలహా తప్పనిసరి కావచ్చు. బరువు తగ్గే విషయంలో డైటీషియన్ అభిప్రాయం తీసుకోండి. వ్యసనాలు వదలకపోతే మానసిక నిపుణులను సలహా అడగండి. తీర్మానం అమలులో ఏవైనా ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు.. ఫ్యామిలీ డాక్టర్‌తో మాట్లాడండి. స్నేహితులు, బంధువులు, కొలీగ్స్‌లో మీలాంటి తీర్మానమే తీసుకున్న వాళ్లు కొందరైనా ఉంటారు. అంతా



కలిసి ఓ వాట్సాప్ గ్రూప్ ప్రారంభించండి. లక్ష్యాలు, గెలుపులు, సవాళ్లు ..మనసులోని భావాలన్నీ పంచుకోండి. చివరగా ఒక మాట. మీ పరిధిలోలేని విషయాల జోలికి వెళ్లకండి. ఫలానా అమ్మాయిని ప్రేమించాలనో, పెండ్లి చేసుకోవాలనో తీర్మానిస్తే మూర్ఖమే అవుతుంది. మీ తీర్మానం మరొకరి జీవితాన్ని ప్రభావితం చేయలేదు.

– బత్తుల విక్రమ్

# శంకర్‌పల్లి అయ్యప్ప స్వామి టెంపుల్‌లో భక్తుల కిటకిట..



**సత్యమేవ జయతే – శంకర్‌పల్లి :** తెలంగాణ శబరిమలగా భక్తులచే పూజలు అందుకుంటున్న శంకర్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఎక్కడ చూసినా భక్తులే ఉదయం ప్రారంభమైన ప్రత్యేక పూజా కార్యక్రమం జనవరి ఒకటి ఆంగ్ల నూతన సంవత్సరం కావడంతో భక్తులు తండోప తండాలుగా విచ్చేసి స్వామివారిని సేవించుకున్నారు. మధ్యాహ్నం ప్రతి బుధవారం నిర్వహించే అన్నప్రసాద వితరణ కార్యక్రమంతో ఆలయంలో కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఆలయ పరిసరాలన్నీ కూడా భారీగా తరలివచ్చిన జనంతో నిండిపోవడంతో వాహనాలను పటాన్ చెరు ప్రధాన రోడ్డు నుండి అయ్యప్ప గుడి పరిసరాలకు అనుమతించలేదు. దీంతో బీడీఎల్ చౌరస్తా పరి సరాలన్నీ కూడా భారీగా ట్రాఫిక్ తో నిండిపోయినవి.అంచనాలకు మించి భక్తులు భారీగా తరలిరావడంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. ఒకవైపు ఆలయంలో అయ్యప్ప స్వామి మాలదారుల పూజా కార్యక్రమం, భారీగా చేరుకున్న అయ్యప్ప స్వాముల చేత మహా పడిపూజ కార్యక్రమం, పెద్ద ఎత్తున నిర్వహించారు. అయ్యప్ప స్వాముల మధురమైన గానాలతో ఆలయమంతా దద్దరిల్లిపోయింది. ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోవడంతో ఆలయ కమిటీ నుండి దండు మోహన్ గురుస్వామి మాట్లాడుతూ.. మణికంఠుడి ఆశీర్వాదాలతో అందరూ చల్లగా ఉండాలని, ప్రతి సంవత్సరం అంతకంతకు భక్తుల రద్దీ భారీగా పెరిగి ఆలయ విశిష్టతలు ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత అనుభూతులుగా మిగలాలని కొలిచిన వారికి కొంగు బంగారంగా విరాజిల్లాలని, రాబోయే సంవత్సరం మరింత భారీగా భక్తుల రద్దీతో ఆలయం విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ వారికి పలువురు భక్తులు అభినందనలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

# దావత్‌కు పిలిచి.. హత్య

**సత్యమేవ జయతే – సూర్యాపేట :** సూర్యాపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. భూతగాదాలు ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. నూతన సంవత్సర వేడుకలకు పిలిచి ఓ వ్యక్తిని దారుణంగా హతమార్చారు. ఈ విషాదకర సంఘటన చివ్వెంల మండలం లక్ష్మి తండాలో చోటు చేసుకుంది. తండాకు చెందిన ధరావత్ శేషు(39)కు అదే తండాకు చెందిన తన ప్రత్యర్థులతో కొంత కాలంగా భూ వివాదాలు చేటు చేసుకుంటున్నాయి.ఈ క్రమంలో శేషు ప్రత్యర్థులు న్యూఇయర్ వేడుకలకు పిలిచి కత్తితో గొంతు కోసి దారుణంగా హతమార్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. శేషు మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.






## జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు : జిల్లా ఎస్పీ. చెన్నూరి రూపేష్

**సత్యమేవ జయతే –సంగారెడ్డి :** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (జనవరి–2025 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్–1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## బర్త్డే ఫంక్షన్‌లో పాల్గొన్న కల్లేరు తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి గారు



**సత్యమేవ –జయతే నారాయణఖేడ్ :** మండల్ సంజీవన్ రావుపేట్ విలేజ్ కి చెందిన బి ఆర్ఎస్ నాయకులు నాగారం అంజయ్య కుమారుని కొడుకు ఫస్ట్ బర్త్ డే సంజీవనరావుపేట్ అనంతస్వామి మందిరంలోజరుపు కున్నందున ఆశీర్వదించి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన కల్లేరు తాజా మాజీ జెడ్పిటిసి ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు భుజం భూమయ్య టిఆర్ఎస్ నారాయణఖేడ్ మాజీ మండల అధ్యక్షులు సాయి రెడ్డి నాగారం అంజయ్య కుమారులు వాళ్ళ ఫ్యామిలీ పాల్గొన్నారు.

## సంధ్యా థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించిన మంత్రి సీతక్క

**సత్యమేవ జయతే –హైదరాబాద్ :** మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ తో కలిసి కిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి సీతక్కశ్రీతేజ్ కి చికిత్స అందిస్తున్న డాక్టర్లతో మాట్లాడి శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మంత్రి సీతక్కశ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని చూసి భావోద్వేగానికి లోనైనా మంత్రి సీతక్కశ్రీతేజ్ తండ్రికి ధైర్యం చెప్పిన మంత్రి సీతక్క సినిమా రిలీజ్ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి మరణించడం అత్యంత దురదృష్టకరం బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి



కొంత మెరుగుపడింది వెంటిలేటర్ చికిత్స నుంచి శ్రీతేజ్ బయటకి వచ్చాడు శ్రీతేజ్ కుటుంబానికి మా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమించి శ్రీతేజ్ కు అందుతున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నాం. శ్రీతేజ్ త్వరగా కోలుకుని బయటికి రావాలని కోరుకుంటున్నాం. డాక్టర్లు స్పెషల్ కేర్ తీసుకొని మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించాం నూతన సంవత్సరంలో చిన్నారి శ్రీతేజ్ ఆరోగ్యవంతుడై వస్తారన్న నమ్మకం ఉంది.

## అర్జున పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామ్ రావు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**సత్యమేవ జయతే – ఆసిఫాబాద్ :** 2025 నూతన సంవత్సరం సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం చింతగుడ కోయవాగు గ్రామం వద్ద క్రికెట్ టోర్నమెంట్ ను అర్జున పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లెండుగురే శ్యామ్ రావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి అని చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. అర్జున ఫౌండేషన్ ద్వారా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో యువతను ప్రోత్స ఇచ్చేందుకు ముందు ఉంటామని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్యామ్ రావు తెలిపారు.

# అభివృద్ధి కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే పట్టించుకోని అధిష్టానం

**సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల జిల్లా :** జోగులాంబ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కారు గుర్తు పై గెలిచి అతి తక్కువ టైంలోనే అభివృద్ధి అని కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీ మారిన కాలం నుండి తన నియోజకవర్గ ప్రజల కోసం చేసింది ఏమీ లేదు జిల్లాలో ఎక్కడి కక్కడ రోజురోజుకు అభివృద్ధి కుంటు పడుతుంది నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు నమ్మకంగా ఉండని ఎమ్మెల్యే సొంత ప్రయోజనాల కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే కానీ కాంగ్రెస్లో చేరిన నాటి నుండి తనకు కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని ముఖ్య నాయకులతో తన గోడు చెప్పకుని బాధపడినట్లు సమాచారం తనకు కాదని సరిత వర్గానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని కక్కలేక మింగలేక తనలో తాను మదన పడుతున్నట్లు సమాచారం అలాగే నియోజకవర్గ ప్రజలలో కూడా రోజు రోజుకు తగ్గుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి గ్రాఫ్ ఈ లెక్కన చూస్తే నెక్స్ట్ ఎన్నికలలో కూడా గెలుపు కూడా కష్టమే అంటున్న ప్రజలు .




# భైంసాలో కొనసాగుతున్న బంద్




**సత్యమేవ జయతే– నిర్మల్ :** నిర్మల్ జిల్లా భైంసాలో బంద్ కొనసాగుతోంది. నాగదేవత ఆలయంలో చోరీకి నిరసనగా హిందూ వాహిని ఇచ్చిన పిలుపు మేరకు దుకాణ సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నాయి. కాగా, నాగదేవత ఆలయంలో చోరీ కేసులో పలువురు నిందితులను పోలీసులను అదుపులోకి తీసుకున్నారు. అలాగే బంద్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటచేసుకోకుండా చూసేందుకు పట్టణంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భైంసా పట్టణ శివారులోని నాందేడ్ వెళ్లే మార్గంలో ఉన్న నాగదేవత ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. ఆలయ మెయిన్ గేటు తాళాన్ని పగులగొట్టి హుండీలోని కానుకలను దోచుకెళ్లారు. ఉదయం 9 గంటలకు స్థానికులు ఆలయానికి వెళ్లినప్పుడు చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. కాగా, భైంసా పరిసరాల్లోని ఆలయాల్లో వరుస చోరీలు జరుగుతున్నా పోలీసులు అరికట్టకపోవడంపై హిందూవాహిని ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ బంద్‌కు పిలుపునిచ్చారు. నాగదేవత ఆలయంతో పాటు ఇటీవల భైంసా పట్టణంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం, నరసింహ స్వామి ఆలయం, పంచముఖి హనుమాన్ ఆలయాల్లో వరుసగా చోరీలు జరగడం ఆందోళన కలిగించాయి.

## సిపిఐ ఆధ్వర్యంలో నూతన సంవత్సర సంబరాలు ..



**సత్యమేవ జయతే – సదాశివపేట :** సిపిఐ సదాశివపేట భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈరోజు నూతన సంవత్సర 2025.సంబరాలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం తాజుద్దీన్ కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు వాలి సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరమంతా అందరికీ మంచి జరగాలని అందరూ సుఖశాంతులతో అన్నదమ్ముల వలె కలిసి ఉండాలని కులమతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలని ప్రజా పోరాటాలు వర్ధిల్లాలని ఓవరాల్ గా అందరికీ మంచి చేకూరాలని కాంక్షించారు.

ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ షఫీ ఎఐయూటీసీ నాయకులు శంకరప్ప మగ్దుమ్ నగర్ ఇన్చార్జ్ . సాదిక్ అలి రైతు సంఘం నాయకులు కె విష్ణువర్ధన్ రెడ్డి ముస్తఫా ఎండి బషీర్ టీ ప్రభాకర్ ఎండి గౌస్ లింగం యాదవ్ మహిళా నాయకులు సిపిఐ శ్రామిక మహిళా నాయకురాలు అనసుజ .బజ్జమ్మ ఉద్యమ మహిళా సమాఖ్య నాయకురాలు ఆర్ లక్ష్మి .దేవి బాయ్ .. బిపాషా శంకరమ్మ రజిని యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



మా కంప్యూటర్ వరల్డ్ తరపున సంగారెడ్డి జిల్లా మరియు నియోజకవర్గ ప్రజలకు2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు.

సత్యమేవ జయతే



# తెలంగాణ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తెలంగాణ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

### -సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై సంచలన ఆరోపణలు చేసిన హరీష్ రావు



**సత్యమేవ జయతే -సంగారెడ్డి** తెలంగాణ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. రేవంత్ రెడ్డి గారు విజయవంతంగా రైతుబంధును ఎగ్గొట్టి, రైతు భరోసా కు కోతలు పెట్టేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నాడు. వ్యవసాయ మంత్రి,ఆర్థిక మంత్రి ముఖ్యమంత్రి రైతు భరోసాకు కోతలు పెట్టేందుకు కుస్తీ పడుతున్నారు. ఇదే రేవంత్ రెడ్డి గతంలో రైతుబంధు ఏడాదికి మూడుసార్లు ఎందుకు ఇవ్వరు అని అడిగారు. అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా రైతుబంధు ఇవ్వలేదు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట అధికారంలో ఉంటే ఒక మాట. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాలుకకు నరం లేదు ఏదైనా మాట్లాడుతాడు.అధికారంలోకొస్తే ఏదైనా మర్చిపోతారు. రుణమాఫీకి షరతులు పెట్టి సగం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదు. ప్రభుత్వం వద్ద అన్ని రికార్డులు ఉన్నాయి. ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డులతోనే కెసిఆర్ గారు 11 సార్లు రైతుబంధు రైతులకు ఇచ్చారు. రైతు భరోసా కు రైతులు దరఖాస్తు చేసుకోవాలంట.. నేనిస్తున్న సమాచారం అంతా కరెక్టు. తప్పుడు సమాచారం ఇచ్చినా తప్పుడు లెక్కలు తేలినా మీరు తీసుకోబోయే చర్యలకు నేను శిక్షార్హుడిని అని రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి అంటున్నాడు. ఇది రైతులను అవమానపరచడం కాదా?దేశానికి అన్నం పెట్టే రైతు ఎండనక వాననక ఆరుగాలం కష్టపడి అందరికీ అన్నం పెట్టే రైతుకు షరతులు పెడతావా?బడా బాబులకు, పారిశ్రామికవేత్తలకు ఎలాంటి షరతులు లేకుండా వేలకోట్లు మాఫీ చేస్తారు. రైతులంటే షరతులు వస్తున్నాయి మీకు. రైతులకు బేడీలు వేసి అవమానించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. రైతు భరోసా విషయంలో కూడా రైతులను నేరస్తులుగా భావించడం దారుణం. అన్నదాతలంటే అంత అలుసు ఎందుకు రేవంత్ రెడ్డి నీకు..రుణమాఫీ కోసం రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పారు.. ఇప్పుడు రైతు భరోసా కోసం కూడా మళ్లీ పైరవీ కారుల చుట్టూ కాంగ్రెస్ నాయకులు చుట్టూ తిరగాలని మీరు చూస్తున్నారు...కెసిఆర్ గారు ఉన్నప్పుడు రైతుల కడుపులో చల్ల కదలకుండా ఇంట్లో నుండి కాలు బయట పెట్టకుండా రైతుబంధు డబ్బులు నేరుగా బ్యాంకులో పడ్డాయి. కానీ రేవంత్ రెడ్డి పైరవీ కారుల చుట్టూ కాంగ్రెస్ నాయకులు చుట్టూ రైతులను తిరిగేలా చేస్తున్నాడు.. కెసిఆర్ గారు గతంలో ఇచ్చిన విధంగా రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. మేనిఫెస్టోలో పెట్టారు. అధికారంలోకి వస్తే మేము 15000 ఇస్తాం ఇప్పుడైతే 10000 అన్నారు.. వానకాలం, వేసంగి కి కలిపి ఎకరానికి 15000 చొప్పున రైతులకు ఇవ్వాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. సంగారెడ్డి లో ఎక్కువ పండే పంట పత్తి. పత్తి సాగు చేసే రైతులకు పెట్టుబడి సహాయం ఒకేసారి ఇస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తున్నది.

ఏడు నెలలు 8 నెలలు సాగు చేసే పంటలకు పసుపు అల్లం చెరుకు రైతులకు ఒకేసారి మాత్రమే రైతు భరోసా ఇస్తామంటే రైతు కడుపు కొట్టడమే.

వానకాలంలో కోటి నలభై వేల ఎకరాలు సాగవుతాయి. యాసంగి కొచ్చేటప్పటికి 50 లక్షలు ఎకరాల్లో పత్తి సాగు చేసే రైతులు చేయరు. దిలాబాద్,ఖమ్మం జిల్లా కొంత నల్గొండ జిల్లాలో పత్తి సాగు జరుగుతుంది. పత్తి సాగు ఎక్కువ శాతం చిన్న సన్న కారు రైతులు,దళితులు గిరిజనులు,మాత్రమే ఎక్కువ సాగు చేస్తారు. తాగునీరు సౌకర్యం లేని రైతులే పత్తి సాగు చేస్తారు. 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్న దళిత గిరిజన బీసీ రైతుల నోట్లో మట్టి కొట్టడమే. చెరుకు పసుపు పండ్లతోటకు పెట్టుబడి ఎక్కువ. అలాంటప్పుడు ఆ రైతులకు ఒకటేసారి రైతు భరోసా ఇస్తానంటే ఎట్లా?రాష్ట్రంలో లక్ష ఎకరాల్లో చెరుకు పంట పండుతుంది. లక్ష ఎకరాల్లో పసుపు పంట పండుతుంది. 10 లక్షల ఎకరాల్లో మామిడి తోటలు ఆయిల్ పాము తోటలు ఇతర పండ్ల తోటలు పండుతాయి.10 లక్షలు ఎకరాల్లో దాదాపు కంది సాగు జరుగుతుంది. ఇలాంటి రైతులకు ఒకటేసారి రైతు భరోసా ఇస్తానంటే ఎలా?రాళ్లు రప్పలకు రైతు భరోసా ఇవ్వమంటున్నారు కొండల్లో గుట్టల్లో ఉండేది గిరిజన రైతులు మాత్రమే. అంటే గిరిజన రైతులకు రైతు భరోసా ఎగ్గొట్టాలని ప్రభుత్వం చూస్తున్నదా?అన్ని ఆలోచించిన కేసీఆర్ గారు రైతుల ఆత్మగౌరవం కాపాడాలని ఉద్దేశంతో అందరికీ రైతు బంధు ఇచ్చి గౌరవించారు. అందరికి అన్నం పెట్టే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం అవమానిస్తున్నది . రైతు గౌరవాన్ని కెసిఆర్ గారు పెంచితే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అడుక్కునేలా చేస్తుంది. దరఖాస్తులు పెట్టి పైరవీకారుల చుట్టూ తిరిగేలా చేస్తుంది. అందరికీ అన్నం పెట్టే రైతులు అడుక్కునే వారిలా మార్చకండి. అందరు రైతులకు రైతు భరోసా ఇవ్వండి. అకాల వర్షాల వల్ల పత్తి రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. పత్తి దిగుబడి తగ్గింది. వర్షం ఆధారంగా పత్తిని సాగు చేస్తారు. ఎక్కువమంది దళిత గిరిజన బీసీ రైతులే ఉంటారు.వాళ్ళ కడుపు కొట్టకండి. సంవత్సరానికి ఒకేసారి పండిన పంటైనా సరే దానికి పెట్టుబడి ఎక్కువ. చెరుకు పత్తి పసుపు ఇతర హార్టికల్చర్ పంటలు సంవత్సరానికి ఒకసారి పండినా వాటిక అయ్యే ఖర్చు ఎక్కువ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కోతలు తప్ప రైతులకు ఇచ్చిందేమీ లేదు. రుణమాఫీ సగం మందికి అయింది. అన్ని పంటలకు బోనస్ అన్ని కేవలం ఒక సన్నాలకు మాత్రమే బోనస్ ఇస్తామంటున్నారు.

పంటల బోనస్ విషయంలో పది పంటలకు బోనస్ ఇస్తామని ఒక్క పంటకే బోనస్ అని అందులో సన్న రకాలకే బోనసిస్తామని అన్నారు. రైతుబంధు వానకాలం ఎగ్గొట్టినరు. యాసంగి ఎగ్గొట్టే కుట్ర చేస్తున్నారు. పంటలకు బీమా అసెంబ్లీ స్పీచ్లో చెప్పారు. వాన కాలంలో అడుగుతే ఏసంగిలో ఇస్తామన్నారు యాసంగిలో అడుగుతే మల్ల వచ్చే సంవత్సరం చూస్తామని అంటున్నారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇస్తామన్నారు,ఇవ్వలేదు. పాడి రైతులకు ఐదు రూపాయల ప్రోత్సాహమన్నారు అది లేదు.

24 గంటల కరెంటు అన్నారు 16 గంటలకు నుంచి కరెంటు ఇవ్వడం లేదు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన ఒక్క హామీ అయినా నిలబెట్టుకున్నారా?2 లక్షల పైనున్న రుణాన్ని అప్పులు తెచ్చి మరి కడితే ఇప్పటివరకు రుణమాఫీ కాలేదు. ముఖ్యమంత్రి గారు..మీ మాట నమ్మి 2 లక్షల పైనున్న రుణాలను అప్పు తెచ్చి కట్టిన రైతులకు ఇంకా రుణమాఫీ కాలేదు. ఆ రైతుల పైన మిత్తి భారం పడుతుంది. వారికి ఏం సమాధానం చెబుతారు రేవంత్ రెడ్డి గారు.వ్యవసాయ కూలీలకు 28వ తారీఖు నాడే 12,000 రూపాయలు ఇస్తామని చెప్పారు. మాట తప్పారు. వ్యవసాయ కూలీలకు కోత పెట్టేందుకు వారి సంఖ్యను తగ్గించేందుకు కుట్ర జరుగుతున్నది.రాష్ట్రం లో 54 లక్షల ఉపాధి హామీ కార్డులు ఉన్నాయి. ఒక కోటి నాలుగు లక్షల మంది కూలీలు ఉన్నారు.ఉపాధి హామీలో పనికి వెళ్లే వారందరూ బతుకుతెరువు కోసం వెళ్లే వారే.అందులో ఏరివేత ఎందుకు.? ఉపాధి హామీ పనికి వెళ్లే వారికి భూమి ఎంత ఉందో చూసి కొలిచి, వారికి ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. 100 పని దినాలు చేసిన వారికే ఇస్తాం, అని అంటే తప్పు. పొద్దున 6 గంటలకు లేచి మట్టి పనికి వెళ్లే కూలీలకు పరీక్షలా?ఎలాంటి షరతులు లేకుండా ఉపాధి హామీ కార్డు ద్వారా పనిలోకి పోతున్న కోటి నాలుగు లక్షల మందికి సంవత్సరానికి 12000 రూపాయలు ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది.ఎకరంలోపు ఉన్న వారందరినీ వ్యవసాయ కూలీలుగా పరిగణించండి. ఉపాధి హామీ కోసం మే నెలలో 857 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి వస్తే ఇప్పటివరకు రాష్ట్రంలో పనిచేసిన కూలీలకు అందించలేదు. ఆ డబ్బులను బడా కాంట్రాక్టర్లకు పర్సంటేజ్ తీసుకొని బిల్లులు చెల్లిస్తున్నారు. ఉపాధి హామీ కూలీలకు మాత్రం డబ్బులు ఇవ్వడం లేదు. కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇచ్చిన మూడు నెలల్లో ఉపాధి హామీ కూలీలకు చెల్లించకపోతే మూడు నెలల తరువాత వడ్డీతో సహా చెల్లించాలని చట్టాలు చెబుతున్నాయి.. ఏడు నెలలు గడిచాయి.ఇంకా ఉపాధి హామీ కూలీలకు డబ్బులు ఇవ్వలేదు. రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో డబ్బులు వేస్తే మళ్ళిస్తున్నారని. ఇప్పటినుండి రైతులకే నేరుగా ఉపాధి హామీ డబ్బులు వేయాలని కేంద్రం నిర్ణయించింది.

రాష్ట్రం లో పెరుగుతున్న క్రీమ్ రెట్ పైఏ దేశంలో అయినా అంతర్గత భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. ఏ ప్రభుత్వమైనారాష్ట్ర భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తుంది. ఒక రాష్ట్రంలో, ఒక జిల్లాలో పెట్టుబడి పెట్టాలంటే నేషనల్ క్రైమ్ బ్యూరోలో క్రైమ్ రేట్ ఎంతుంది, క్రైమ్ జరుగుతే ఎంతమందిని పట్టుకుంటున్నారు, రాష్ట్రంలో ఎన్ని రేప్ కేసులు జరుగుతున్నాయి శాంతి భద్రతలు ఎలా ఉన్నాయని చూసి పెట్టుబడులు పెడతారు. క్రైమ్ రేట్ లో తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు ఎల్లో జోన్లకు వెళ్ళింది. ఇది ఎంతో బాధాకరమైన విషయం. కెసిఆర్ అధికారంలో ఉన్న పదిహేను ఏళ్లలో తెలంగాణ ఎప్పుడు ఎల్లో జోన్ లో లేదు. సౌత్ ఇండియాలో ఎల్లోజోన్ లో ఉన్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ ఇప్పుడు. రాష్ట్రంలో క్రైమ్ రేట్ 23% పెరిగింది. రేప్ కేసులు 29% పెరిగాయి.. దళిత గిరిజనుల మీద రేప్ కేసులు 12% పెరిగాయి. ఈ రాష్ట్రం ఎటు పోతున్నది?తెలంగాణ రాష్ట్ర పోలీసులు బెస్ట్ పోలీసులు. ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణకు వచ్చి క్రైమ్ కంట్రోల్ ఎలా చేయాలని నేర్చుకునేవారు. మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ రాష్ట్ర పోలీసులు తెలంగాణ పోలీసుల వద్ద ట్రైనింగ్ తీసుకునేవారు. ఇప్పుడు ఉన్నది కూడా అదే పోలీసులు కదా. దేశానికే ట్రైనింగ్ ఇచ్చిన పోలీసులను ఈరోజు రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు కోసం వాడుకుంటున్నాడు. తెలంగాణ పోలీసుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాడు రేవంత్ రెడ్డి.

హాక్ ఐ లాంటి భద్రత సంబంధించిన యాప్ ఉండేది. మహిళలకు ఎంతో ఉపయోగపడింది.ఈ యాప్ ని ఇప్పుడు బంద్ చేశారు. ఈ పెట్టి కేసు యాప్ బంద్ అయింది. డయల్ 100 పూర్తిగా ఫెయిల్ అయింది. మూడు నిమిషాల్లో గతంలో వచ్చిన పోలీసులు ఇప్పుడు 10 నుంచి 15 నిమిషాలు క్రైమ్ సీన్ కి రావడానికి టైం పడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం టెక్నాలజీని సరిగ్గా వాడడం లేదు. క్రైమ్ ఆక్సిడెంట్ జరిగినప్పుడు సెకండ్ టైం కూడా చాలా ముఖ్యం. కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 15వేల నూతన వాహనాలను పోలీసులకు అందించారు. ప్రతినెల పోలీసులకు పోలీస్ స్టేషన్ అలవెన్సులు అందించారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. పోలీసుల ఆత్మగౌరవానికి భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకున్నారు . ట్రాఫిక్ పోలీసులకు 30 శాతం అదనంగా వేతనాలు పెంచారు. రేవంత్ రెడ్డి పాలనలో క్రైమ్ డిటెక్షన్ రేట్లో తెలంగాణ బీహార్ రాష్ట్రాన్ని దాటింది. తెలంగాణ బతుకుదెరువును మారుస్తా అని చెప్పిన రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లిని మారుస్తా, తెలంగాణ లోగోని మారుస్తా పోలీసు లోగోని మారుస్తా అని చెప్పడం తప్ప చేసింది ఏం లేదు. పోలీసు లోగోలను మార్చుడు కాదు పోలీసులకు అవసరమైన సాంకేతికతను నిధులను అందించాలి. రేవంత్ రెడ్డి తీరుతో రాష్ట్రంలో పోలీసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కెసిఆర్ ప్రభుత్వం 15 రోజుల టీఏ ఇస్తే, రేవంత్ రెడ్డి దాన్ని ఏడు రోజులకు తగ్గించాడు. రాష్ట్రంలో పోలీస్ కానిస్టేబుల్ లకు మూడు క్వాటర్ల సరెండర్ లీవులు పెండింగ్ లో ఉన్నాయి. ప్రతి పోలీస్ స్టేషన్ కు 50 వేల రూపాయలు మెయింటెనెన్స్ డబ్బులు కేసీఆర్ ప్రభుత్వం అందించేది. ఇప్పుడు ఆ డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు. స్టేషన్ అలవెన్స్ విడుదల కావాలంటే కూడా సిఐ సెక్రటేరియట్లో పైరవీ చేస్తే తప్ప వచ్చే పరిస్థితి లేదు.

ప్రతినెల జీవితంలో 300 ఆరోగ్య భద్రత కోసం పోలీసులు కడితే ప్రైవేట్ ఆస్పత్రిలో కూడా వారికి వైద్యం అందించే అవకాశం ఉండదు. ఆరోగ్య భద్రత ఆరోగ్యశ్రీ కంటే అధ్వాన్నంగా మారిపోయింది. ఆరోగ్య భద్రత కార్డుతో పోలీసులు ఆసుపత్రికి వెళ్తే బెడ్లు ఖాళీగా లేవని పంపిస్తున్నారు. ఆరోగ్య భద్రత కార్డు కింద రాష్ట్రంలో ఈ సంవత్సరం ఎంత మంది పోలీసులకు చికిత్స అందించారో వైట్ పేపర్ రిలీజ్ చేయండి. టైర్డ్ అయిన పోలీసులకు రిటైర్మెంట్ డబ్బులు ప్రభుత్వం ఇవ్వడం లేదు. హోంగార్లకు జీతం పెంచుతాం ఉద్యోగం పర్మినెంట్ చేస్తామని చెప్పి మోసం చేశారు.ఇచ్చే జీవితం కూడా నెల పూర్తయితే గానీ రావడం లేదు. ఎయిర్ పోలీసింగ్ తెస్తా నేను పోలీస్ బిడ్డను అని చెప్పిన రేవంత్ రెడ్డి మాట తప్పాడు. తెలంగాణ స్పెషల్ పోలీసులు ఏక్ పోలీసు విధానం అమలు చేయమని అడిగినందుకు 38 మంది పోలీసులను సస్పెండ్ చేసి పదిమందిని ఉద్యోగాలను తొలగించారు. ఏక్ పోలీస్ ఏమైంది అని పోలీసుల పక్షాన రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాను. తొలగించిన పోలీసులను, సస్పెండ్ చేసిన పోలీసులను తిరిగి ఉద్యోగాలకు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. పోలీసుల సరెండర్ బిల్లులు,టిఏ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఆరోగ్య భద్రత డబ్బులను కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రిటైర్మెంట్ అయిన పోలీసుల డబ్బులను కూడా వెంటనే విడుదల చేయాలి. హోంగార్డుల బేసిక్ పే పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. సంగారెడ్డి జిల్లాలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో 2022లో 6,429 కేసులు రిజిస్టర్ అయ్యాయి. 2024లో సంగారెడ్డిలో 7563 కేసులు రిజిస్టర్ అయ్యాయి. కేవలం సంగారెడ్డి జిల్లాలోనే 1000 కేసులకు పైగా పెరిగాయి.

పోలీసుల మీద ఒత్తిడి పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిస్తుందా..? బిఆర్ఎస్ కార్యకర్తల మీద, సోషల్ మీడియా యాక్టివిస్టుల మీద కేసులు పెడుతున్నారా?సంగారెడ్డి జిల్లాలో అత్యాచారాలు 31 శాతం పెరిగాయి. 2022లో 70, 2023లో 100 మంది మహిళలపై అత్యాచారం జరుగుతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 2024లో 131 అత్యాచారాలు జరిగాయి. మహిళలపై ఎందుకు నేరాలు పెరుగుతున్నాయి?దొంగతనాలు 52 శాతం సంగారెడ్డి జిల్లాలో పెరిగాయి.2023 లో 420 ఉంటే 2024లో 634 దొంగతనాలు జరిగాయి. ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. హోం మంత్రిత్వ శాఖను కూడా ముఖ్యమంత్రి నిర్వహిస్తున్నాడు కాబట్టి ఇది ముమ్మాటికి ముఖ్యమంత్రి వైఫల్యమే. గతంలో దేశానికి ఆదర్శంగా ఉన్న పోలీసులు ఈ రోజు ఎందుకు విఫలమయ్యారు?రేవంత్ రెడ్డి వచ్చినంక గంజాయి విచ్చలవిడిగా దొరుకుతున్నది. గుడుంబా గంజాయిలకు అడ్డగా మారింది. గంజాయి విషయంలో సంగారెడ్డిలో 2023లో 11 కేసులు ఉంటే సంగారెడ్డిలో ఈరోజు 34 కేసులు అయ్యాయి. ఈ లెక్కలు సంగారెడ్డి ఎస్పీ ప్రెస్ మీట్ పెట్టి చెప్పిన లెక్కలే. తెలంగాణలో ప్రజల ధన మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది.

## గణేష్ గడ్డ సిద్ధి వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్



**సత్యమేవ జయతే-పటాన్చెరు** నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆర్థిక అభ్యున్నతి సాధించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అభిలాశించారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయాన్ని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, రుద్రారం పిఎసిఎస్ చైర్మన్ పాండు, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, దశరథ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ నరసింహా రెడ్డి, వెంకన్న, ఆలయ ఈవో లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో 40 టీములతో ఎక్సైజ్ దాడులు

### ఇద్దరికీ డ్రగ్స్ పాజిటివ్.

### రెండు చోట్ల గంజాయి పట్టివేత.




**సత్యమేవ జయతే-హైదరాబాద్** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జరిగిన సంబరాల్లో డ్రగ్స్ గంజాయి వినియోగంపై ఎక్సైజ్ శాఖ 40 ప్రత్యేక బృందాలతో మంగళవారం రాత్రి తొమ్మిది గంటల నుంచి బుధవారం తెల్లవారుజామున రెండు గంటల వరకు జరిగిన దాడుల్లో నాలుగు కేసులు నమోదు చేశారు. రెండు చోట్ల గంజాయి పట్టుకోవడంతో పాటు ఒక పబ్బు పరిసర ప్రాంతాల్లో ఇద్దరు డ్రగ్స్ పాజిటివ్ ఇద్దరికీ వచ్చింది. 40 టీంలు దాడుల నిర్వహణలో గంట గంటకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి తో పాటు 17 మంది అధికారులు పర్యవేక్షించారు. రెండు చోట్ల 313 గ్రాముల గంజాయి,3.313 గ్రాముల గంజాయి పట్టుబడింది. నూతన సంవత్సర సంబరాల్లో సందర్భంగా 40 టీములు ఎంతో శ్రమకోర్చి నిర్వహించిన దాడుల పట్ల అందరినీ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలా సన్ రెడ్డి అభినందించారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.


### -జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్




**సత్యమేవ జయతే -నల్గొండ** డిసెంబర్ 31స్టు జిల్లా వ్యాప్తంగా అర్ధ రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ 246 మంది పట్టుపడ్డారని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహై యాక్సిడెంట్ ఫ్రీ-ఇన్సిడెంట్ ఫ్రీ యే లక్ష్యంగా ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో 31స్టు వేడుకలు

నల్లగొండ జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా ఎస్పి గారు తెలియజేస్తూ, నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ప్రజల భద్రత కొరకు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి యాక్సిడెంట్ ఫ్రీ- ఇన్సిడెంట్ ఫ్రీ ఏ లక్ష్యంగా గత మూడు రోజులుగా జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకునేల కట్టుదిట్టమైన భద్రత పరమైయాన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కేవలం 31 డిసెంబర్ నాటి అర్ధ రాత్రి మద్యం తాగి వాహనాలు నడుపుతూ 246 పట్టుబడ్డారని వీరందరినీ న్యాయ స్థానం ముందు హాజరు పరచడం ద్వారా జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవడం అభినందనీయం అని తెలిపారు.

## మణిపూర్ పాపం మీదే:బీరేన్ సింగ్



**సత్యమేవ జయతే - మణిపూర్** మణిపూర్ రగిలిపోతున్నా, వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా ప్రధాని నరేంద్ర మోడీ ఆ రాష్ట్రంలో పర్యటించకపోవడం దుర్మార్గమని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఒక వైపు మణిపూర్ వాసులు సాయం కోసం ఆర్తనాదాలు చేస్తుంటే మోడీ మాత్రం విదేశీ పర్యటనలకు వెళుతున్నారని కాంగ్రెస్ మండిపడింది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఎలా ఆపాలో తరువాత ఆలోచించవచ్చు కానీ ముందు మణిపూర్ మంటలను చల్లార్చాలని కాంగ్రెస్ నేతలు కోరుతున్న విషయం విదితమే. ఈ ఆరోపణలపై ప్రధాని మోడీ గానీ, బిజెపి పెద్దలు గానీ అంతగా స్పందించలేదు. తాజాగా మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ కాంగ్రెస్ ఆరోపణలపై స్పందించారు. జైరామ్ రమేష్ ట్వీట్ను బీరేన్ సింగ్ రీట్వీట్ చేస్తూ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. అసలు మణిపూర్లో మంటలు పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని, 1992లో మణిపూర్లో అల్లర్లు మొదలయ్యాయని బీరేన్ సింగ్ ఆరోపించారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, అప్పట్లో కేంద్ర హోమ్ శాఖ మంత్రిగా ఉన్న పి చిదంబరం మయన్మార్తో, మయన్మార్ తీవ్రవాదులతో కుదుర్చుకున్న ఒప్పందంతో మణిపూర్లో అల్లర్లకు బీజం పడిందని ఆయన తెలియజేశారు.199297 కాలంలో మణిపూర్లోని నాగా, కుకీ తెగల మధ్య సంబంధాలు దారుణంగా దెబ్బ తిన్నాయని ఆయన ఆరోపించారు. బర్మా శరణార్థులకు మణిపూర్లో పదే పదే ఆశ్రయం కల్పించడం, ఇందు కోసం ఒప్పందం చేసుకోవడమే ప్రస్తుత సమస్యకు నాంది పలికిందని ఆయన తెలిపారు. 199293 కాలంలో మణిపూర్లో అల్లర్లు, తీవ్ర రక్తపాతం చోటు చేసుకున్నాయని బీరేన్ సింగ్ గుర్తు చేశారు. అప్పట్లో ప్రధానిగా ఉన్న కాంగ్రెస్ నేత పివి నరసింహారావు మణిపూర్లో పర్యటించారా? ఎందుకు పర్యటించలేదు? అని కాంగ్రెస్ నేతలను బీరేన్ సింగ్ నిలదీశారు. ఆ తరువాత కూడా199798 కాలంలో కుకీలు, మైతీల మధ్య గొడవలు జరిగి రాష్ట్రంలో 350 మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు. అప్పుడు ప్రధానిగా ఉన్న ఐకె గుజ్రాల్ మణిపూర్లో పర్యటించారా? రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పారా? అని బీరేన్ సింగ్ ప్రశ్నించారు. మణిపూర్లో పరిస్థితులను చక్కదిద్దడంఎలా, అందుకు ఏమి చేయాలో ప్రభుత్వానికి సలహాలు ఇవ్వవలసింది పోయి కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని రాజకీయం చేస్తోందని బీరేన్ సింగ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తీరు అత్యంత శోచనీయమని ఆయన విమర్శలు గుప్పించారు.

## యువకుని పై నూతనకల్ పోలీసుల అత్యుత్సాహం

### విచక్షణారహితంగా

### చితకబాదిన కొట్టిన ఇద్దరు కానిస్టేబుల్,ఎస్సై.




**సత్యమేవ జయతే- సూర్యాపేట** ఇంటి ముందు నిలుచున్న కటురి రాము వ్యక్తిని ఇద్దరు కానిస్టేబుళ్లు ఇక్కడ ఎందుకు నిలబడ్డావు అంటే మా ఇంటి దగ్గర నిలబడ్డాను అని సమాధానం ఇవ్వడంతో కానిస్టేబుల్లో ఆగ్రహానికి గురై ఆ వ్యక్తిని పోలీస్ జీప్ లో తీసుకొచ్చి పోలీస్ స్టేషన్లో విచక్షణారహితంగా చితకబాదిన సంఘటన నూతనకల్ మండల కేంద్రంలో జరిగింది. ఈ విషయాన్ని ఆ నోట ఈ నోట పడడంతో రాజకీయ నాయకులు రంగ ప్రవేశం చేసి జిల్లా ఉన్నతాధికారులకు వెళ్ళనివ్వకుండా ఆపుతున్నట్లు సమాచారం వెంటనే ఇద్దరు కానిస్టేబుళ్లు ఎస్ఐపై చర్య తీసుకోవాలని బాధితులు కోరుతున్నాడు......

## హైదరాబాద్ లో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు



**సత్యమేవ జయతే - హైదరాబాద్:** న్యూ ఇయర్ సందర్భంగా భాగ్యనగరంలో అర్ధరాత్రి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. నగర వ్యాప్తంగా 1, 184 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. రాచకొండ కమిషన రేట్ పరిధిలో 619 కేసులు, ఈస్టు జోన్ లో అత్యధికంగా 236 కేసులు, సౌత్ ఈస్ట్ జోన్ లో 192, వెస్ట్ జోన్ లో 179 కేసులు, నార్త్ జోన్ లో 177, సెంట్రల్ జోన్ లో 102 కేసులు నమోదైనట్టు పోలీసులు ప్రకటించారు.

# హైదరాబాదులో పరుగులు పెట్టిన మందుబాబులు...

## 1184 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు..

**సత్యమేవ జయతే- హైదరాబాద్** తెలంగాణవ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజలంతా కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. డీజేలు, డ్యాన్స్‌లతో సందడి చేశారు. హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో ప్రజలు వేడుకల్లో పాల్గొన్నారు. ఇక, పోలీసులు హెచ్చరికలు జారీ చేసినా మందుబాబులు మళ్లీ రోడ్ల మీదకు వచ్చి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పోలీసులకు చిక్కారు.

న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా... హైదరాబాద్‌లో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ క్రమంలో పలు చోట్ల ట్రాఫిక్ పోలీసులతో మందుబాబులు వాగ్వాదానికి దిగారు. హైదరాబాద్ వ్యాప్తంగా 1184 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఈస్ట్ జోన్‌లో అత్యధికంగా 236 కేసులు నమోదు కాగా.. సౌత్ ఈస్ట్ జోన్‌లో 192, వెస్ట్ జోన్‌లో 179 కేసులు, సౌత్ వెస్ట్ జోన్‌లో 179 కేసులు, నార్త్ జోన్‌లో 177 కేసులు, సెంట్రల్ జోన్‌లో 102 కేసులు నమోదైనట్టు పోలీసులు తెలిపారు.

**ఇదిలా ఉండగా..**




హైదరాబాద్‌లోని వెంగళరావు పార్క్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఓ వ్యక్తి పట్టుబడ్డాడు. పోలీసుల టెస్టులో భాగంగా అతడికి 550 పాయింట్లు వచ్చినట్టు పోలీసులు నిర్ధారించారు. మరోవైపు.. రోడ్ల మీద పోలీసుల తనిఖీలను చూసిన మందుబాబులు బైక్‌లను వదిలేసి పారిపోయే ప్రయత్నం చేయడంతో పోలీసులు వారిని పట్టుకున్నారు.

## ముులుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయగలరు



**సత్యమేవ జయతే- ములుగు** నేడు అనగా తేదీ : 02/01/2025 అనగా రేపు ఉదయం 10 : గంటలకు ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలోనీ సోమలగడ్డా %శ% రోడ్ వద్ద ఉన్న పి. ఎస్. ఆర్ గార్డెన్స్ యందు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న గారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రీ వర్యులుగౌరవ సీతక్క వస్తున్నారు కావున ములుగు జిల్లాలోని రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ, మండల,గ్రామ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,%×చీఖజ% నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రింటు మీడియా ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా మిత్రులు అందరూ పాల్గొని కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయగలరని కోరుతూ ...

**మీ కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి**
**ఐ ఎన్ టి యు సి ములుగు జిల్లా అధ్యక్షులు**

## సంగారెడ్డి జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు.. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**-డిసెంబర్ 31 అర్ధరాత్రి మద్యం తాగి రోడ్డు ఎక్కి పట్టుబడిన 282-మంది మందు బాబులకు జరిమాన.. న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టి, జైలుకు తరలించడం జరుగుతుంది.**


**౨భాద్యత మరిచి, ట్రాఫిక్ రూల్స్ పాటించిని వారికి సంవత్సరం పొడవునా ఇదే పరిస్థితి.**

**౨-మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి దూరంగా ఉండండి జిల్లా ను డ్రగ్ ఫ్రీ జిల్లా గా మార్చడంలో మీ వంతు సహకారం అందించండి : జిల్లా ఎస్పీ రూపేష్**



**సత్యమేవ జయతే -సంగారెడ్డి** ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. ముందుగా సంగారెడ్డి జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెండు రోజులుగా జిల్లా యంత్రాంగం అంతా కట్టుదిట్టమైన భద్రత పరమైయాన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు వివరించారు. కేవలం 31 డిసెంబర్ నాటి అర్ధ రాత్రి మద్యం తాగి రోడ్డు ఎక్కివాహనాలు నడిపిన 282-మంది మందు బాబులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టి, జైలుకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ వాహనాల తనిఖీలు సంవత్సరం పొడవుతున్న ఉంటాయని, ప్రజలు ఎవ్వరు కూడా ట్రాఫిక్ నియమాలను ఉల్లంగించకూడదని, బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను పాటించవలసిందిగా జిల్లా ప్రజలను కోరడం జరుగుతుంది. అదేవిధంగా ట్రాఫిక్ నియమనిబంధనలను ఉల్లంగించి, వాహనాలు నడిపిన వారికి జరిమానాతో పాటు, జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ కొన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుంది. అందులో సైబర్ నేరాల గురించి మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి ట్రాఫిక్ నియమాల గురించి మరియు ఉమెన్ సేఫ్టీ గురించి జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడానికి గాను స్పెషల్ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని, తద్వారా జిల్లా ప్రజలలో వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం విషయమై సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో ఇప్పటికే ఏర్పాటు చేసిన ఎస్ -నాబ్ ద్వారా సత్ఫలితాలను రాబట్టడం జరిగిందని. అదేవిధంగా ఈ ఎస్ -నాబ్ పనితీరు మరింత మెరుగుపరిచి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో కృషి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. అదేవిధంగా మీ చుట్టూ ఏవైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు మీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ నెంబర్ 871265677 కు సమాచారం అందించవలసిందిగా జిల్లా ప్రజలను కోరడం జరుగుతుంది. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్,



**సత్యమేవ జయతే -కూకట్పల్లి** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని నూతన సంవత్సర సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు రమేష్ గారు మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆశీస్సులు తీసుకున్నారు ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయాలపై వారు చర్చించారు పార్టీకి ప్రభుత్వానికి ఈ సంవత్సరం ఆశాజనక పరిస్థితులు ఉన్నట్లు , వారు పేర్కొన్నారు కూకట్పల్లి స్థానిక నేత సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు గారు కూడా రేవంత్ రెడ్డి గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

## 110 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు మరియు 66 వెహికల్స్ సీజ్




**సత్యమేవ జయతే -కామారెడ్డి** కామారెడ్డి జిల్లా పోలీసులు డిసెంబర్ 31 సందర్భంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా కామారెడ్డి వ్యాప్తంగా 110 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు మరియు 66 వెహికల్స్ సీజ్ చేశారు కామారెడ్డి సబ్ డివిజన్లో 60 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు ఎల్లారెడ్డి సబ్ డివిజన్లో 28 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, బాన్సువాడ సబ్ డివిజన్లో 22 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 66 వెహికిల్స్ సీజ్ చేశారు

ఇకపై కూడా ఎవరు మద్యం త్రాగి వాహనాలు నడపరాదని రహదారి భద్రతా నియమ నిబంధనలను పాటించి ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలు మరియు మరణాలు తగ్గే విధంగా పోలీసు శాఖ వారు తీసుకునే చర్యలలో ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నాము.

## నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.



**సత్యమేవ జయతే- హైదరాబాద్** 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, సుఖశాంతులతో జీవించాలని కేసీఆర్ ఆకాంక్షించారు. కాల ప్రవాహంలో ఎదురొచ్చే మంచి చెడులను కష్ట సుఖాలను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞతను అలవర్చుకుంటూ ఆశావహ దృక్పథంతో తమ జీవితాలను చక్కదిద్దుకోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని తెలిపారు. ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని కేసీఆర్ సూచించారు





**ఈ నూతన సంవత్సరం ప్రతీ ఒక్కరి జీవితాల్లో అభివృద్ధి వెలుగులు నింపాలని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు 2025**

## హట్కర్ కులం సమాజం అభివృద్ధికి కృషి అధ్యక్షులు పండరి నాయక్



**సత్యమేవ జయతే- నారాయణఖేడ్** నారాయణఖేడ్: మండలంలోని జుకాల్ శివారులో గల హట్కర్ సమాజం భవనంలో బుధవారం మాజీ అధ్యక్షులు లక్ష్మణరావు ఆధ్వర్యం లో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షునిగా పండరి నాయక్ మాజీ ఎంపీపీ కంగ్టి, ఉపాధ్యక్షులుగా సంజు పాటిల్ జెమిగీ, ఉత్తమరావు, ప్రధాన కార్యదర్శిగా అనిల్ పాటిల్, కోశాధికారిగా మనోహర్రావు పాటలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన అధ్యక్షుడు పండరి నాయక్ మాట్లాడుతూ హట్కర్ సమాజాన్ని బలోపేతం చేయడమే కాకుండా, అనాధ పిల్లలకు చదువుతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, మరియు నిరక్షరాస్యతను నిర్మూలన కోసం కృషి చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో హట్కర్ కులస్తులకు రాజకీయ పార్టీలకు తగిన ప్రాథమిక ఇవ్వాలని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తామని అన్నారు. ఎవరైనా నిరుపేదల కుటుంబ యజమాని చనిపోతే వారి కుటుంబానికి ఆర్థికంగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, లక్ష్మణరావు అడ్వకేట్, సంజీవరావు ,అనిల్ కుమార్, సతీష్ ,తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో తెలుగు ముఠా లక్ష డాలర్లు ఇవ్వాలని బ్లాక్‌మెయిల్





అమెరికాలోని డల్లాస్ ప్రాంతంలో తెలుగు రెస్టారెంట్లు, షాపులు టార్గెట్ చేసి తూనికలు సరిగా లేవంటూ బెదిరిస్తూ లక్ష డాలర్లు ఇవ్వాలని బ్లాక్‌మెయిల్‌రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ తెలుగు యువకులు

సత్యమేవ జయతే

గురువారం 02 జనవరి 2025

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్కునూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినలోకల్ టైమ్స్ తెలుగు దినపత్రిక తెలంగాణ స్టేట్ ఇన్చార్జి ఎండి షౌకత్ అలి



**సత్యమేవ జయతే -సంగారెడ్డి** సంగారెడ్డి నియోజక వర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎంఎల్ ఎ చింతా ప్రభాకర్ ను లోకల్ టైమ్స్ తెలుగు దినపత్రిక తెలంగాణ స్టేట్ ఇన్చార్జి ఎండి షౌకత్ అలి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

## 2024 సంవత్సరం ముగింపు - 2025 ప్రారంభం

**సత్యమేవ- జయతే** 2024సంవత్సరం ముగింపు అనేది ఒక అధ్యాయం ముగియడమే కాక, 2025 అనే కొత్త అధ్యాయానికి ఆహ్వానం పలికే సమయం. ఇది మన జీవితంలోని ఒక ప్రాముఖ్యమైన మలుపు, మన గత అనుభవాలను ఆలోచిస్తూ, భవిష్యత్తు కోసం కొత్త లక్ష్యాలు స్థాపించుకునే క్షణం.

2024 సంవత్సరం మనకు పాఠాలు నేర్పినది:

మన శ్రమ, పట్టుదల మరియు సహనంతో సాధించిన విజయాలు గుర్తు చేసుకోవాలి.

ఎదురైన సవాళ్లు మనకు కొత్త పరిష్కార మార్గాలను చూపించాయి.

ప్రతి అనుభవం మన ఎదుగుదలకు కొత్త జ్ఞానాన్ని జోడించింది.

2025 సంవత్సరాన్ని ఎలా స్వాగతించాలి?

గతంలో చేసిన పొరపాట్లు మన విజయానికి పాఠాలు అవ్వాలి.

భవిష్యత్తు లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని వాటిని సాధించడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలి.మన కుటుంబం, స్నేహితులు మరియు సమాజంతో మరింత బలమైన బంధాలను కొనసాగించాలి.

ఆరోగ్యం, ఆనందం మరియు మనసుకు శాంతి అనే మూడు మూలస్థంభాలను కాపాడుకోవాలి.

ఈ సంవత్సరం ముగింపు మనకు ఆత్మవిశ్లేషణ చేయడానికి, కృతజ్ఞతతో మన విజయాలను గుర్తు చేసుకోవడానికి, మరియు కొత్త ఆశయాలతో ముందుకు సాగడానికి అవకాశం ఇస్తుంది.

మన అందరికీ 2025 సంవత్సరం శుభతరంగా సాఫల్యంగా మరియు సంతోషంతో ఉండాలని అందరికీ నా హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు!

మీ . బావోజు సిద్దేశ్వర చారి
సోషల్ మీడియా కన్వీనర్
మహేశ్వరం నియోజకవర్గం
మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన డివిజన్ నాయకులు



**సత్యమేవ జయతే -కుత్బుల్లాపూర్** నూతన సంవత్సర సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన డివిజన్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళ నాయకురాళ్లు, ఐ ఎన్ టి యు సి నాయకులు, మైనారిటీ నాయకులు.

అనంతరం హన్మంతన్న మాట్లాడుతు నియోజకవర్గ ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. నియోజకవర్గ ప్రజలు, అందరికి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు.

**సత్యమేవ జయతే**

ఇన్నేండ్లూ ఇంగ్లిష్ క్యాలెండర్ ప్రకారం పుట్టినరోజులు జరుపుకొని..
స్కూల్లో ఆ క్యాలెండర్ ప్రకారమే చేరి, సదువుకుని, పరీక్షలు రాసి..
ఆ క్యాలెండర్ ప్రకారమే ఉద్యోగంలో చేరి, ప్రతినెలా జీతాన్ని, ఇంక్రిమెంట్లను తీసుకొని..
ఆ క్యాలెండర్ ప్రకారమే ఆదివారాలు, వీకెండ్లూ సెలవులు ఎంజాయ్ చేసి..
ఆ క్యాలెండర్ ప్రకారమే రిటైరై..
ఆ క్యాలెండర్ ప్రకారమే ప్రతి నెలా ఒకటో తారీఖున ఫించను తీసుకుంటూ..
ఇంట్లో ఇంగ్లిష్ క్యాలెండర్ పెట్టుకుని జనాలకు మాత్రం జనవరి ఫస్ట్ మన పండగ కాదు అంటూ ఉద్బోధలు చేసే గురువులు తెలుసుకోవాల్సింది ఏమంటే..
దేన్నైతే మన సంస్కృతి.. మన సంస్కృతి అని గంగవెర్రులెత్తుతున్నామో..
ఆ సంస్కృతిని ఎన్ని సందర్భాలలో ఎన్ని విధాలుగా, ఎంత కన్వీనియంట్ గా మనం ఉల్లంఘిస్తున్నామూ అన్నది.
ఒక చర్చిలు మాత్రమే కాదు.
జనవరి ఫస్ట్ న ప్రతి ఆలయం కిటకిటలాడే జనసందోహంతో నిండి ఉండేది చూసయినా..
ఏ వేడుకకైనా, సంబరాలకైనా వ్యక్తి ఆనందం సంతోషం తృప్తి.. ఇవే మూలమన్న విషయం తెలుసుకోవాలి కదా.
క్యాలెండర్ లో పేజీలు మారడం వెనక ఏ ప్రత్యేకతా లేదు.
ఉన్నదల్లా మన మనస్సుల్లోనే.
"ఏ దేశ సంస్కృతీ ఏనాడూ కాదొక స్థిర బిందువు.
అది నైక నదీనదాలు అదృశ్యంగా కలిసిన అంతఃసింధువు'
అని మహాకవి ఏనాడో చెప్పలేదూ?
మనుషుల్ని కాస్త వేడుకలు చేసుకోనివ్వండి చాందసులారా.
ఈ నరకప్రాయమైన వ్యవస్థలో చివరికి వాళ్లకు మిగిలినవి అవే కదా.

–మీ శ్రేయోభిలాషి

# జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలి

- టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి
- ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు
కేక్ కట్ చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు



**సత్యమేవ జయతే-ఖమ్మం జనవరి1:** కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. నూతన సంవత్సరం -2025 ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కేక్ కట్ చేసి జర్నలిస్టులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి పాల్గొని మాట్లాడారు. జర్నలిజంలో నూతన వరవడిని సృష్టిస్తూ ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం వాయిస్ ఆఫ్ వర్డ్స్ స్టాఫ్ రిపోర్టర్ అర్వపల్లి నగేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ సెక్రెటరీ కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, వంగూరి ఈశ్వరి, అంతోటి శ్రీనివాస్, మెట్రో శీలం వెంకటేశ్వరరెడ్డి, పొన్నెబోయిన పానకాలరావు, వుల్లోజి రమేష్, పులి శ్రీను, గోవింద్, ఆశయం రోసిరెడ్డి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, మందుల వెంకటేశ్వర్లు, ఉపేందర్, సికె న్యూస్ ఉపేందర్, యాదగిరి, పిలి వెంకటేశ్వర్లు, స్టార్ శ్రీను, నారాయణరావు పాల్గొన్నారు.

## కరీంనగర్ రూరల్ డివిజన్ నూతన ఏసీపీ గా ఏ.ఎస్.పి. శుభం ప్రకాష్. ఐపీఎస్, బాధ్యతల స్వీకరణ.



**సత్యమేవ జయతే -కరీంనగర్** కరీంనగర్ కమిషనరేట్ లోని రూరల్ డివిజన్ ఏసీపీ గా, ఏ.ఎస్.పి. శుభం ప్రకాష్. ఐపీఎస్. బుధవారంనాడు బాధ్యతలు స్వీకరించారు. మహారాష్ట్ర, వార్ధ జిల్లా కి చెందిన శుభం ప్రకాష్ ఐ.ఐ.టి. ఖరగ్ పూర్ నుండి కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఇంజనీరింగ్ పట్టా పొందారు. 2022 బ్యాచ్ తెలంగాణ క్యాడర్ ఐపీఎస్ గా ఎంపికయ్యారు. ప్రస్తుతం గ్రేహౌండ్స్ నందు అస్సాల్ట్ కమాండర్ గా విధులు నిర్వహించిన ఆయన గడిచిన సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఐపీఎస్ లకు కేటాయించిన పోస్టింగుల్లో కరీంనగర్ రూరల్ ఏసీపీ గా కేటాయించబడ్డారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఏ.ఎస్.పి., కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని ఎస్ .హెచ్ . ఓ. లు మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్లతో సమావేశమయ్యారు. పరిధిలో జరిగే నేరాలపై చర్చించారు.ంవత్సరంలో జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. నూతన సంవత్సరం -2025 ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కేక్ కట్ చేసి జర్నలిస్టులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి పాల్గొని మాట్లాడారు. జర్నలిజంలో నూతన వరవడిని సృష్టిస్తూ ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం వాయిస్ ఆఫ్ వర్డ్స్ స్టాఫ్ రిపోర్టర్ అర్వపల్లి నగేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ సెక్రెటరీ కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, వంగూరి ఈశ్వరి, అంతోటి శ్రీనివాస్, మెట్రో శీలం వెంకటేశ్వరరెడ్డి, పొన్నెబోయిన పానకాలరావు, వుల్లోజి రమేష్, పులి శ్రీను, గోవింద్, ఆశయం రోసిరెడ్డి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, మందుల వెంకటేశ్వర్లు, ఉపేందర్, సికె న్యూస్ ఉపేందర్, యాదగిరి, పిలి వెంకటేశ్వర్లు, స్టార్ శ్రీను, నారాయణరావు పాల్గొన్నారు.

## ఫైనాన్స్ వేధింపులతో యువకుడి మృతి



**సత్యమేవ జయతే - హనుమకొండ** ఫైనాన్స్ వేధింపులతో యువకుడు మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఆకునూరి రాకేశ్(24) ఆర్మాన్ ఫైనాన్స్ కంపెనీలో రూ.75 వేల అప్పు తీసుకున్నాడు. ఇందుకు నెలకు రూ. 4,350 చొప్పున 24నెలలు చెల్లించాల్సి ఉంటుంది. నాలుగు నెలలుగా కిస్తీ చెల్లించలేదు.ఫైనాన్స్ సిబ్బంది డబ్బుల కోసం ఇంటికి వచ్చి ఇబ్బందులకు గురిచేశారు. దీంతో మానసిక ఒత్తిడికి గురైన రాకేష్కు మంగళవారం గుండెపోటు రావడంతో చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఫైనాన్స్ వేధింపులు తట్టుకోలేకనే తన భర్త మృతి చెందినట్లు మృతుడి భార్య వైష్ణవి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. రాకేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి దర్శనానికి పోటెత్తిన భక్తులు ...



**సత్యమేవ జయతే - హైదరాబాద్** న్యూ ఇయర్ సందర్భంగా 31 డిసెంబర్ నైట్.. డీజే సప్పుల్లతో మహానగర పరిసర ప్రాంతాలు మార్మోగాయి. అయితే జనవరి 1 తెల్లవారు జాము నుంచే..నగరం వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన ఆలయాల్లో భక్తుల తాకిడి భారీగా పెరిగిపోయింది. కొత్త సంవత్సరం మొదటిరోజు హైదరాబాద్, సమీప జిల్లాలైన మేడ్చల్-మల్కాజ్గిరి, రంగారెడ్డిలో అన్ని వర్గాల ప్రజలతో స్థానిక దేవాలయాలు కిక్కిరిసి పోయాయి. ఈ క్రమంలోనే నగరం నడిబొడ్డున ఉన్న బిర్లా మందిర్ కు కూడా భక్తులు పొటెత్తారు. నగర వ్యాప్తంగా ఉన్న ప్రజలు నూతన సంవత్సరం వేళ.. కుటుంబ సభ్యులతో స్వామివారి దర్శనానికి రావడంతో బిర్లా మందిర్ జనసంద్రోహం గా మారిపోయింది. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియా లో వైరల్ గా మారాయి. ఇదిలా ఉంటే నగర వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాల్లో ఇదే పరిస్థితి నెలకొనగా ప్రధాన ఆలయాలు అయిన చిల్కూర్ బాలాజీ టెంపుల్, టిటిడి శ్రీ వేంకటేశ్వర టెంపుల్, హిమాయత్నగర్, జూబ్లీహిల్స్ పెద్దమ్మ టెంపుల్, సికింద్రాబాద్, హైదరాబాదులోని ఇస్కాన్ దేవాలయాలు, బంజారాహిల్స్లోని హరే కృష్ణ దేవాలయం, జగన్నాథ స్వామి ఆలయం, శ్రీ కనకదుర్గా నాగలక్ష్మి ఆలయాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

## సదాశివపేట్ లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో మాజి మంత్రితన్నీరు హరీష్ రావు



**సత్యమేవ జయతే -సదాశివపేట్** సదాశివపేట్ లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో మాజి మంత్రితన్నీరు హరీష్ రావు ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. చింత గోపాల్ 29 వ ఇరుముడి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషం. అయ్యప్ప స్వాములకు, భక్తులకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈరోజు ఇక్కడ పూజలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. అయ్యప్ప స్వామి చాలా మహిమగల స్వామి. ఆయన దీవెనలు పొందని వారు ఉండరు. చాలా నిష్టతో దీక్ష చేస్తున్న స్వాములందరికీ శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

## చర్చి లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**సత్యమేవ జయతే - కొండాపూర్** కొండాపూర్ మండల సైదాపూర్ గ్రామం సిఎస్ఐ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ అనిల్ పాస్టర్, మాజీ సర్పంచ్ రామ గౌడ్ మాజీ, ఉపసర్పంచ్ కిషన్ నాయక్, సిఎస్ఐ చర్చ్ కమిటీ మెంబర్ మంగళవారం మైపాల్, కిష్టాపార్, మాల శివయ్య, మంగళవారం ప్రవీణ్, తలారి శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ రాజు, రత్నయ్య, యేసయ్య, చంద్రయ్య, సామేలు, మల్లేశం, దశరథ్, ప్రేమ్ సాగర్, నర్సింలు, అనిల్, తలారి సమేల్, ఆంజనేయులు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రక్షణ వ్యవస్థకు కీలకంగా 2024.. నయా ఆయుధాల ప్రవేశం



: ఆస్పత్రి నుంచి వినోద్ కాంబ్లీ డిశ్చార్జ్.. వీడియో వైరల్.. అభిమానుల్లో తగ్గని ఆందోళన
క్రికెట్ అభిమానులకు ఒక గుడ్ న్యూస్. అనారోగ్యంతో గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న టీమిండియా మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ డిశ్చార్జ్ అయ్యాడు. దీనికి సంబంధించి వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. ఇందులో కాంబ్లీని చూసి క్రికెట్ అభిమానులు హ్యాపీగా ఫీలవుతున్నారు.భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆరోగ్యం క్షీణించడంతో కొన్ని రోజుల క్రితం ఆస్పత్రిలో చేరారు. థానే లోని ఆకృతి హాస్పిటల్ లో చికిత్స తీసుకున్నాడు. మూత్రపిండాల సమస్యలకు తోడు మెదడులో రక్తం గడ్డకట్టడంతో కాంబ్లీ పరిస్థితి క్షీణించింది. ప్రత్యేక వైద్య బృందం అతనికి చికిత్స అందజేయడంతో అతని ఆరోగ్యం కుదుట పడింది. దీంతో నూతన సంవత్సరం మొదటి రోజున కాంబ్లీ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఇప్పటికీ వినోద్ కాంబ్లీ సరిగ్గా నడవలేకపోతున్నాడని ఈ వీడియోలో స్పష్టంగా తెలుస్తోంది. కొందరు అతని చేయి పట్టుకుని కారులో ఎక్కించడం ఈ వీడియోలో కనిపిస్తోంది . కారులో కూర్చున్న తర్వాత నవ్వుతూ అందరికీ కృతజ్ఞతలు తెలిపాడీ టీమిండియా మాజీ క్రికెటర్. ' మద్యం, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కాంబ్లీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏదైనా వ్యసనం మీ జీవితాన్ని నాశనం చేస్తుందన్నాడు.కాగా డిశ్చార్జ్ సమయంలో వినోద్ కాంబ్లీ టీమ్ ఇండియా జెర్సీని ధరించాడు. అలాగే అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపాడు. కాంబ్లీ జెర్సీపై 18 నంబర్ రాసి ఉంది. ప్రస్తుతం టీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లీ జెర్సీ నంబర్ కూడా 18 నే. అయితే కొంతకాలంగా వినోద్ కాంబ్లీ ఈ జెర్సీ నంబర్‌తోనే ఎక్కువగా కనిపిస్తున్నాడు. వినోద్ కాంబ్లీ భారత్ తరఫున వన్డే, టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. 1991లో టీమిండియా తరఫున అతను వన్డేల్లో అరంగేట్రం చేశాడు. చివరి వన్డే మ్యాచ్ 2000లో ఆడాడు. టెస్టుల్లో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన ఆటగాడిగా వినోద్ కాంబ్లిన్ నిలిచాడు. చిన్న వయసులోనే డబుల్ సెంచరీ చేసిన ఘనత కూడా అందుకున్నాడు. అయితే ఆ తర్వాత ఫామ్ కోల్పోయి జట్టు నుంచి ఉద్వాసనకు గురయ్యాడు.
2024 డిసెంబర్‌లో వినోద్ కాంబ్లీ ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించింది. దీంతో వెంటనే ఆస్పత్రిలో చేర్చాల్సి వచ్చింది. పైగా, అతని ఆర్థిక పరిస్థితిని చూసి హాస్పిటల్ యాజమాన్యం అతనికి ఉచితంగా చికిత్స చేయాలని నిర్ణయించుకున్నారు. వినోద్ కాంబ్లీ డిశ్చార్జ్ అయినప్పటికీ, అతని పరిస్థితి బాగా లేదని తెలుస్తోంది. రానున్న కాలంలో వినోద్ కాంబ్లీ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని క్రికెట్ ప్రేమికులు అంటున్నారు.

## 2025లో ఇస్రో చేపట్టనున్న మేజర్ ప్రాజెక్ట్స్ ఇవే.. భారీ ప్రయోగాలకు ప్రణాళికలు సిద్ధం



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 2024లో కీలక ప్రయోగాలను చేపట్టగా నూతన సంవత్సరానికి భారీ టార్గెట్‌నే ఎంచుకుంది. చంద్రయాన్‌తో ప్రపంచ దేశాలు భారత్ వైపు చూసేలా చేసిన ఇస్రో శాస్త్ర వేత్తలు 2024లో కీలక ప్రయోగాలు చేపట్టింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పది భారీ ప్రయోగాలు వరకు చేపట్టింది.రానున్న 2025 ఏడాదికి సంబంధించి ఇస్రో చేపట్టనున్న ప్రాజెక్టుల వివరాలు ఇప్పటికే కేంద్ర మంత్రి పార్లమెంట్‌లో అధికారికంగా ప్రకటించారు. తాజగా ఇస్రో చైర్మన్ సోమనాథ్ కూడా చెప్పుకొచ్చారు. తాజా ప్రకటనతో అందరి చూపు ఇస్రో వైపు చూసేలా చేసింది. 2025లో ఇస్రో చేపట్టనున్న పది ప్రయోగాలపై ఇస్రో శాస్త్ర వేత్తల నుంచి కూడా ఇప్పటికే ఒక స్పష్టత వచ్చింది. ఇస్రో చేపట్టనున్న పది ప్రయోగాల్లో నాలుగు  కాగా, మరో నాలుగు మార్క్ 3 మూడు ప్రయోగాలు చేపట్టనుంది. అయితే అందులో ఆమెరికాకు చెందిన నాసా వారి ప్రయోగంను నాసా ఇస్రో కలిసి సంయుక్తంగా మిషన్ చేపట్టనున్నారు. 2023లో చంద్రయాన్-3, ఆదిత్య-ఎల్1 మిషన్ల విజయాల తర్వాత 2024లో స్వదేశీ రాకెట్లతో 10 ప్రయోగాలతో సహా 16 ప్రధాన అంతరిక్ష ప్రయోగాలను ఇస్రో చేపట్టింది. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి పార్లమెంట్‌లో ఇస్రో కొత్త ప్రాజెక్టుల వివరాలు తెలిపారు. %బాఎవీ%3 ద్వారా కమర్షియల్ లాంచ్ చేపట్టనుంది. ఈ ప్రయోగంతో పాటు %బూబాం% ప్రయోగాల ద్వారా 60కి పైగా విదేశాలకు చెందిన ఉపగ్రహాలను స్పేస్‌లోకి పంపనుంది ఇస్రో.. అలాగే %బూబాం% డెవలప్మెంట్ లాంచ్ కూడా విజయవంతంగా జరిపింది. %బూబాం% అంటే స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ఇస్రో సొంతంగా రూపొందించిన చిన్న తరహా రాకెట్.. అది అతి తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో జరిపే అవకాశం ఉన్న వాహక నౌక.. కమర్షియల్‌గా మరిన్ని ప్రయోగాలకు ఇది దోహదం చేస్తుంది. ఇప్పటికే రెండు టెస్ట్ లాంచ్‌లు చేపట్టగా మరింత సాంకేతికతో మరోసారి 2024లో %బూబాం% డెవలప్మెంట్ లాంచ్ జరిపింది. ఇవి అంతిమంగా తక్కువ-భూ కక్ష్య ఉపగ్రహ ప్రయోగాల కోసం ప్రైవేట్ సెక్టార్ ద్వారా ఈ తరహా రాకెట్ ప్రయోగాలను జరపాలని ఇస్రో యోచిస్తోంది.గగన్‌యాన్ ప్రాజెక్ట్ కింద రెండు మానవరహిత మిషన్లు మానవ-రేటెడ్ లాంచ్ వెహికల్‌ను ప్రయోగించనుంది. 2025లో పూర్తి స్థాయి ప్రయోగం జరగనుంది. వ్యోమగాములు ప్రయాణించే క్రూ మాడ్యూల్ భద్రత కోసం ప్రయోగాత్మక ప్రయోగాలను 2025లో పూర్తి చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. 2025 ఏడాదిలో భారత్ మానవ రహిత అంతరిక్ష ప్రయోగానికి ఇది కీలకంగా మారనుంది. గగన్‌యాన్ మిషన్‌కి సంబంధించి వ్యోమగాములు శిక్షణ పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నట్లు ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికే ప్రకటించారు. 2025లో జరిగే ప్రయోగం కోసం అన్ని విధాలా సిద్ధం చేశారు. గగన్‌యాన్ క్రూ ఎస్కేప్ సిస్టమ్‌ను వివిధ అబార్ట్ పరిస్థితులలో ఉపయోగించేందుకు జాగ్రత్తలు కూడా తీసుకుంటున్నారు. అలాగే వాతావరణ అధ్యయనం కోసం శాటిలైట్, నావిగేషన్ శాటిలైట్ అలాగే నాసా-ఇస్రో సింథటిక్ ఎపర్చర్ రాడార్ ఉపగ్రహాన్ని కూడా ప్రయోగించనున్నారు.ఏది ఏమైనా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో వరుస రాకెట్ ప్రయోగ విజయాలతో ముందుకు దూసుకు వెళుతూ యావత్ ప్రపంచ దేశాలు సైతం ఇస్రోవైపు చూసేలా ఇస్రో వరుస రాకెట్ ప్రయోగాలు చేపట్టి ఎన్నో విజయాలు చేజిక్కించుకుంటుంది. ఈ నేపథ్యంలోనే 2024 సంవత్సరంలో ఇస్రో దాదాపుగా 10 రాకెట్ ప్రయోగాలను చేపట్టి దాదాపు అన్ని ప్రయోగాలు విజయం కైవసం చేసుకుంది. అందులో భాగంగానే 2024 జనవరి మొదటి రోజున పీఎస్ఎల్వీ %ఇ%58 రాకెట్ ప్రయోగాన్ని చేపట్టి విజయం సాధించి దీని ద్వారా ఎక్స్పో సాటిలైట్‌ను అంతరిక్షంలో ప్రవేశపెట్టి 2024వ సంవత్సరానికి విజయం సాధించి బోనీ కొట్టింది. ఆ తదుపరి ఫిబ్రవరి 17న జీఎస్ఎల్వీ ఎఫ్ 14, ఆగస్టు 16న ఎస్ఎస్ఎల్వీడీ త్రీ, అదేవిధంగా నవంబర్ 19న జీ సాటు %చీ%2, డిసెంబర్ 5న పీఎస్ఎల్వీ సీ 59 రాకెట్ ప్రయోగం ద్వారా ప్రోబాత్రి ఉపగ్రహాన్ని విజయవంతంగా నింగిలోకి ప్రవేశపెట్టింది. అంతేకాకుండా ఈ ఏడాది డిసెంబర్ 30వ తారీఖున రాకెట్ ప్రయోగం ద్వారా స్పేడాక్స్ అనే జంట ఉపగ్రహాలను సరికొత్త తరహా ఆర్బిట్లోకి ప్రవేశపెట్టేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సన్నహాలు చేస్తున్నారు. అదేవిధంగా 2025 సంవత్సరంలో కూడా ఇస్రో మరెన్నో కీలకమైన రాకెట్ ప్రయోగాలను చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే గగనయాన్ 1, 2, 3, 4 మానవ సహిత ప్రయోగాలు చేపట్టేందుకు ఇస్రో అహర్నిశలు శ్రమిస్తూ ఉంది. ఆ తదుపరి 2025లోనే మరో జీఎస్ఎల్వీ ఎఫ్ 15, పీఎస్ఎల్వీ సీ 61, జీఎస్ఎల్వీసీ ..16, 63 ,జిఎస్ఎల్వీఎఫ్ 17 లాంటి భారీ రాకెట్ ప్రయోగాలు చేపట్టేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు ఒక ప్రణాళికను తయారుచేసి ఈ తరహా రాకెట్ ప్రయోగాలు చేసి 2024 సంవత్సరంలో ఎన్ని విజయాలు సాదించారో దానికి రెట్టింపుగా 2025 సంవత్సరంలో కూడా వరుస రాకెట్ ప్రయోగాలు చేపట్టి వరుస విజయాలను కైవసం చేసేందుకు ఇస్రో ఒక ప్రణాళికను సిద్ధం చేసి ముందుకు వెళుతుంది.

## కొత్త ఏడాది ఐటీ నియామకాల్లో 20 శాతం వృద్ధి.. ఈ స్కిల్స్‌కి ఫుల్ డిమాండ్!



: కొత్త ఏడాది ఐటీ నియామకాల్లో 20 శాతం వృద్ధి.. ఈ స్కిల్స్‌కి ఫుల్ డిమాండ్!
భారత్ ఐటీ మార్కెట్ కొత్త ఏడాది శుభ సూచకంగా ఉంది. కోవిడ్ సంక్షోభంలో కుదేలైన ఐటీ రంగం ఇప్పుడిప్పుడే పుంజుకుంటుంది. 2025లో ఐటీ సెక్టార్ మరింత అభివృద్ధి చెందుతుందని నివేదికలు చెబుతున్నాయి. ఇక నియామకాలు కూడా 20 శాతం పెరిగే కొత్త ఏడాది ఐటీ రంగానికి కలిసొచ్చేలా ఉంది. ఐటీ ఉద్యోగ నియామకాల్లో దాదాపు 20 శాతం వృద్ధి కనిపించే అవకాశం ఉందని హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్‌ఆర్) ప్లాట్‌ఫామ్ ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ మంగళవారం (డిసెంబర్ 31) తెలిపింది. 2024 ఏడాది మొత్తం ఒక్కసారి కలియజూస్తే.. వేగవంతమైన డిజిటల్ పరివర్తన, అభివృద్ధి చెందుతున్న టెక్ ఉద్యోగ ప్రొఫైల్‌ను గమనించవచ్చు. దీని ప్రభావంతో ఐటీ ఉద్యోగాలకు డిమాండ్ భారీగా పెరిగింది. దీంతో 2025లో కొత్త ఉపాధి అవకాశాలలో ఇంటియన్ %×ు%, టెక్ ఎకోసిస్టంలో 17 శాతం వృద్ధి ఖాయం అని ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ నివేదిక వెల్లడించింది.ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ సీఈఓ, ఐటీ స్టాఫింగ్ సునీల్ నెహ్రా మాట్లాడుతూ.. కోవిడ్ సంక్షోభం తర్వాత ఐటీ రంగం తిరిగి ఊపందుకుంది. 2025లో మరింత వృద్ధి కొనసాగుతుంది. అదే సమయంలో అప్లికేషన్ డెవలపర్‌లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, %ణవజూజూం% ఇంజనీర్లు,  సైబర్ వంటి ప్రొఫైల్‌లలో సగటున 20 శాతం పెరుగుదల ఖాయమని తెలిపారు. దీనితోపాటు 2024లో ట్రెండ్ సృష్టించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) 2025లో మరింత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని నెహ్రా పేర్కొన్నారు.ఈ రంగంలో డేటా అనలిస్ట్‌లు, డేటా ఇంజనీర్లు, డేటా సైంటిస్టులు వంటి ఇతర ప్రొఫైల్స్‌కు అధిక డిమాండ్ రానుంది. 2028 నాటికి ఒక్క %+వఅ-ూ×% ఇండస్ట్రీలోనే ఏకంగా 10 లక్షల కొత్త ఉద్యోగావకాశాలు సృష్టిస్తుందని ఆయన అంచనా వేశారు. జెనరేటివ్ %ూ×% ఇంజనీర్, అల్గారిథమ్ ఇంజనీర్, %ూ×% సెక్యూరిటీ స్పెషలిస్ట్ వంటి %+వఅ-ూ×% జాబ్స్‌కు వేతనాలు గతేడాది కంటే భారీగా పెరుగుతాయని పేర్కొన్నారు. ఇది దేశ జీడీపీలో 25-30 శాతం పెరుగుదలను సూచిస్తుంది.వ్యాపారాలు విస్తరించేక్రమంలో నియామకాల్లో పెరుగుదల, కొత్త ప్రాజెక్ట్‌లకు కలిసిరావడంతోపాటు డిజిటల్ మౌలిక సదుపాయాలను సైతం మెరుగుపరుస్తుంది. ఇది సాంకేతిక పురోగతికి అనుగుణంగా ఉంటుంది. ఉదాహరణకు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ (%+జజ%లు) వంటి కంపెనీలు 2018-19, 2023-24 మధ్య 6 లక్షల ఉద్యోగాలను సృష్టించాయి. 2030 నాటికి ఈ కంపెనీలు 2.5 నుంచి 2.8 మిలియన్ల మందికి ఉపాధి కల్పించనున్నాయి. అలాగే %దీఖీ×%, టెలికాం వంటి ఇతర నాన్-టెక్ సెక్టార్‌లు కూడా 2025లో %×ు%/టెక్ నిపుణులను పెంచుకునే అవకాశం ఉంది. అయితే 2025లో ఐటీ ల్యాండ్‌స్కేప్‌లో పటిష్టమైన శ్రామికశక్తిని పెంపొందించడానికి టెక్ అప్‌స్కిల్లింగ్‌పై దృష్టి సారించాం. మెజారిటీ పెద్ద సంస్థలు, మధ్యస్థ కంపెనీలు తమ నైపుణ్య బడ్జెట్‌లను సగటున 15-20 శాతం పెంచుతాయని భావిస్తున్నట్లు నెహ్రా చెప్పారు. రానున్న కొత్త నియామకాలను అందిపుచ్చుకోవడానికి యువత తమ స్కిల్స్ అప్‌గ్రేడ్ చేసుకుంటారు. దీంతో ఐటీ గిగ్ ఆర్థిక వ్యవస్థ మూడు రెట్లు వృద్ధి చెందుతుందని, 2030 నాటికి 24 మిలియన్ల మందికి ఉపాధి కల్పిస్తుందని మిశ్రా అంచనా వేశారు. ఈ డిమాండ్ టైర్ 1, టైర్ 2 నగరాల మధ్య 1:1 నిష్పత్తిలో ఉంటుందని చెప్పారు.

## ప్రపంచ వ్యాప్తంగా భారతీయ కాఫీకి పెరుగ్నున్న ఆదరణ.. ఫస్ట్ టైమ్ దాటేసిన బెంచ్ మార్క్!

2024లో గ్లోబల్ ధరల పెరుగుదల ట్రెండ్ భారతీయ కాఫీ రంగం ఎక్కువగా లాభపడింది. ప్రధానంగా బ్రెజిల్, వియత్నాం వంటి పెద్ద ఉత్పత్తిదారుల నుండి పరిమిత సరఫరా కారణంగా భారతీయ కాఫీకి డిమాండ్ పెరిగింది. అక్కడ అనిశ్చిత వాతావరణం ఉత్పత్తిని బాగా ప్రభావితం చేసింది. దీని వల్ల భారత్ లాభపడింది. ఇప్పుడు ఈ ట్రెండ్ కొత్త సంవత్సరంలో కొనసాగుతుందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.%సాంప్రదాయకంగా టీ ఎగుమతిదారు, భారతదేశం గ్లోబల్ కాఫీ ఎగుమతి మార్కెట్లోకి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నవంబర్ వరకు మొత్తం ఎగుమతులతో మొదటి సారిగా ఒక బిలియన్ డాలర్ల మార్కును దాటింది. ఇందుకు సంబంధించి సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (%జవీ×జు%) తాజా గణాంకాలు విడుదల చేసింది. భారతీయ కాఫీకి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతోంది. విదేశాల్లో ఇక్కడ అనిశ్చిత వాతావరణం ఉత్పత్తిని బాగా ప్రభావితం చేసింది. దీని వల్ల భారత్ లాభపడింది. ఇక ట్రెండ్ కొత్త సంవత్సరంలో కొనసాగుతుందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.



2020లో ప్రపంచ ఉత్పత్తిలో 3% వాటాతో ఉన్న భారతదేశం.. ప్రస్తుతం టాప్ 10 కాఫీ ఉత్పత్తి దేశాలలో ఒకటిగా నిలిచింది. 2022లో భారతీయ కాఫీ మార్కెట్ విలువ 478 మిలియన్ డాలర్లు, 2024-2033లో 9.87% %జూ+=%తో 2032 నాటికి 1,227.47 మిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ప్రపంచ ఉత్పత్తిలో 40 శాతానికి పైగా వాటా కలిగిన రోబస్టా కాఫీ ధరలు పెరగడం, అలాగే యూరోపియన్ యూనియన్ కొత్త అటవీ నిర్మూలన నియంత్ర చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే అంతకుమముందే నిల్వ ఉంచినడం వల్ల కాఫీ ధర పెరగడంతోపాటు అనేక ఇతర అంశాలు కూడా ఈ వృద్ధికి కారణమయ్యాయి.2022 ఆర్థిక సంవత్సరంలో ప్రపంచ ఉత్పత్తిలో 6% వాటాతో 2021-22లో భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద కాఫీ ఎగుమతిదారుగా అవతరించింది. 2023 నాటికి భారతీయ కాఫీ ఎగుమతుల విలువ 1.12 బిలియన్ డాలర్లు. 2023 సంవత్సరానికి కాఫీ ఎగుమతులు 2022 సంవత్సరానికి కంటే ఎక్కువగా ఉన్నాయి. ఇక ఈ ఏడాది వాణిజ్య మంత్రిత్వ శాఖ నిర్దేశించిన 1.08 బిలియన్ డాలర్ల లక్ష్యాన్ని అధిగమించాయి. ఇక భారతదేశంలో అత్యధికంగా కాఫీ ఉత్పత్తి చేసే రాష్ట్రం కర్ణాటక. ఇది దేశంలోని కాఫీ ఉత్పత్తిలో 71% వాటాను కలిగి ఉంది. భారతదేశంలోని కాఫీలో 33% కర్ణాటకలోని కొడగు జిల్లా మాత్రమే ఉత్పత్తి చేస్తుంది. భారతదేశంలోని కాఫీలో 21% ఉత్పత్తి చేసే కేరళ తర్వాత అత్యధిక కాఫీ ఉత్పత్తి చేసే రాష్ట్రం. దేశంలో ఉత్పత్తి అవుతున్న మొత్తం కాఫీలో కర్ణాటక, కేరళ కలిసి 90% ఉత్పత్తి చేస్తాయి. తమిళనాడు 5% ఉత్పత్తి చేస్తూ భారతదేశంలో మూడవ అతిపెద్ద కాఫీ ఉత్పత్తి రాష్ట్రంగా ఉంది. ఇవి కాకుండా, ఈశాన్య భారతదేశం, ఒడిశా మరియు ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాఫీని పండిస్తున్నారు.దేశంలో మారుతున్న అభిరుచులు, ప్రాధాన్యతలు, మారుతున్న ప్రజల జీవనశైలి కాఫీకి డిమాండ్ పెరుగుతోంది. దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న కాఫీ చెయిన్‌లు, కేఫ్‌లతో సహా అనేక కారణాల వల్ల భారతదేశంలో కాఫీకి డిమాండ్ పెరుగుతోంది. భారతీయ రిటైల్ కాఫీ మార్కెట్ గత రెండేళ్లలో సుమారుగా 20% వృద్ధిని సాధించింది. రాబోయే కొన్ని సంవత్సరాల్లో మార్కెట్ ఏటా 20% కంటే ఎక్కువ వృద్ధి చెందుతుందని అంచనా. దేశంలో ఇన్‌స్టంట్ కాఫీ పెరుగుతున్న ట్రెండ్ కూడా దేశీయంగా కాఫీ వినియోగంలో వృద్ధిని పెంచింది. కాఫీ వినియోగం పెరగడం కేవలం మెట్రో నగరాలకే పరిమితం కావడంలేదు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా కాఫీ తాగే వారి సంఖ్య పెరుగుతోంది.

# పాముకు పాలు పోస్తే ఇంతే మరి.. 19 మంది పాక్ సైనికులను చంపి.. 17 ఆర్మీ పోస్టులను స్వాధీనం చేసుకున్న తాలిబన్లు

పాకిస్తాన్ -ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డ్యూరాండ్ లైన్ దగ్గర బాంబుల మోత మోగుతోంది. పాకిస్తాన్ వైమానిక దాడులు చేసి 40కిపైగా ఆఫ్ఘన్ పోస్టులను స్వాధీనం చేసుకోగా.. తాలిబన్లు 19 మంది పాకిస్తాన్ సైనికులను చంపేసి 17 ఆర్మీ పోస్టులను స్వాధీనం చేసుకున్నారు

%ఖుఏఆర్ఖుఅ జం ఖుశ్రీఅఘ్ఖుఅ%: పాముకు పాలు పోస్తే ఇంతే మరి.. 19 మంది పాక్ సైనికులను చంపి.. 17 ఆర్మీ పోస్టులను స్వాధీనం చేసుకున్న తాలిబన్లుపాము విషం చిమ్ముతుంది.. అది దాని నేచర్ అని తెలిసి కూడా పెంచుకుంటే ఏమవుతుంది.. పెంచిన వారినే కాటేస్తుంది.. ఇదే విధంగా ఉంది ప్రస్తుతం మన దాయాది దేశం పాకిస్తాన్ పని. తాను పెంచి పోషించిన తాలిబన్లు తమపైనే కత్తులు దూస్తారని అసలు ఊచించి ఉండదు. ఆఫ్ఘనిస్తాన్ లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని పడగొట్టి తాలిబన్లు అధికారం చేపట్టినప్పుడు కూడా మొదటిగా ప్రభుత్వాన్ని గుర్తించింది పాకిస్తాన్.. అయితే ఇప్పుడు ఇరు దేశాల సంబంధాలు ఘోరంగా దెబ్బతిన్నాయి.పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్ కయ్యానికి కాలుదువ్వాయి. పాక్-ఆఫ్ఘన్ సరిహద్దురేఖ డ్యూరాండ్ దగ్గర రెండు దేశాలు పరస్పరం బాంబులతో విరుచుకుపడుతున్నాయి. పాకిస్తాన్.. రష్యా, అమెరికా స్టయిల్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై వైమానిక దాడులు చేసింది. ప్రతిగా తాలిబన్లు వారి ఓన్ స్టయిల్‌లో పాకిస్తాన్ భూభాగంలోకి చొచ్చుకొచ్చి దాడులు జరిపారు. కారుబాంబులతో పాక్ పోస్టులను పేల్చివేశారు.డిసెంబర్ 22 న తాలిబన్లకు మద్దతుగా ఉన్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్తాన్ సంస్థ వజీరిస్థాన్‌లో దాడి చేసింది. 16 మంది పాక్ సైనికులు చంపివేసింది. దీంతో ఆగ్రహించిన పాకిస్థాన్ డిసెంబర్ 24న ఆఫ్ఘనిస్థాన్‌లోని పక్తికా ప్రావిన్స్‌లో వైమానిక దాడులు చేసింది. ఆరు తాలిబన్ పోస్టులను ధ్వంసం చేసి 40





పోస్టులను స్వాధీనం చేసుకుంది. పాకిస్థాన్ వైమానిక దాడిలో 51 మంది చనిపోయారు. మృతిచెందినవారిలో 20 మంది తాలిబన్లతో పాటు శరణార్థులుగా ఉన్న చిన్నారులు, మహిళలు ఉన్నారు.

పాక్ దాడిపై మండిపడ్డ ఆఫ్ఘనిస్తాన్.. దక్షిణ వజీరిస్థాన్‌లోని పాకిస్తాన్ ఆర్మీ పోస్టును ధ్వంసం చేసింది. పాకిస్థాన్ ఆర్మీకి చెందిన 17 పోస్టులను తాలిబన్లు స్వాధీనం చేసుకుంది. వజీరిస్థాన్‌లోని పలు గ్రామాలను తాలిబన్లు ఆక్రమించుకున్నారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్థాన్ ఆర్మీ పోస్టును కారు బాంబుతో పేల్చివేశారు తాలిబన్లు. మొత్తం 19 మంది పాక్ సైనికులను హతమార్చారు. బలూచిస్థాన్‌లోని పాక్ ఆర్మీ పోస్టులపైనా ఎటాక్ చేశారు.పాకిస్తాన్‌కు చెందిన బలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్, తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్తాన్ సంస్థలు ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్లకు మద్దతు ప్రకటించాయి. పాక్ ప్రభుత్వాన్ని పడకొట్టి ఆ దేశంలో షరియా చట్టాన్ని అమలు చేయాలన్నదే తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ సంస్థ లక్ష్యం. ప్రత్యేక బలుచిస్తాన్ దేశాన్ని ఏర్పాటు చేయాలన్నది బలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ లక్ష్యం. ఆఫ్ఘన్ తాలిబన్లకు తోడు పాక్‌కు వ్యతిరేకంగా ఒకేసారి రెండు సంస్థలు విరుచుకుపడటం.. పాకిస్తాన్‌కు మింగుడు పడటంలేదు.

# హత్యకేసులో చైనా టీనేజర్‌కు జీవితఖైదు విధించిన కోర్టు...అసలేం జరిగిందంటే..



చైనాలో క్లాస్‌మేట్ మరణానికి కారణమైన ఇద్దరు టీనేజర్లకు కోర్టు శిక్ష విధిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. వారిలో ఒకరికి జీవితఖైదు విధించింది.ఈ కేసులో నిందితుల అసలు పేర్లు కాకుండా ఇంటిపేర్లు మాత్రమే బయటకు వచ్చాయి.చైనాలోని హెబీ ప్రావిన్సుకు చెందిన జాంగ్, లీ అనే ఇద్దరు టీనేజర్లను ఈ కేసులో దోషులుగా పేర్కొన్నారు.మార్చిలో నేరం చేసినప్పుడు వారి వయస్సు 13 ఏళ్లుగా గుర్తించారు.తమ క్లాస్‌మేట్ వాంగ్‌ను చంపి, అతని డబ్బును పంచుకోవాలని వారిద్దరూ పథకం పన్నారు. వాంగ్‌ను పారలాంటి ఆయుధంతో దాడి చేసి చంపిన తర్వాత, పాడుబడిన ఒక కూరగాయల తోటలో అతడిని పాతిపెట్టారని సోమవారం కోర్టు వెల్లడించింది.ఈ ఘటనలో వారు చాలా క్రూరమైన పద్ధతులను అనుసరించారని, వారు నేరం చేసిన పరిస్థితులు చాలా నీచమైనవని కోర్టు వ్యాఖ్యానించింది.నిందితులిద్దరిలో ఒకరికి జీవిత ఖైదు, మరొకరికి 12 ఏళ్ల కారాగార శిక్ష విధిస్తున్నట్లు తీర్పు వెలువరించింది.ఈ కేసు మొదటిసారి వెలుగులోకి వచ్చినప్పుడు ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు పెల్లుబికాయి.తోటి విద్యార్థుల్లో ముగ్గురు చాలా కాలం పాటు వాంగ్‌ను వేధించారని మార్చిలో వాంగ్ కుటుంబీకులు, వారి లాయర్ ఆరోపించారు.జాంగ్, లీ అనే ఇద్దరి కారణంగా వాంగ్ ఇబ్బందులు ఎదుర్కొన్నారని కోర్టు వ్యాఖ్యానించింది.ఈ ఘటనకు సంబంధించి 'మా' అనే విద్యార్థి పేరు కూడా వినిపించింది. అయితే, అతనికి ఎలాంటి క్రిమినల్ శిక్ష విధించలేదు.మార్చి 3వ తేదీన వాంగ్‌ను స్కూటర్ మీద కూరగాయల తోటకు జాంగ్ తీసుకొచ్చారు. మరో స్కూటర్ మీద లీ, మా ఆ ప్రాంతానికి చేరుకున్నారు. వాంగ్‌ను చంపడానికి జాంగ్ రచించిన ప్లాన్ గురించి 'మా' అనే విద్యార్థికి 'లీ' చెప్పారు.నలుగురు ఆ తోటకు చేరుకోగానే జాంగ్ ఒక పారతో వాంగ్‌ను చావబాదడం మొదలుపెట్టారు. లీ అతనికి సహాయపడ్డారు. వారిద్దరు దాడి చేయడం చూసిన మా అక్కడి నుంచి పారిపోయారు.జాంగ్, లీ కలిసి బాధితుడిని పాతిపెట్టారు. తరువాత జాంగ్, వాంగ్ ఫోన్‌ను తెరిచి వీచాట్ అకౌంట్‌లోని డబ్బును తన అకౌంట్‌తో పాటు లీ అకౌంట్‌కు పంపించాడు. ఫోన్‌లోని సిమ్ కార్డు తీసేసి దాన్ని ధ్వంసం చేయాలని 'మా'కు చెప్పాడు.తర్వాత లీ, మా, జాంగ్‌లను పోలీసులు విచారించారు. మా, పోలీసులను ఘటనాస్థలానికి తీసుకెళ్లాడు.ఈ నేరంలో ప్రధాన దోషి జాంగ్ అని కోర్టు తేల్చింది. వాంగ్‌ను హత్య చేయడానికి ప్లాన్ చేసిన జాంగ్ మిగతా ఇద్దరిని ఇందులోకి లాగాడని, వాంగ్ మరణానికి అతనే మూల కారణమని కోర్టు స్పష్టం చేసింది.

అదే సమయంలో లీ కూడా ఈ నేరంలో పాల్గొని, డబ్బు తీసుకున్నాడని కోర్టు తెలిపింది.నేరాలకు పాల్పడిన మైనర్లకు వర్తించే 'కరెక్షన్ అండ్ ఎడ్యుకేషన్' పద్ధతిని 'మా' అనుసరించాలని అధికారులు చెప్పారు.సోమవారం కోర్టు ఈ టీనేజర్లకు విధించిన శిక్ష పట్ల సోషల్ మీడియాలో ప్రశంసలు వచ్చాయి. కొంతమంది మాత్రం ఈ శిక్షలు చాలా తేలికైనవని వ్యాఖ్యానిస్తున్నారు."12 ఏళ్ల జైలు శిక్ష పడిన వ్యక్తి, విడుదలై బయటకు వచ్చే సమయానికి యువకుడిగానే ఉంటాడు. అతను బయటకు వచ్చి సమాజం మీద ప్రతీకారంతో రగిలిపోవద్దని ఆశిస్తున్నా" అని వీబోలో ఒకరు వ్యాఖ్యానించారు.మరికొందరు వాంగ్ మరణానికి సంతాపం తెలిపారు."ఒక పేరెంట్‌గా ఆ పిల్లాడిని తలుచుకొని బాధపడుతున్నా" అని ఒకరు రాయగా, "ఇది చాలా బాధాకరం" అని మరొకరు వీబోలో రాశారు.

# యెమెన్‌లో మరణ శిక్ష పడిన భారతీయ నర్సు నిమిషప్రియను రక్షించవచ్చా, బ్లడ్ మనీ అంటే ఏమిటి?

నిమిష ప్రియ ఓ భారతీయ నర్సు. యెమెన్‌లో తన వ్యాపార భాగస్వామిని చంపారనే ఆరోపణలపై ఆ దేశ సుప్రీం జ్యూడిషియల్ కౌన్సిల్ ఆమెకు మరణ శిక్ష విధించింది.యెమెన్ అధ్యక్షుడు రషద్ ముహమ్మద్ అల్-అలిమి కూడా ఈ మరణ శిక్షకు ఆమోదం తెలిపారు. ఆమె మరణ శిక్షకు ఆమోదం తెలపడంతో కోచిలో నివసిస్తున్న నిమిష కుటుంబం ఆందోళన చెందుతోంది.బాధిత కుటుంబంతో చర్చలు జరిపి, నిమిషను క్షమించమని కోరే అవకాశం ఉందని ఆమె తరఫున న్యాయవాది అన్నారు. యెమెన్ షరియా చట్టాన్ని అనుసరించే దేశం.ఫొటో క్యాప్షన్,బాధిత కుటుంబానికి బ్లడ్ మనీ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని నిమిషప్రియ న్యాయవాది చెబుతున్నారు."షరియా చట్టాన్ని అనుసరించే దేశాల్లో ఒకవేళ బాధిత కుటుంబం నుంచి దోషులు క్షమాభిక్ష పొంది, ఆ కుటుంబానికి 'బ్లడ్ మనీ'(పరిహారం) చెల్లిస్తే, ఆయా ప్రభుత్వాలు మరణ శిక్షను రద్దు చేయచ్చు.బాధిత కుటుంబంతో సంప్రదింపులు జరిపి బ్లడ్ మనీని కుదిర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి" అని నిమిష కుటుంబం తరఫున న్యాయవాది సుభాష్ చంద్రన్ అన్నారు."మేము బాధిత కుటుంబంతో చర్చలు జరపడం ముఖ్యం. కానీ, భారత ప్రభుత్వ సహకారం లేకుండా అది సాధ్యం కాదు. సొంతంగా భాదిత కుంటుంబాన్ని మేము ఆశ్రయించే అవకాశం లేదు" అని ఆయన అన్నారు.యెమెన్‌లో హూతీ రెబెల్స్ మధ్యలో అంతర్యుద్ధం మొదలైన అనంతరం, ఏప్రిల్ 2015లో రాజధాని సనాలో ఉన్న దౌత్య కార్యాలయాన్ని భారత ప్రభుత్వం అక్కడి నుంచి తరలించింది."మేం ఇప్పటికే 40,000 డాలర్లు (38 లక్షల రూపాయలు) చెల్లించాం. భాదిత కుంటుంబ తరపు న్యాయవాదికి ఈ మొత్తాన్ని 2 విడతల్లో చెల్లించాం. మొదట 20,000 డాలర్లు (19 లక్షల రూపాయలు) ఆ తర్వాత, గత శుక్రవారమే మరో 20,000 డాలర్లు చెల్లించాం" అని నిమిష తరఫు న్యాయవాది చంద్రన్ అన్నారు."మొదటి సారి డబ్బును జిబౌటీలో ఇచ్చాం. ఆ తర్వాత, రాయబార కార్యాలయాన్ని సౌదీ అరేబియాలోని రియాద్‌కు మార్చారు. రెండోసారి డబ్బును అక్కడ చెల్లించాం" అని



చెప్పారు.కానీ ఈ రోజు నిమిష ప్రియ తల్లి 57 ఏళ్ల ప్రేమ కుమారి తన కూతురు క్షమాభిక్ష పొంది తిరిగి తన దగ్గరకు రావాలని ఎదురు చూస్తున్నారు.యెమెన్‌కు వెళ్లిన మూడేళ్లకి, కోచికి తిరిగి వచ్చిన నిమిష, టామీ థామస్ అనే ఆటో డ్రైవర్‌ను పెళ్లాడారు. పెళ్లయిన తర్వాత థామస్ కూడా నిమిషతో కలిసి యెమెన్ వెళ్లారు. అక్కడ ఒక ఎలక్ట్రీషియన్‌కు అసిస్టెంట్‌గా పని చేశారు. అయితే 2012లో నిమిషకు ఒక కూతురు పుట్టాక, యెమెన్‌లో బిడ్డను పెంచడం కష్టమవుతుందని, థామస్ పాపతో కలిసి భారత్‌కు తిరిగి వచ్చేశారు.రెండేళ్ల తర్వాత, 2014లో ఒక బిజినెస్ పార్టనర్‌తో నిమిష సొంతంగా ఒక క్లినిక్‌ను ప్రారంభించారు. యెమెన్‌లో ఒక వ్యాపారాన్ని ప్రారంభించాలంటే స్థానికులు కచ్చితంగా భాగస్వామిగా ఉండాలి.నిమిషకు తలాల్ అబ్దో మాహ్దీ అనే వ్యక్తి స్థానిక వ్యాపార భాగస్వామిగా ఉన్నారు.దిల్లీ హైకోర్టులో దాఖలైన పిటిషన్ ప్రకారం నిమిష కూతురి బాప్టిజం కోసం భారత్‌కు వచ్చినప్పుడు, మాహ్దీ కూడా ఆమెతో వచ్చారు. నిమిష ఇంటికి వెళ్ళినప్పుడు తన పెళ్లి ఫోటోలను మాహ్దీ దొంగిలించారు. తరువాత నిమిషతో తనకి పెళ్లయినట్లు చిత్రీకరించారు.నిమిషను చిత్రహింసలు పెట్టి, క్లినిక్ ఆదాయం మొత్తం అక్రమంగా తీసేసుకునేవారనే ఆరోపణలు మాహ్దీ మీద ఉన్నాయి."

అంతర్యుద్ధం మొదలైనప్పుడు, భారత ప్రభుత్వం యెమెన్‌కు రాకపోకలు నిలిపేసింది. అప్పటి నుంచి మాహ్దీ ప్రవర్తనలో మార్పు రావడం మొదలైంది. నిమిష యెమెన్‌లో క్లినిక్ తెరిచేందుకు అక్కడక్కడ కొన్ని అప్పులు చేశారు. కాబట్టి ఆ దేశాన్ని విడిచి రాలేకపోయింది. కానీ, మాహ్దీ మా ఇంటికి వచ్చినప్పుడు మా అందరితో మంచిగా కలిసిపోయాడు. ఆయనకి భార్య పిల్లలు ఉన్నారు" అని నిమిష భర్త థామస్ బీబీసీతో చెప్పారు.

మాహ్దీకు హానికరమైన మోతాదులో మత్తు మందు ఇచ్చి, తన మృతదేహాన్ని ఛిద్రం చేశారన్న ఆరోపణలు ఎదుర్కొని, 2017లో నిమిష జైలుకు వెళ్లారు.నిమిష భర్త ఇప్పుడు కోచిలో ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నారు."మా అమ్మాయి డిసెంబర్ 27న 13వ పుట్టిన రోజు జరుపుకుంది. అమ్మతో మీరెవరైనా మాట్లాడారా? అని అడుగుతుంది. పాపకు రెండేళ్లు ఉన్నపటి నుంచి వాళ్ల అమ్మని చూడలేదు. చేయని నేరానికి అమ్మ జైలులో ఉందమ్మా అని చిన్నప్పుడు నచ్చచెప్పాం. నేను ఆటో నడుపుతున్నప్పుడు ఆమెను చూసుకునేవాళ్లు లేక పాపను హాస్టల్‌లో చేర్పించాం" అని థామస్ చెప్పారు. నిమిషతో పాప మాట్లాడుతుంది. అమ్మ ఎప్పుడు వస్తుంది అనేదే ఆమె మొదటి ప్రశ్న. వాళ్ళమ్మకి ఫోన్ చేయడం మరిచిపోతే నాపై కోప్పడుతుంది. తల్లి ప్రేమను నా కూతురు పొందలేకపోతోంది. పాపకి తల్లి ప్రేమ అవసరం" అని ఆయన అన్నారు."నిన్న మధ్యాహ్నమే నా భార్యతో మాట్లాడాను. కొద్దిసేపటి తరువాత సాయంత్రం, యెమెన్ అధ్యక్షుడు మరణ శిక్ష ఆమోదం తెలిపినట్లు వార్త తెలిసింది." అని చెప్పారు."నిమిష ఫోన్ చేసిన ప్రతిసారీ, పాప ఏం చేస్తుంది? ఎలా ఉంది? అని అడుగుతుంది. ఆమె జైలులో ఉంది. బయట పరిస్థితులేవీ ఆమెకు తెలియవు" అని థామస్ అన్నారు.బాధిత కుటుంబానికి ఇచ్చిన 'బ్లడ్ మనీ' 'సేవ్ నిమిష ఇంటర్నేషనల్ కౌన్సిల్' ద్వారా సమకూర్చినవి.యెమెన్ చట్టాల వల్ల థామస్ కానీ, సేవ్ నిమిష ఇంటర్నేషనల్ కౌన్సిల్ కానీ బాధిత కుటుంబాన్ని నేరుగా ఆశ్రయించలేవు."అంతర్యుద్ధం వల్ల బాధిత కుటుంబాన్ని కలుసుకోలేకపోయాం. అక్కడ చట్టం ప్రకారం, ఎవరిదైనా ప్రాణం పోతే, దోషికి మరణ శిక్ష తప్పదు

# గాల్లో ప్రత్యక్షమయ్యే భార్య, లండన్ నుంచి బెంగళూరుకు 40 నిమిషాలే: 30 ఏళ్ల కిందట ఊహించినవి ఎన్నో.. ఏవి నిజమయ్యాయి?





1995లో బీబీసీ ప్రసారం చేసిన 'టుమారోస్ వరల్డ్' ప్రోగ్రామ్ అప్పటికి 30 ఏళ్ల తర్వాత.. అంటే 2025లో ప్రపంచం ఎలా ఉంటుందనేది అంచనా వేసి చూపించింది.ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొఫెసర్ స్టీఫెన్ హాకింగ్‌తో ఈ కార్యక్రమాన్ని చిత్రీకరించింది.'2025 నాటికి ప్రపంచంలో చాలా పెద్ద మార్పులను మనం ఆశించొచ్చు' అని స్టీఫెన్ హాకింగ్ అప్పట్లో అన్నారు.హొలోగ్రామ్ సర్జరీ నుంచి స్పేస్ జంక్ జెల్ వరకు ప్రపంచంలో పెనుమార్పులను ఆ కార్యక్రమంలో ఊహించారు.అప్పుడు ఊహించినవాటిలో ఎన్ని నిజమయ్యాయి? ఏవి ఊహించలేకపోయారు? వ్యాపార సంస్థలు, బ్యాంకులు 2000 నాటికి ఇంటర్నెట్‌ను నియంత్రణలోకి తెచ్చుకుంటాయని.. ఇవి మిగతావాళ్లకు యాక్సెస్ లేకుండా సూపర్‌నెట్‌ను ఏర్పాటుచేసుకుంటాయని అంచనా వేశారు.వరల్డ్ వైడ్ వెబ్ హ్యాకింగ్, వైరస్, అల్లర్లకు కారణమవుతుందని ఊహించారు.ఇప్పటికీ ఇంటర్నెట్ ఉంది. మరింతగా అందుబాటులోకి వచ్చింది. అల్లర్లు లాంటివి లేవు కానీ హ్యాకర్ల చర్యలు చాలా మందికి ఇబ్బందులు కలిగించాయనడంలో ఎలాంటి సందేహం లేదు.ఈ కార్యక్రమంలో ఊహించలేకపోయిన విషయం ఏంటంటే ప్రభుత్వాల తరఫున కూడా హ్యాకర్లు పనిచేస్తారని. ఉత్తరకొరియాలో ఇలాగే జరుగుతోంది.బీబీసీ లాజరస్ హీస్ట్ పాడ్‌కాస్ట్‌లో నిపుణులు ఈ విషయం చెప్పారు.ప్రభుత్వాలకు, కంపెనీలకు సైబర్ భద్రత అనేది చాలా ముఖ్యమైనదిగా మారింది.స్పేస్ మైనింగ్ లాభదాయక పరిశ్రమగా అవతరిస్తుందని ఆ కార్యక్రమం అంచనావేసింది. విలువైన లోహాల కోసం భూమికి సమీపంలోని గ్రహశకలాలపై తవ్వకాలు జరుపుతారని ఆ కార్యక్రమంలో అంచనా వేశారు.

అంతరిక్ష వ్యర్థాలు(స్పేస్ జంక్) తీవ్రమైన సమస్యగా మారుతుందని, వ్యోమగాములకు సురక్షితం కాని ప్రదేశంగా ఉంటుందని కూడా ఆ కార్యక్రమం అంచనావేసింది.అంతరిక్ష వ్యర్థాలను తగ్గించడానికి భారీ ఫోమ్ జెల్ ఉపయోగిస్తారని ఊహించింది.ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే సూపర్ ఫోమ్ జెల్ వంటిదేదీ లేదు. స్పేస్ జంక్ అనేది ఇంకా తీవ్రమైన సమస్యగానే ఉంది. స్పేస్ మైనింగ్ పరిశ్రమ ఇంకా లేదు.. భవిష్యత్తులో సాధ్యం కావచ్చేమో ఇంకా తెలియదు.భవిష్యత్తును అంచనా వేసే ఫ్యూచరిస్ట్ టామ్ చీజ్‌రైట్ ఈ విషయంలో ఆశావాది. భూమికి ఆవల మైనింగ్ జరిగే అవకాశం ఉందన్నది ఆయన అభిప్రాయం."మనం ఊహించలేనంత మార్పు వస్తుంది. సాంకేతికత పూర్తిగా మన నియంత్రణలో ఉంది" అని ఆయన చెప్పారు.ఒక్కో సర్జన్ ఎన్ని విజయవంతమైన ఆపరేషన్లు చేశారనే జాబితాను బ్రిటన్‌లోని అన్ని ఆసుపత్రులు ప్రచురించాలన్న చట్టం 2004 నాటికి వస్తుందని 'టుమారోస్ వరల్డ్' అంచనావేసింది.ఆ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న డాక్టర్లు బాగా ఆదరణ పొందుతారని, వారికి జీతం బాగా ఉంటుందని, రోగుల దగ్గరకు వెళ్లడం వారికి అర్థం లేని వ్యవహారంలా అనిపిస్తుందని కార్యక్రమం అంచనావేసింది.పేషెంట్ హొలోగ్రామ్‌లను వారికి పంపితే సర్జన్ 'స్పేసియల్ గ్లోవ్స్' సహాయంతో సర్జరీ చేస్తారని ఆ కార్యక్రమం అంచనావేసింది.

సర్జన్ ఎక్కడో ఉంటూ 'స్పేసియల్ గ్లోవ్స్'తో సర్జరీ చేస్తారు.. ఈ విధానంలో సర్జన్ చేతి కదలికలను రోగి దగ్గర ఉండే రోబో అనుకరిస్తూ శస్త్రచికిత్స పూర్తిచేస్తుందిఅచ్చంగా ఇలా జరగడం లేదు కానీ శస్త్రచికిత్సల్లో రోబోలు సాయపడుతున్నాయి. భవిష్యత్తులో మనుషులు వీఆర్ హెడ్ సెట్ పెట్టుకుని కనిపిస్తారని 'టుమారోస్ వరల్డ్' కార్యక్రమం అంచనావేసింది. అందులో భాగంగా భవిష్యత్తులో మనుషులు ఎలా ఉంటారన్నది కూడా చూపించారు. అలా చూపించిన వ్యక్తి, ఆయన భార్య, కుమార్తెతో ప్రస్తుత కాలంలోని(2025) లండన్‌లో ఉన్నట్లుగా చూపించారు.మరో అంచనాలో.. ఒక మహిళ తేలుతూ స్మార్ట్ స్పీకర్ నుంచి వస్తుంది. అలా వచ్చి ఆ పురుషుడితో 'ఇండో డిస్నీ'కి సెలవులకు వెళ్లి ఏడాదైందని చెప్తుంది.మళ్లీ హాలిడేపై వెళ్లాలని.. బెంగళూరు వెళ్దామని అంటుంది. బెంగళూరుకు వెళ్లడానికి 40 నిమిషాల సమయమే పడుతుందంటారు ఈ ఊహ సాధ్యం కాలేదు. స్మార్ట్ స్పీకర్లు, వీఆర్ హెడ్‌సెట్ టెక్నాలజీ వచ్చినప్పటికీ స్పీకర్‌లోంచి తల బయటకు రావడం.. 40 నిమిషాలలో లండన్ నుంచి బెంగళూరు చేరుకునేంత అల్ట్రా ఫాస్ట్ ప్రయాణాలు వంటివి ఇంకా లేవు.

భవిష్యత్తులో బ్యాంకింగ్ ఎలా ఉంటుందనేదానిపై 'టుమారోస్ వరల్డ్' అంచనావేసింది.ఆ కార్యక్రమంలో ఒక మహిళ బ్యాంకుకు వెళ్తారు. అక్కడ సిబ్బందిలో మనుషులెవరూ ఉండరు.. ఆమె తన చేతిలో అమర్చిన చిప్‌ను స్కాన్ చేస్తే 100 యూరోలు వస్తాయి. శరీరంలో అమర్చుకున్న చిప్ స్కాన్ చేసి డబ్బు చెల్లించడం కూడా సాధ్యమైనప్పటికీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాలేదు.ఫింగర్ ప్రింట్, ఫేస్ స్కానింగ్ వంటి ఇతర సాంకేతికతల వినియోగం బాగా పెరిగింది30 ఏళ్ల క్రితం టుమారోస్ వరల్డ్ కార్యక్రమానికి ప్రజెంటర్లగా ఉన్నవారిలో గార్డెనర్స్ వరల్డ్ స్టార్ మాంటీ డాన్ ఒకరు. జన్యు ఇంజినీరింగ్, బహుళ అంతస్థుల్లో వ్యవసాయం చేసే సౌకర్యాలుండడం ద్వారా భారీగా బ్రిటిష్ అటవీ భూముల పునరుద్ధరణ జరుగుతుందని ఆయన విభాగం అంచనావేసింది. దీనివల్ల బ్రౌన్ బేర్ సహా చాలా జంతువుల సంఖ్య పెరుగుతుందని అంచనా వేశారు.ఇప్పుడాయన బీబీసీ న్యూస్‌తో మాట్లాడుతూ అప్పటి అంచనాలను 'అమాయకమైనవి' అన్నారు. అదే సమయంలో వచ్చే 30 ఏళ్లకు సంబంధించి కొన్ని కొత్త అంచనాలు వేశారాయన. 2055 నాటికి ప్రజలు తమ ఆహారాన్ని సొంతంగా పండించుకుంటారని అంచనావేశారు.'మనిషి ప్రపంచాన్ని మెరుగైనదిగా మార్చడంపై దృష్టిపెట్టడం టుమారోస్ వరల్డ్ నిర్వచనం. కానీ జరిగింది ఏంటంటే పరిస్థితులను మనిషి మరింతగా దిగజార్చాడు. ముఖ్యంగా పర్యావరణం విషయంలో ఇదే జరిగింది. మనం ప్రకృతిని మార్చాలనో, నియంత్రించాలనో అనుకోకుండా ప్రకృతితో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది" అని ఆయనన్నారు.టుమారోస్ వరల్డ్ కార్యక్రమంలో వివేన్ పేరీ మరో ప్రెజెంటర్. ఔషధాల గురించి ఆమె అంచనావేశారు.అప్పట్లో ఉన్న పరిమిత విజువల్ ఎఫెక్ట్స్‌తో ఆ కార్యక్రమాన్ని చిత్రీకరించినట్లు ఆమె గుర్తు చేసుకున్నారు.2013 నుంచి ఆమె 'జీనోమిక్స్ ఇంగ్లండ్'లో పనిచేస్తున్నారు. జన్యుక్రమం గురించి 1995 'టుమారోస్ వరల్డ్' కార్యక్రమంలో వేసిన అంచనాల్లో కొన్ని నిజమయ్యాయని చెప్పారు. జన్యు పరమైన కారణాలను గుర్తించి, చికిత్స అందించే పరిశోధన అధ్యయనంలో ఆమె పనిచేస్తున్నారు.1995 కార్యక్రమం చాలా పెద్ద పెద్ద ఆలోచనలతో రూపొందిందన్నది ఫ్యూచరిస్ట్ ట్రేసీ అభిప్రాయం. అయితే గత 30 ఏళ్లలో జరిగిన రెండు అతిపెద్ద విషయాలను అందులో ప్రస్తావించలేదు. అవి సాంకేతిక విప్లవం వ్యాప్తి, సోషల్ మీడియా.

2055 నాటికి చాలా మంది ప్రజలు మేథోపరంగా అనుసంధానంలో ఉంటారని ఇప్పుడు ట్రేసీ అంచనావేస్తున్నారు. మనుషులు మెదళ్లు, సాంకేతికత సర్వర్ల ద్వారా అనుసంధానంలో ఉంటారని, ఆలోచలను పంచుకుంటారని ఊహిస్తున్నారు."మేథోమథనం అంటే అక్షరాలా ఆలోచించడం ద్వారానే ఆలోచనలు పంచుకోవచ్చు"మెటీరియల్స్ సైన్స్, బయోఇంజినీరింగ్ వచ్చే 30 ఏళ్లల్లో అత్యంత ప్రభావం కలిగించబోయే రెండు విషయాలని టామ్ చీజ్‌రైట్ భావిస్తున్నారు.చాలా బలమైన, తేలికైన, సన్నని పరికరాల సృష్టి ప్రపంచాన్ని మార్చబోతోందని అంచనావేశారు.కఠినమైన నియంత్రణ ఉండే బయో ఇంజినీరింగ్ ఔషధాల్లో మార్పు తేవడానికి, మనిషి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లు డీకార్బొనైజేషన్, స్వచ్ఛమైన నీళ్లు, ఆహారం వంటి సమస్యలను పరిష్కరించడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. దీనికి మన సమాధానాలు ఏమైనప్పటికీ 30 ఏళ్ల కిందట టుమారోస్ వరల్డ్ గురించి ప్రొఫెసర్ హాకింగ్ చెప్పింది వినడం తెలివైన పని."వీటిల్లో కొన్ని మార్పులు చాలా ఉత్సాహంగా ఉంటాయి. కొన్ని ప్రమాదఘంటికలు మోగిస్తాయి. కచ్చితంగా ఇప్పుడున్నదానికి భిన్నంగా ఉంటుందనేది నిజం. బహుశా మనం ఆశించినట్టు కూడా ఉండకపోవచ్చు" అని 1995లో హాకింగ్ అన్నారు.

# ఉద్యోగం మానేసి వ్యాపారం చేయాలని అనుకుంటున్నారా..?



సొంతంగా వ్యాపారం చేయాలని, జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని చాలామంది కలలు కంటారు. తమతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించాలని ఆశ పడతారు. మంచి ఉద్యోగం చేస్తూ ఎక్కువ జీతం సంపాదిస్తున్నా కొందరి ఆలోచన ఎప్పుడూ సొంత వ్యాపారంపైనే ఉంటుంది. లక్షల రూపాయల జీతం వచ్చే ఉద్యోగాలను వదులుకుని, సొంత వ్యాపారాలు చేస్తున్న వారి గురించి తరచూ వింటూనే ఉంటాం.

వ్యాపారంలోకి దిగాలనుకోవడం సాహసమనే చెప్పవచ్చు. అయితే క్రమశిక్షణ, పట్టుదలలో ఈ రంగంలో విజయం సాధించినవారు చాలామంది ఉన్నారు. ఇలాంటి ఆలోచన ఉన్నవారు ఈ కింద తెలిపిన ప్రాథమిక ప్రణాళికలు వేసుకోవడం చాలా అవసరం. ఈ సమయంలో బీమా అనేది అందరికీ అండగా ఉంటుంది. ముందుగా మీ ఆర్థిక పరిస్థితిని పూర్తిగా అంచనా వేయాలి. కనీసం ఆరు నెలల నుంచి ఏడాది వరకూ మీ ఖర్చులన్నింటినీ కవర్ చేయడానికి మీ దగ్గర డబ్బులు ఉండేలా చూసుకోవాలి. ఎందుకంటే వ్యాపారం ప్రారంభించగానే లాభాలు రావు. కాబట్టి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూసుకోవడానికి మీ దగ్గర తగినంత పొదుపు అవసరం.వ్యాపారాన్ని ప్రారంభించిన వెంటనే ఆదాయం ఒక్కసారిగా రాదు. మీకు వచ్చే లాభాలలో హెచ్చుతగ్గులు కనిపిస్తాయి. ఈ ఒత్తిడిని అధిగమించడానికి సరైన ఆదాయ ప్రణాళికను ఎంచుకోవాలి. పాలసీ మొదటి సంవత్సరం ముగియగానే చెల్లించడం ప్రారంభించే పాలసీలు అందుబాటులో ఉన్నాయి. వాటి ద్వారా వచ్చే అదనపు ఆదాయం లాభదాయమైన వ్యాపారాన్ని నిర్మించడానికి ఉపయోగపడుతుంది.వ్యాపార రంగం ఎప్పుడూ ఒడిదొడుకులకు గురవుతూ ఉంటుంది. ఒక్కోసారి ఆర్థికంగా ఇబ్బందులను కలిగిస్తుంది. ముఖ్యంగా ప్రారంభ దశలో అవస్థలు పడేలా చేస్తుంది. కాబట్టి మీరు ఉద్యోగంలో ఉండగానే జీవిత బీమా తీసుకోవాలి. అకాల మరణం సంభవించినా, అంగవైకల్యానికి గురైనా మీ కుటుంబానికి బీమా అండగా ఉంటుంది.కంపెనీలో ఉద్యోగిగా ఉన్నప్పుడు మీకు మెడిక్లెయిమ్ తదితర ఆరోగ్య బీమా కవర్ అవుతుంది. ఉద్యోగం మానేయ్యగానే వాటిని కోల్పోతారు. ఈ రోజుల్లో యుక్త వయసులోనే అనారోగ్యాలు సంభవిస్తున్నాయి. ఆస్పత్రి బిల్లులు లక్షల్లో ఖర్చవుతున్నాయి. కాబట్టి ఉద్యోగం మానేయ్యగానే ఆరోగ్య బీమా తప్పకుండా తీసుకోవాలి.పిల్లల చదువులకు, పెద్ద వారైన తల్లిదండ్రుల అవసరాలకు నిర్మాణాత్మక ప్రణాళిక అవసరం. వాటికి అవసరమైన నిధులు మీ దగ్గర ఉండేలా చూసుకోవాలి. వ్యాపారం ప్రారంభించగానే మొదటి నెల నుంచి వీటికి సొమ్ములను కేటాయించడం కుదరదు. కాబట్టి కుటుంబ అవసరాలను కోసం తగినంత సొమ్మును పక్కన పెట్టుకోవాలి.వ్యాపారంలో ఆర్థికంగా స్థిరత్వం వచ్చిన తర్వాత మీ దీర్ఘకాలిక భవిష్యత్తు కోసం ఆలోచించాలి. ఎందుకుంటే మీరు ఉద్యోగం నుంచి వ్యాపారానికి రాగానే పీఎఫ్ తదితర పథకాలు రద్దవుతాయి. ఈ నేపథ్యంలో పెన్షన్ ప్లాన్లు, పెట్టుబడి పథకాలు తదితర వాటిని అన్వేషించాలి.

## వ్యాపారం

# అనంత్ అంబానీ ధరించిన వాచ్ ధరెంతో తెలిస్తే.. కళ్లు బైర్లు కమ్మాల్సిందే..!







ఇవి మాత్రమే అనంత్ అంబానీ వద్ద పటెక్ ఫిలిప్పె, అడెమార్స్ పిగ్యుట్ వంటి పలు రకాల బ్రాండ్ల మోడళ్లకు చెందిన వాచ్‌ల కలెక్షన్ కూడా అంబానీ వద్ద ఎక్కువగానే ఉందట. అంతేకాదు.. అనంత్ వివాహ వేడుక సందర్భంగా వచ్చిన అతిథులకు అడెమార్స్ పిగ్యుట్ బ్రాండ్‌కు చెందిన వాచ్‌లను రిటర్న్ గిఫ్ట్‌గా అందించారట. ఆ వాచీ ధర సుమారు కోటిన్నర నుంచి రూ.2 కోట్లుగా ఉంటుందని అంచనా. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత, దిగ్గజ వ్యాపారవేత్త, భారత్‌లోనే అత్యంత సంపద కలిగిన ముకేశ్ అంబానీ– నీతా అంబానీ దంపతుల చిన్న కుమారుడు అనంత్ అంబానీ మరోమారు వార్తల్లో నిలిచారు. ఈ సారి అతను ధరించిన వాచ్ ఇంటర్‌నెట్ వేదికగా చర్చనీయాంశంగా మారింది. అనంత్ అంబానీ కి వాచ్‌లపై మక్కువ ఎక్కువ అని చెబుతారు. అందుకే ఆయన వద్ద ఖరీదైన వాచ్‌లు పెద్ద సంఖ్యలో ఉంటాయని అంటుంటారు. తాజాగా అనంత్ అంబానీ ధరించిన వాచ్ ఒక అందరినీ ఆకర్షిస్తోంది. దాని ధర తెలిస్తే అవాక్కవ్వాల్సిందే..! అనంత్ అంబానీ తన భార్య రాధికతో కలిసి ఉన్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ఆ వీడియోలో అనంత్ అంబానీ చేతికున్న వాచ్ స్పెషల్ మరింత స్పెసల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఐస్‌క్యూబ్ మాదిరిగా నీలం రంగులో డయల్‌తో మెరిసిపోతున్న ఆ వాచ్‌పై నెటిజన్లు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.. రిచర్డ్ మిల్లే బ్రాండ్‌కు చెందిన దాని ధర అక్షరాల రూ.22 కోట్లని జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. అంతేకాదు.. అనంత్ అంబానీ ధరించిన ఈ తరహా వాచ్‌లు కేవలం మూడే తయారు చేసినట్లు సమాచారం. అందులో ఒకదానిని అనంత్ అంబానీ తీసుకున్నట్టుగా సమాచారం.

## క్రీడలు

# ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్.. భారత జట్టులో ఇద్దరు తెలుగబ్బాయిలు







బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా శుక్రవారం (జనవరి 03) నుంచి ఆస్ట్రేలియాతో ఆఖరి టెస్టు ఆడనుంది. భారత్. ఆ తర్వాత స్వదేశంలో ఇంగ్లండ్ టీమ్ ఇండియా టీ20, వన్డే సిరీస్‌లు ఆడనుంది. టీ20 సిరీస్‌లో భాగంగా ఇరు జట్లు మొత్తం 5 మ్యాచ్‌లు ఆడనున్నాయిప్రస్తుతం టీమిండియా ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ ఆడుతోంది. ఆ తర్వాత టీమ్ ఇండియా స్వదేశానికి చేరుకుంటుంది. ఆ తర్వాత స్వదేశానికి వచ్చి ఇంగ్లండ్ తో తలపడనుంది. భారత పర్యటనలో భాగంగా ఇంగ్లండ్ టీమ్ టీ20, వన్డే సిరీస్‌లు ఆడనుంది. టీ20 సిరీస్ లో మొత్తం 5 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆ తర్వాత 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది. జనవరి 22 నుంచి ఫిబ్రవరి 2 వరకు టీ20 సిరీస్‌ను నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 6 నుంచి 12 వరకు జరిగే వన్డే సిరీస్ జరగనుంది. కాగా డిసెంబర్ 22న భారత పర్యటనతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఇంగ్లండ్ జట్టును ప్రకటించింది. రెండు సిరీస్‌లకు జోస్ బట్లర్ ఇంగ్లండ్‌కు నాయకత్వం వహించనున్నాడు. అయితే ఇంగ్లండ్ తో సిరీస్ కోసం బీసీసీఐ సెలక్షన్ కమిటీ త్వరలోనే భారత జట్టును ప్రకటించనుంది. ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ టీ20 జట్టుకు రెగ్యులర్ కెప్టెన్. కాబట్టి టీ20 సిరీస్‌కు సూర్య నే సారథిగా ఉండనున్నాడు. అయితే సెలక్షన్ కమిటీ ఏ కొత్త ముఖాలకు అవకాశం ఇస్తుంది? ఎవరు పునరాగమనం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. వచ్చే వారంలో భారత జట్టును ప్రకటించే అవకాశం ఉంది. ఇందులో తెలుగబ్బాయిలు నితీశ్ కుమార్ రెడ్డి, తిలక్ వర్మలకు కచ్చితంగా స్థానం లభించే అవకాశముంది. ఇంగ్లండ్‌తో జరిగే టీ20 సిరీస్‌కు భారత జట్టు (అంచనా): సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), రింకు సింగ్, తిలక్ వర్మ, జితేష్ శర్మ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, వరుణ్ చక్రవర్తి బిష్ణోయ్, అర్ష్దీప్ సింగ్, హర్షిత్ రాణా, అవేష్ ఖాన్, యష్ దయాల్.

టీ20 సిరీస్ కోసం ఇంగ్లండ్ జట్టు: జోస్ బట్లర్ (కెప్టెన్) రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్స్, బెన్ డకెట్, జామీ ఓవర్టన్, జేమీ స్మిత్, లియామ్ లివింగ్‌స్టోన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, మార్క్ వుడ్.

# : ఆస్పత్రి నుంచి వినోద్ కాంబ్లీ డిశ్చార్జ్.. వీడియో వైరల్.. అభిమానుల్లో తగ్గని ఆందోళన





క్రికెట్ అభిమానులకు ఒక గుడ్ న్యూస్. అనారోగ్యంతో గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న టీమిండియా మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ డిశ్చార్జ్ అయ్యాడు. దీనికి సంబంధించి వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. ఇందులో కాంబ్లీని చూసి క్రికెట్ అభిమానులు హ్యాపీగా ఫీలవుతున్నారు.భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆరోగ్యం క్షీణించడంతో కొన్ని రోజుల క్రితం ఆస్పత్రిలో చేరారు. థానే లోని ఆకృతి హాస్పిటల్ లో చికిత్స తీసుకున్నాడు. మూత్రపిండాల సమస్యలకు తోడు మెదడులో రక్తం గడ్డకట్టడంతో కాంబ్లీ పరిస్థితి క్షీణించింది. ప్రత్యేక వైద్య బృందం అతనికి చికిత్స అందజేయడంతో అతని ఆరోగ్యం కుదుట పడింది. దీంతో నూతన సంవత్సరం మొదటి రోజున కాంబ్లీ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఇప్పటికీ వినోద్ కాంబ్లీ సరిగ్గా నడవలేకపోతున్నాడని ఈ వీడియోలో స్పష్టంగా తెలుస్తోంది. కొందరు అతని చేయి పట్టుకుని కారులో ఎక్కించడం ఈ వీడియోలో కనిపిస్తోంది . కారులో కూర్చున్న తర్వాత నవ్వుతూ అందరికీ కృతజ్ఞతలు తెలిపాడీ టీమిండియా మాజీ క్రికెటర్. ‘ మద్యం, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కాంబ్లీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏదైనా వ్యసనం మీ జీవితాన్ని నాశనం చేస్తుందన్నాడు.కాగా డిశ్చార్జ్ సమయంలో వినోద్ కాంబ్లీ టీమ్ ఇండియా జెర్సీని ధరించాడు. అలాగే అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపాడు. కాంబ్లీ జెర్సీపై 18 నంబర్ రాసి ఉంది. ప్రస్తుతం టీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లీ జెర్సీ నంబర్ కూడా 18 నే. అయితే కొంతకాలంగా వినోద్ కాంబ్లీ ఈ జెర్సీ నంబర్‌తోనే ఎక్కువగా కనిపిస్తున్నాడు. వినోద్ కాంబ్లీ భారత్ తరఫున వన్డే, టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. 1991లో టీమిండియా తరఫున అతను వన్డేల్లో అరంగేట్రం చేశాడు. చివరి వన్డే మ్యాచ్ 2000లో ఆడాడు. టెస్టుల్లో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన ఆటగాడిగా వినోద్ కాంబ్లిన్ నిలిచాడు. చిన్న వయసులోనే డబుల్ సెంచరీ చేసిన ఘనత కూడా అందుకున్నాడు. అయితే ఆ తర్వాత ఫామ్ కోల్పోయి జట్టు నుంచి ఉద్వాసనకు గురయ్యాడు. 2024 డిసెంబర్‌లో వినోద్ కాంబ్లీ ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించింది. దీంతో వెంటనే ఆస్పత్రిలో చేర్చాల్సి వచ్చింది. పైగా, అతని ఆర్థిక పరిస్థితిని చూసి హాస్పిటల్ యాజమాన్యం అతనికి ఉచితంగా చికిత్స చేయాలని నిర్ణయించుకున్నారు. వినోద్ కాంబ్లీ డిశ్చార్జ్ అయినప్పటికీ, అతని పరిస్థితి బాగా లేదని తెలుస్తోంది. రానున్న కాలంలో వినోద్ కాంబ్లీ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని క్రికెట్ ప్రేమికులు అంటున్నారు.

# యవ్వనాన్ని ప్రసాదించే దివ్యమైన ఔషదం..
# అన్ని వ్యాధులకూ ఒకే ఆన్సర్ అశ్వగంధ..

నేటి బిజీ లైఫ్‌లో మన శరీరం అనేక రకాల మానసిక, శారీరక ఒత్తిళ్లను ఎదుర్కొంటుంది. అటువంటి పరిస్థితిలో, మన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సవాళ్లతో పోరాడే శక్తిని మన శరీరానికి అందించే అశ్వగంధ ఒక సూపర్ ఫుడ్.
అశ్వగంధ శక్తి స్థాయిలను పెంచుతుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల అలసట, ఒత్తిడి, వ్యాధులతో పోరాడవచ్చు. ఆరోగ్యకరమైన జీవితం కోసం మీ ఆహారంలో అశ్వగంధను చేర్చుకోండి.
అశ్వగంధ అనేది చాలా సంవత్సరాలుగా ఉపయోగించబడుతున్న ఒక అద్భుతమైన మూలిక. ఇది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది.
అశ్వగంధ తీసుకోవడం వల్ల కలిగ్గి లాభాలు గురించి ఇక్కడ తెలుసుకుందాం.



అశ్వగంధను ఎలా ఉపయోగించాలి
అశ్వగంధ పొడి: మీరు ప్రతిరోజూ 1-2 గ్రాముల అశ్వగంధ పొడిని పాలలో కలిపి తీసుకోవచ్చు.
అశ్వగంధ కషాయం: అశ్వగంధ, దాల్చిన చెక్క, తులసిని నీటిలో మరిగించి కషాయాలను తయారు చేయండి.
అశ్వగంధ టీ: అశ్వగంధ పొడితో కూడిన టీ మార్కెట్‌లో సులభంగా దొరుకుతుంది.
అశ్వగంధ తైలం: అశ్వగంధ నూనెతో మర్దన చేయడం కూడా మేలు చేస్తుంది.
అశ్వగంధ పాలు: అశ్వగంధ పొడితో పాలను తినండి.
అశ్వగంధ మిఠాయి: మార్కెట్‌లో లభించే అశ్వగంధ మిఠాయిని తినండి.
అశ్వగంధ చాలా ప్రయోజనకరమైన మూలిక..
ఒత్తిడి ఉపశమనం: అశ్వగంధ ఒక సహజ అడాప్టోజెన్, ఇది శరీరం ఒత్తిడిని ఎదుర్కోవటానికి, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది.
బలం, శక్తి: ఇది శారీరక, మానసిక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది, తద్వారా అలసట, బలహీనతను నివారిస్తుంది.
ఇమ్యూనిటీ బూస్టర్: అశ్వగంధ రోగనిరోధక శక్తిని పెంచుతుంది, తద్వారా అంటువ్యాధులు, వ్యాధుల నుండి రక్షిస్తుంది.
హార్మోన్ బ్యాలెన్స్: అశ్వగంధ ముఖ్యంగా మహిళల్లో హార్మోన్ల అసమతుల్యతను సమతుల్యం చేస్తుంది. పురుషులలో టెస్టోస్టెరాన్‌ను పెంచుతుంది.
కీళ్ల నొప్పులు: ఇది కీళ్లలో వాపు, నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.



గుండె ఆరోగ్యం: అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.
నిద్రలేమి సమస్యకు.. మీరు నిద్రలేమితో ఇబ్బంది పడుతుంటే, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. ఇది ఒత్తిడిని తగ్గించి మంచి నిద్రను పొందేందుకు సహాయపడుతుంది. అశ్వగంధ పొడిని పాలలో కలిపి రాత్రి పడుకునే ముందు తాగండి.. ఇది మేలు చేస్తుంది.
కీళ్ల నొప్పుల సమస్యకు.. మీరు కీళ్ల నొప్పులు లేదా వాపులతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి.
రోగనిరోధక శక్తి పెంచేందుకు.. మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నప్పటికీ, మీరు తరచుగా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. దీనితో మీరు అనేక వ్యాధులను నివారించవచ్చు.


## జీడిపప్పు పాలు ఎప్పుడైనా తాగారా?
## దీనితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు..



**జీడీపప్పు పాలు తయారీ విధానం:** ముందుగా జీడిపప్పును పాన్‌లో వేసి దోరగా వేయించుకోవాలి. అవి చల్లారక మిక్సీ గిన్నెలో వేసుకుని తగనని నీళ్లు చేసుకుని మెత్తగా పేస్ట్‌లా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత దాన్ని మెత్తటి క్లాత్‌లో కి మార్చుకుని తగనన్ని నీళ్లు పోసుకుంటూ వడకట్టుకుంటే జీడిపప్పు పాలు రెడీ అయిపోతుంది. ఈ పాలన డైరీ పాలలానే టీ, కాఫీ, ఫుడ్ ప్రొడక్ట్స్ లో కూడా వాడుకోవచ్చని ఆహార నిపుణులుచెబుతున్నారు.అలాగేజీడిపప్పుపాలవల్లకలిగేఆహార ప్రయోజనాలను తెలుసుకుందాం.
**గుండె ఆరోగ్యం మెరుగు:** జీడిపప్పు పాలలో మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. అందువల్ల ఇది అద్భుతమైన గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. జీడిపప్పు పాలలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉంటుందని.. ఈ రెండూ గుండె జబ్బులను నివారించడంలో సాయం చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.
**బరువు తగ్గుదల:** జీడిపప్పు ఎక్కువగా తీసుకుంటే బరువు పెరుగుతారు. పరిమితంగా తింటే బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు.. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడే ప్రయోజనకరమైన కొవ్వులను ఇది అందిస్తుంది. అలాగే జీడిపప్పు పాలలో ఎల్-అర్జినైన్‌తో సహా మొక్కల ఆధారిత ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది వాస్కులర్ సర్క్యులేషన్, రియాక్టివిటీని మెరుగుపరుస్తుంది.
**కళ్లకు మంచిది:** జీడిపప్పు పాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ల ఆరోగ్యానికి మంచిది. ఇది కళ్ళలో ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్యులార్ దెబ్బతినకుండా నిరోధిస్తుంది. జీడిపప్పులో ఉండే జియాక్సంతిన్, లుటీన్ అనే యాంటీఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.
**మెరుగైన రోగనిరోధక శక్తి:** జీడిపప్పు పాలలో జింక్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కారణంగా.. జీడిపప్పు పాలు శరీరంలోని వాపు ప్రక్రియలను తగ్గిస్తుంది.
**ఎముకలకు బలం:** జీడిపప్పు పాలను రెగ్యులర్‌గా మీ డైట్‌లో చేర్చుకుంటే.. విటమిన్ కే లోపాన్ని నివారించవచ్చు. అలాగే, కాల్షియం వంటి ఇతర అవసరమైన పోషకాలతో జత చేసినప్పుడు, విటమిన్ కే ఎముక సాంద్రత నిర్వహణను ప్రోత్సహిస్తుంది. ఇది ధృడమైన ఎముకలకు దోహదపడుతుంది.

# ప్రతి అమ్మాయి 25 ఏళ్ల తర్వాత ఈ ఆహారాలు తప్పక తీసుకోవాలి.. లేదంటే మునుముందు ఆ సమస్యలు తప్పవు

ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి..
ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి స్థితిలో ఉంచడానికి, హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, ఎనర్జిటిక్‌గా ఉండటానికి పోషకాహారం తీసుకోవాలి. పీరియడ్స్, మూడ్ స్వింగ్స్ నుంచి కూడా రక్షిస్తుంది. అమ్మాయిల ఆరోగ్యం పదిలంగా కాపాడుకోవడానికి 25 ఏళ్ల తర్వాత ఏయే ఆహారం తీసుకోవాలో పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..
**ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు...** కార్బోహైడ్రేట్లు శక్తిని ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. స్త్రీలలో కండరాల కంటే కొవ్వు కణాలు ఎక్కువగా ఉంటాయి. దీని కారణంగానే వారు బరువు త్వరగా పెరుగుతారు. శారీరక శ్రమ చేసేవారిలో కొవ్వు వేగంగా పెరగదు. శరీరాన్ని శక్తివంతంగా ఉంచడానికి కాంప్లెక్స్ పిండి పదార్థాలు తీసుకోవాలి. కాంప్లెక్స్ పిండి పదార్థాలు తృణధాన్యాలు, వోట్స్, హెూల్ వీట్ పాస్తాలో సమృద్ధిగా ఉంటాయి.
**ఆరోగ్యకరమైన కొవ్వులు...** శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు కూడా అవసరం. అసంతృప్త కొవ్వు ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. సాల్మన్ ఫిష్, బాదం, వాల్‌నట్స్, ఇతర నట్స్, ఆలివ్ ఆయిల్, ఫిష్ ఆయిల్‌లో అసంతృప్త కొవ్వులు ఉంటాయి.
ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం వల్ల శరీరంలో సెరొటోనిన్ అనే హ్యాపీ హార్మోన్ స్థాయి పెరుగుతుంది. ఇది మనసు సంతోషంగా ఉండేలా చేస్తుంది. దీనితో పాటు రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఎముకల నొప్పిని నివారిస్తుంది.
**ఐరన్...** సాధారణంగా అమ్మాయిలలో పీరియడ్స్ కారణంగా ఐరన్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి వారు ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలి. బీట్‌రూట్, ఉసిరి, పాలకూర, దానిమ్మ వంటి వాటిల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.
**ఫైబర్..** ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సగానికి పైగా వ్యాధులు



జీర్ణక్రియ సరిగా జరగకపోవడం వల్లనే వస్తాయి. చాలా మంది పచ్చి కూరగాయలు లేదా సలాడ్ తినడం ఇష్టపడరు. అయితే మీ ఆరోగ్యం బాగుండాలంటే పచ్చి కూరగాయలను తప్పకుండా తినండి. ఆడపిల్లల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన ఫైబర్ వీటిలో చాలా ఉంటాయి.

# మైండ్ చురుగ్గా ఉండేందుకు అద్భుతమైన ప్రాణాయామం..

ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి.. వర్షం కారణంగా వాతావరణం మళ్లీ మారిపోయింది. వర్షాకాలం వచ్చినప్పుడల్లా చాలా మందిలో మూడ్ మారిపోతుంది. చాలా మందికి ఈ సమయంలో పనిలో నీరసంగా, సోమరితనంగా అనిపిస్తుంది. ఈ కాలంలో ప్రజల కార్యకలాపాలు తగ్గుతాయి. అలాంటప్పుడు మిమ్మల్ని మీరు చురుకుగా ఉంచుకోవడం చాలా కష్టం. శారీరక శ్రమ లేకపోవడం కూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో కొన్ని సాధారణ ప్రాణాయామం మీరు చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. మిమ్మల్ని చురుకుగా ఉంచే రెండు ప్రాణాయామ భంగిమల గురించి తెలుసుకోండి.



**ఈ ప్రాణాయామాలు సోమరితనం నుండి బయటపడటానికి సహాయపడతాయి:**నాడిశోధన ప్రాణాయామ: ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి మీరు మీ వెన్నెముక నిటారుగా,. భుజాలు సడలించి పద్మాసన స్థితిలో కూర్చోండి. ఇప్పుడు మీ కుడి బొటన వేలితో మీ కుడి ముక్కు రంధ్రాన్ని మూసివేసి, ఎడమ ముక్కు రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత కుడి నాసికా రంధ్రం ద్వారా నిదానంగా శ్వాస వదలాలి. అప్పుడు మీ కుడి చేతి ఉంగరపు వేలితో మీ ఎడమ ముక్కు రంధ్రాన్ని మూసివేసి, కుడి నాసికా రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. అలాగే ఎడమ నాసికా రంధ్రం ద్వారా ఊపిరి పీల్చుకోండి. ఈ ప్రాణాయామం 4 నుండి 5 నిమిషాలు చేయండి. ఇది సోమరితనం నుంచి బయటపడటానికి సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. శ్వాసను సులభతరం చేయడానికి మరియు శరీరానికి శక్తినివ్వడానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి కూడా సహాయపడుతుంది. అలాగే ఈ ప్రాణాయామం అలసటను తగ్గించి శరీరాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి పద్మాసన స్థితిలో కూర్చుని ఆపై మీకు నచ్చిన భంగిమలో మీ చేతులను మీ మోకాళ్లపై ఉంచండి. ఇప్పుడు లోతైన శ్వాస తీసుకోండి. నెమ్మదిగా ఊపిరి పీల్చుకోండి. దీన్ని కనీసం 20 నుంచి 30 సార్లు రిపీట్ చేయండి. ఈ ప్రాణాయామం మీ సోమరితనాన్ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇలా క్రమం తప్పకుండా ప్రాణాయామం, యోగాభ్యాసం చేయడం వల్ల సోమరితనం తొలగిపోవడమే

# ఈ రకమైన చాక్లెట్ తింటే..
# మెదడు, గుండె ఆరోగ్యంగా పని చేస్తాయి!!



కొంత మందికి చాక్లెట్స్ అంటే చాలా ఇష్టం. చిన్న వారి నుంచి పెద్ద వారి వరకూ చాక్లెట్లను ఇష్టంగా తింటారు. కొంత మంది అయితే అదే పనిగా తింటూంటారు. కానీ ఏదైనా అతిగా అయితే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అలాగే చాక్లెట్స్ కూడా మితంగా తినొచ్చు. కానీ మరీ ఎక్కువగా తినకూడదు. దీంతో ఎక్కువగా నోటి, దంత సమస్యలు తలెత్తుతాయి. కానీ వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్.క్రమం తప్పకుండా ఒక చిన్న ముక్క డార్క్ చాక్లెట్ తింటే.. ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. డార్క్ చాక్లెట్ లో కూడా మనకు మంచి చేసే పోషకాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీ యాక్సిడెంట్లు, ఖనిజాలు శరీరానికి ఎంతో హెల్ప్ చేస్తాయి. అయితే ఈ డార్క్ చాక్లెట్ ను ఎలా తీసుకోవాలి? ఏ విధంగా తీసుకుంటే మనల్ని రక్షిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.
**మెదడు ఆరోగ్యం:**టీ, కాఫీలతో ఇలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటున్నారా.. అయితే మీకు ఈ జబ్బులు రావడం గ్యారెంటీ! డార్క్ చాక్లెట్ తినడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు.. మెదడు చురుకుగా పని చేస్తుంది. ఈ చాక్లెట్ లో ఉండే ఫ్లవనాయిడ్స్ మెదడు ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. మెదడు కణాలు దెబ్బతినకుండా చూస్తాయి.
**డయాబెటీస్ కంట్రోల్ లోకి వస్తుంది:**అదేంటి చాక్లెట్ తీపి కదా.. తింటే డయాబెటీస్ పెరుగుతుంది అని అనుకుంటున్నారా. అయితే డార్క్ చాక్లెట్ మాత్రం.. రక్తంలోని షుగర్ స్థాయిలను తగ్గిస్తుంది. అలాగే తరచూ తింటూ ఉంటే టైప్-2 డయాబెటీస్ రాకుండా బాగా వర్క్ అవుతుందని అంటున్నారు నిపుణులు. చర్మానికి రక్షణగా:డార్క్ చాక్లెట్ చర్మ రక్షణకు చాలా బాగా పని చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు.. స్కిన్ హెల్దీగా ఉండేలా చూస్తుంది. అలాగే డార్క్ చాక్లెట్ తినడం ఇష్టం లేని వారు ఫేస్ ప్యాక్ గా కూడా వేసుకోవచ్చు. ఇలా చేస్తే ముఖంపై ఉన్న మృత కణాలు తొలగిపోతాయి. అలాగే ఇందులో అధికంగా ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి కనుక.. యూవీ కిరణాల నుంచి కూడా చర్మాన్ని రక్షిస్తుంది.
**మూడ్ ని మార్చుతుంది:**ఒక్కోసారి మనకు చాలా ఆందోళనకు గురి అవుతూ ఉంటాయి. వర్క్ టెన్షన్ లేదా ఇంట్లోని ఇబ్బందుల కారణంగా సతమతమవుతూ ఉంటాయి. మనసు చిరాకుగా అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో డార్క్ చాక్లెట్ తింటే తేలికగా అనిపిస్తుంది. ఈ చాక్లెట్ ఎండార్ఫిన్స్ ఉత్పత్తిని చేస్తాయి. వీటి కారణంగా వెంటనే మూడ్ మారి, యాక్టీవ్ గా అవుతారు.
**గుండె ఆరోగ్యంగా ఉంటుంది:** డార్క్ చాక్లెట్ తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. దీని వల్ల రక్త పోటు వచ్చే రిస్క్ తగ్గుతుంది. అలాగే రక్త నాళాలు మెరుగ్గా పని చేస్తాయి. క్రమం తప్పకుండా డార్క్ చాక్లెట్ ను ఓ చిన్న ముక్క తింటే గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.